ELUGU VOLUME - 17

# The Voice of Truth

# సత్యవాణి

## International


పరమందొక దేవుడున్నాడు.
పేజీ నెం. - 8

నేనాయన ముఖమును చూడగోరుచున్నాను.
పేజీ నెం. - 14

క్రీస్తు యొక్క అవతారము
పేజీ నెం. - 20

దేవుని రాజ్యము
పేజీ నెం. - 35

ఆదిమ సంఘములో అద్భుత వరములు
పేజీ నెం. - 44

పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా!
పేజీ నెం. - 51

స్త్రీ బోధింపవచ్చునా!
పేజీ నెం. - 74





వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL

ఒక్కమాట :

యేసుక్రీస్తు ధనబలము సైన్యబలము లేకుండా అలెగ్జాండరు కంటెను కైసరు కంటెను, మహమ్మదుకంటెను, నెపోలియన్ కంటెను కోట్లాదిమందిని జయించారు. ఈలోకంలో యున్న శాస్త్రజ్ఞులందరికంటే విద్యావేత్తులందరికంటె, వేదాంతులందరి కంటె దైవ మానవత్వాల్ని బయలు పర్చారు. కాళాశాలలో విద్యాభ్యాసము ఎన్నడు చేయకపోయినా మున్నెన్నడు ఎవడు బోధింపని జీవ వాక్యములను బోధించారు. ఆయన మాట్లాడినట్లు ఎవడును ఎన్నడును ఇప్పటికింకను మాట్లాడనేలేదు. ఆయన ఎన్నడు యేమీ వ్రాయకపోయినను ఆయనను గూర్చి వ్రాయబడిన పుస్తకములు కోకొల్లలు. చేయబడిన ప్రసంగాలు అసంఖ్యాకములు, లిఖించబడిన గీతములు వేలకు వేలు, గీయబడిన కళాఖండములు అఖండములు.


## STAFF :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editor :*** Betty Burton Choate
***Art & Computer Consultant :*** Joshua Gootam
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions :***
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson


THE CHURCHES OF CHRIST SALUTE YOU (ROMANS 16:16)

# వోయిస్ ఆఫ్ ట్రూత్, వాల్యూమ్ - 17

## విషయసూచిక


**Editorials :**

Looking Forward ....................................................

Jesus, Our ....................................................

**దేవుడు :**

పరమందొక దేవుడున్నాడు .................................... 8

నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? ...................... 11

గొప్పనిర్మాణకుడు .................................... 13

నే నాయన ముఖము చూడగోరుచున్నాను.................................... 14

దేవుని ప్రేమ, ఆగ్రహము .................................... 16

**యేసుక్రీస్తు**

యేసు యొక్క తత్వము .................................... 18

క్రీస్తు యొక్క అవతారము .................................... 20

క్రీస్తును గూర్చి మీకేమితోచుచున్నది? .................................... 22

యేసు మన.... .................................... 25

అత్యంత గొప్ప పురుషుడు .................................... 28

**సంఘము**


క్రొత్త నిబంధన సంఘమును గుర్తించుట .................................... 29

మొదటి సంఘము యొక్క అభివృద్ధి .................................... 32

దాని విశ్వాసమును బట్టి సంఘము గుర్తింపదగును .................................... 33

దేవుని రాజ్యము .................................... 35

నెబుకద్నెజరుకల ........................................................ 37
క్రీస్తు సంఘము - నిత్య రాజ్యము ........................................... 40
**క్రియలోక్రైసవ్యం:**
ఆదిమ సంఘములో అద్భుతవరములు ....................................... 44
అన్యభాషల ప్రయోజనం ........................................................ 48
పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా?................................... 51
లోకమునకు ఉప్పు ........................................................... 53
ప్రతిమనుష్యుడు తెలసికొనవలసిన వాస్తవములు .............................. 55
తీర్పునాడు నీ సాకులు చెల్లవు ................................................... 56
**బైబిలు వ్యక్తులు**
బహు ప్రియుడైన దానియేలు ................................................... 57
నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించావా? ................................ 60
సాతాను ఎట్లుంటాడు? ........................................................... 61
**ప్రత్యేకాంశములు**
ఈ బండ మీద ............................................................... 64
రక్షణ ఎవరికి అవుసరము? ................................................... 70
మనము ఒప్పుకొనవలెనా? ..................................................... 73
స్త్రీ బోధింపవచ్చునా? ............................................................ 74
భిన్నమైన వారితో జీవించుట ................................................. 77
సత్యము ......................................................................... 79
పెంతె కొస్తు దినము ........................................................... 81
మానవుని నైతిక స్వేచ్ఛ ........................................................ 83
కాలేబు కొండపైనే ఎందుకు జీవించాడు?...................................... 85
మనకు మాదిరి యున్నంత వరకు ............................................... 89
యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకు కాదా? ........................ 91
సమాధాన పరచువారు ధన్యులు ............................................... 93



# Looking Forward

**J.C. Choate**
**Editor-in Chief**

What an exciting time to live, to have lived in one century and then to see a new century ushered in! As for the church of the 20th century, we saw gains and losses. Many mistakes were made and sadly, we did not rise to the occasion of evangelizing the world.

We can't help but think of what might have been, but we must take the attitude of the apostle Paul when he said, "Brethren, I count not myself to have apprehended; but this one thing I do, forgetting those things which are behind, and reaching forth unto those things which are before, I press toward the mark for the prize for the high calling of God in Christ Jesus" (Philippians 3:13,14).

We look forward now to the 21st Century with great anticipation and hope. Jesus has asked His people, the church, to go into all the world to preach the gospel to every creature ( Mark 16:15,16). He has also promised to be with us and to help us to accomplish this task (Matthew 28: 19,20). Our goal must be to obey Him, setting our minds with determination. We can be assured that He would not ask us to do something He knows we cannot do, so we can forge ahead with confidence. We also know that we have the greatest message in the world, the good news that Jesus died that we might be saved and have the hope of eternal life. It will change men and women, families, countries, and the world. With the world in such a hurting mess, what an incentive to motivate us to work!

And with such backing and support, how can we fail?

There are many other reasons why we can reach His goal. **The Church** is found all over the world. Though, admittedly, we are few in

number in comparison to the great majority, there is a sufficient number of Christians to carry out this great command.

We also have **the funds** with which to do the work. We need only the priority of evangelism in our hearts as we decide how to budget the Lord's money.

We have **a currency,** the American Dollar, used by the majority of Christians, and accepted throughout the world. This is not true of the currencies of most nations. How blessed we are not to be hindered by the lack of useable funds with which to work.

We also have **a language,** the English language, spoken by most members of the church, and by most educated people every where. This opens doors fo. that we can at least begin and continue in English until we can learn the local language.

There are many types fo **transportation** to enable us to quickly get to our destination. How blessed we are to have jet planes that go around the world in a matter of hours. Locally, there are cars, buses, and trains, and most of them are available every where.

We are experiencing the greatest **communication** revolution known to man. While radio, TV, the cable system, satellities, phones, tape recorders, the printing press, the Postal system, faxes, and e-mail facilities may help the secular world to get its message out, we as th Lord's people take the lospel out to the masses. Endless possibilities are there and we need to be constantly exploring ways in which we may more effectively use them to the furtherance fo the Lord's cause.

Finally, there is relative **peace** throughout the world which makes it easy for us to go into most nations. Even where there are wars and local conflicts, these may be powerful tools to open doors that would otherwise be closed.

Not going along with the religious world and the doctrines of men can present obstacles, but on the other hand, preaching the oneness of the church, the **unity** of all believers, wearing the Lord's name, and staying with the Bible on all subjects, can have its own appeal. Certianly, we cannot imprve on the Gospel as it was given by the inspiration of the Holy Spirit.

It might be argued that there are now more that 6 billion in the world, with the expectation of that number doubling within a few years, The weakhearted might ask, "How can it be possible for the Lord's small church to evangelize such numbers?" But wait just a minute ! We've already seen the tremendous tools God has

provided, through His providential timing. Can't we realize that He knew how many people would be in the world today, and what tools would be needed to reach them? He has abundantly provided everything necessary for teaching *all of the people* on earth today, and we can be sure that as the population doubles and triples, or whatever, God will continue to provide the means with which to reach every soul with the gospel. Even at this very moment it would be possible to reach the majority of the people of the world with one sermon, via satellite ! The question is, do we want to preach that sermon enough to set the goal and reach for it?


We must not underestimate the Lord and His people and what they are capable of doing. The sad thing is that, for the most part, we have allowed others to use these tremendous methods of His own people in evangelizing the world! What are we waiting for? Why not lay hold on these God-given tools and move quickly to carry out His great commission?

Think about this, too. As we preach the gospel, more and more will obey the Lord so that there will be more laborers to do the work, and more funds to pay the costs involved. How can you beat that?

There are pulpits, personal work, literature, radio and TV sermons, schools, student centers, relief work during times of disaster, aid to the poor, and countless other ways to teach and influence souls for the Lord. We need to be looking for any and all ways to reach the lost, and we need to be busy using them.

The more we do, of course, and the more who are taught and converted, the more we will have opposition from the world, even from the religious world. But opposition and persecution will bring publicity, helping others to know of the church and its work, to learn its message, and to create a desire in honest hearts to obey the Lord and to be a part of His great work. This is what happened in the first century, according to the writings of the New Testament, and the same will follow in the 21st century when we put the Lord first in our lives and evangelize the world.

My! What a joy to obey God, to be saved, to worship Him, to follow and serve Him, and to see His will being accomplished! As His children, we therefore look forward to the 21st century and all that we will be able to accomplish with Him. This will change us and it will change the world. With Christ, we expect victory. With Christ there will be victory!



# "JESUS, OUR...."

**Byron Nichols**

Most, if not all, who are inclined to read these words would agree that Jesus Christ is the most dynamic, life-changing, powerful personality to ever enter this world. These are only a few of the adjec tives that could be appropriately used to describe Jesus of Nazareth. No one has ever had the impact upon humanity that Jesus had and has. Far more books have been written concerning Him than any other of the great number of outstanding men and women who have lived. It is just as the apostle John said, "And there are also many other things that Jesus did, which if they were written one by one, I suppose that even the world itself could not contain the books that would be written" (John 21:25).

Perhaps it would be helpful and enlightening for us to briefly consider just a few of the relation ships that we have with this one who is called Jesus.

**Jesus Is Our**

1. **Creator:** John 1:1-3 shows clearly that Jesus was in the beginning with God and that He was a vital part of that creative force that brought the whole world into existence form nothingness. This corresponds with Genesis 1:26.

2. **Friend:** What a marvelous thought that we can claim Jesus as our friend! He said that we can do this if we do what he commands of us (John 15:13-15).

3. **Lord:** The Bible repeatedly identifies Jesus as our "Lord." If He is our Lord we are submissive to His derection and His authority. Without this, He cannot and will not be our Lord.

4. **Savior:** Surely we cherish the idea that Jesus is our "Savior." He has saved us from the guilt of our sins and from the punishment reserved for those who reject Him.

5. **Redeemer:** Jesus has bought us back, He has "redeemed" us (Titus 2:14). He has become our redeemer in that He has purchased our freedon from sin.

**6. Lamb:** The Mosaical sacrifices were specific. Among those sacrifices was that of a lamb with no spots or blemishes. Only Jesus could qualify as our sacrificial lamb (1 Peter 1:18-19).

**7. Propitiation:** John says that Jesus "is the propitiation for our sins" (1 Jon 2:2). This means that Jesus is the means of getting us back into the good favor of God.

**8. Peace:** In Ephesians 2:14 Paul says that Jesus "is our peace." Without Him, there is no true peace. With Him, we can truly have "peace, perfect peace."

**9. Example:** As a result of His human experience, Jesus is definitely qualified to be our example - He has shown us how to live victoriously (1 Petr 2:21).

**10. Shepherd :** As Christians we are the sheep of a shepherd who was willing to give His all for His flock (John 10:11-16). Let us rejoice in knowing that "the Lord is my shepherd."

**11. High Priest :** Jesus is our High Priest, offering our sacarifices to God for us. The Father will give careful attention to what our High Priest says and does, because Jesus understands our weaknesses, having been tempted just like we are (Hebrews 4:14-15).

**12. Adovcate, Intercessor, Mediator:** Even though we are Christians, we still continue to sin at times. Jesus pleads our case before God, asking the Father to be merciful and to forgive our sins when we are willing to repent (1 Jon 2:1; Romans 8:34; Hebrews 7:25; 1 Timsothy 2:5).

**13. Judge:** Jesus is going to be the judge on that last great day (2 Corinthians 5:10), and He will exercise judgment that is totally fair, remembering His own human experience. His Judgment will be without prejudice and will reflect His perfect wisdon and holiness.

**14. Hope:** To be without hope is surely one of the greatest miseries that mankind can ever encounter. Paul characterized Jesus as "our hope" (1 Timothy 1:1). Those who die without having ever become His faithful and obedient followers die without hope. But those of us who wear His name and who obey His will and proclaim His message have hope. Jesus is our hope.

The Scriptures inculude several more identifications of Jesus that are not included in this list, but hopefully these will suffice in renewing our appreciation for Him. There could hardly be a more appropriate way to close these thoughts about Jesus than to repeat those immortal words of Paul in 2 corinthians 9:15, **"Thanks be to God for His unspeakable gift!"**

# పరమందొక దేవుడున్నాడు
## There is a God in Heaven)

**-Kabita Goo tam**

రాజైన నెబకద్నెజరు ఏలుబడిలో 2వ సం॥మందు ఆయన ఒక కలగన్నాడు. దానినతడు మరచిపోయాడు. అందువల్ల అతని మనసు కలతపడి నిద్రలేకుండా పోయింది. గనుక తాను కనిన కలను దాని భావమును తెలియచెప్పుటకై రాజు తన ఆస్థానంలోని శకునగాండ్రకు, గారడీ విద్య గలవారికి, మాంత్రికులకు ఆజ్ఞాపించాడు గాని వారు దానిని తెలియజెప్పలేక పోయారు. ఆగ్రహంచిన రాజు బబులోనునందలి జ్ఞానుల నందరిని సంహరింపవలెనని ఆజ్ఞాపించాడు. "ఇట్టి శాసనము బయలుదేరుట వలన జ్ఞానులు చంపబడవలసియుండగా, వారు దానియేలును అతని స్నేహితులను చంపజూచిరి. (దాయేలు 2:13). అపుడు దానియేలు రాజు వద్దకు వెళ్లి స్వప్నభావము తెలియచేయుడానికి తనకు కొంత సమయమిమ్మని అడిగాడు.

దానియేలు, అతని స్నేహితులు, బబులోను నందలి జ్ఞానులందరి ప్రాణములు ప్రమాదములో నుండెను. వారిని చంపునట్లు రాజు ఆజ్ఞ జారీ ఆయెను. దానియేలు దేవుని కృపను వెదుకుచున్నాడు. "అప్పుడు దానియేలు తన ఇంటికి పోయి తన స్నేహితులైన హనన్యాకును, మిషాయేలుకును అజర్యాకును సంగతి తెలియజేసి తానును తన స్నేహితులును బబులోనులో తక్కి జ్ఞానులతో కూడా



నశింపకుండునట్లు..... దేవుని వలన కటాక్షము పొందునమిత్తమై ఆయనను వేడుకొనుడని వారిని హెచ్చరించెను" (దానియేలు 2:17,18). అపుడు ఆ మర్మము రాత్రియందు దర్శనములో దానియేలుకు

బయలు పరచబడెను. గనుక దానియేలు పరలోక మందున్న దేవుని స్తుతించాడు.

సర్వోన్నతుడు, సర్వ శక్తిమంతుడైన దేవుడు ఇలా అంటున్నాడు : "ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము నేను నిన్ను విడిపించెదను నీవు నన్ను మహిమపరచెదవు" (కీర్తన 50:15). ప్రభువైన దేవుడు ఎఱ్ఱసముద్రమును పాయలుగా చేసి ఇశ్రాయేలు ప్రజలను ఫరోబంధకాలనుండి విడిపించారు. అపుడు మోషేయు ఇశ్రాయేలీయులును "యెహోవాను గూర్చి గానము చేసెదను. ఆయన మిగుల అతిశయించి జయించెను.... యెహోవా నిరంతరము ఏలువాడు" (నిర్గమ 15:1-18) అని ప్రభువుకు స్తుతులు పాడారు. దేవుడు హన్నా ప్రార్థన ఆలకించి ఆమెకు సమూయేలును ఇచ్చారు. అపుడు ఆమె ప్రభువును ఇలా స్తుతించింది - "నాహృదయము యెహోవా యందు సంతోషించుచున్నది.... తాను అభిషేకించిన వానికి అధిక బలము కలుగజేయును" (I సమూయేలు 2:1-10). ప్రవక్తయైన యోనా మత్స్యము కడుపులో నుండి స్తుతించాడు "నేను ఉపద్రవములో ఉండి యెహోవాకు మనవి చేయగా ఆయన నాకు ప్రత్యుత్తరమిచ్చెను..... యెహోవా యొద్దనే రక్షణదొరకును" దేవుడు ఎస్తేరు యొక్క ఆమె పనికత్తెల యొక్క ప్రార్థన ఆలకించి యూదా జనాంగమును హామాను యొక్క దుష్ట పథకము నుండి కాపాడెను. "ఏలయనగా మనము ఆయనకు మొఱ్ఱపెట్టునప్పుడెల్ల మనదేవుడైన యెహోవా మనకు సమీపముగా నున్నట్టు మరి ఏ గొప్పజనమునకు ఏ దేవుడు సమీపముగానున్నాడు?" (ద్వితి 4:7). 'దేవుడు నా ప్రార్థనను త్రోసివేయలేదు నా యొద్దనుండి తనకృపను తొలగింపలేదు. ఆయన సన్నుతింపబడును గాక". (కీర్తన 66:20). "ఆయన యాజకులలో మోషే అహరోను లుండిరి, ఆయన నామమును బట్టి ప్రార్థన చేయువారిలో సమూయేలు ఉండెను. వారు యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన వారికి ఉత్తరమిచ్చెను." (కీర్తన 99:6). మన పరలోకపు తండ్రి మన ప్రార్థనలనాలకించును (మత్తయి 7:7-11; లూకా 18:4). గాఢాంధకారపులోయలో నేను సంచరించినను ఏ అపాయమునకు భయపడను, నీవు నాకు తోడై యుందువు నీదుడ్డు కఱ్ఱయు నీ దండమును నన్ను ఆదరించును". అనేక పర్యాయములు దేవుడు దావీదును అతని శత్రువులనుండి విడిపించారు. ఆయన చేసిన ఉపాకారము లన్నింటికి అతడు ఎల్లపుడు దేవునికి వందనాలు చెల్లించేవాడు.

దానియేలు రాజుయొక్క కలను, దాని భావమును దేవుని యొద్ద నుండి పొంది శక్తిగల ఆదేవుని నామమును స్తుతించి వందనాలర్పించాడు. మనదేవుడు జ్ఞానవంతుడు, బలవంతుడు. ఆయన జ్ఞానము వలన బలము వలన ఆయన ఆకాశమును భూమిని అందలి సమస్తమును సృజించారు. ఆయన జ్ఞానము వలన, బలము వలన సర్వలోకమును ఏలుచున్నారు. కాలములను సమయములను తనస్వాధీనములో ఉంచుకొనినవాడు ఆయన ఒక్కరే. ఆయన శక్తిచేతనే రాజ్యములు కూలును రాజులు లేతురు. "తూర్పు నుండి యైనను పడమటి నుండి యైనను అరణ్యము నుండియైనను హెచ్చుకలగదు... ఆయన ఒకని

తగ్గించును ఒకని హెచ్చించును" (కీర్తన 75:6,7). "జనములను విస్తరింపజేయును నిర్మూలము చేయును. సరిహద్దులను విశాలపరచును జనములను కొనిపోవును" (యోబు 12:23). మన దేవుడు సర్వాధికారి. మరణాంధకారములో ఏముందో ఆయన ఎరుగును. "చీకటిలోని రహస్యములను ఆయన బయలు పరచుచు మరణాంధకారమును వెలుగులోనికి రప్పించును" (యోబు 12:22). సర్వజ్ఞుండైన మనదేవుడు అన్ని ఎరుగును. సముద్రాగాధాలలో ఏముందో, గాఢాంధకారంలో ఏముందో ఆయన ఎరుగును. "నీ ఆత్మయొద్ద నుండి నేనెక్కడికి పోవుదును.... నేను వేకువ రెక్కలు కట్టుకుని సముద్ర దిగంతములలో నివసించినను.... నాకు కలుగు వెలుగు రాత్రివలె ఉండును.... చీకటియు వెలుగును నీకు ఏకతిగా ఉన్నవి. (కీర్తన 139:7-12) మన దేవుడు సర్వంతర్యామి, ఆయన ప్రతీదానిలోను ఉన్నారు.

సర్వజ్ఞుండు, సర్వంతర్యామి, సర్వ శక్తిమంతుడునైన మనదేవుడు సమీపింపరాని తేజస్సులో వసించును. (I తిమోతి 6:16). వెలుగును వస్త్రముగా ధరించుకొనినవాడు (కీర్తన 104 :2). ఆయన బిడ్డలకొరకు లక్ష్యము చేయును, ఆయన చెవులు వారి ప్రార్థనలవైపు తెరచి ఉన్నవి". (I పేతురు 3:12). పరలోకముందున్న మన దేవుడు కాలమును ఆయన స్వాధీనములో ఉంచుకొనియున్నారు. మనందరి భవిష్యత్ ఆయన ఎరిగియున్నారు. దానియేలు రాజైన నెబుకద్నెజరుతో "రాజా, ప్రస్తుతకాలము గడచిన పిమ్మట ఏమి జరుగునో అనుకొని తాము పడకమీద పరుండి మనోచింతగలవారై యుండగా మర్మములను బయలు పరచువాడు కలుగబోవు దానిని తమరికి తెలియజేసెను" (దానియేలు 2:29). రాజునకు కలిగిన స్వప్నమును గూర్చి దాని భావమును గూర్చి మనము దానియేలు గ్రంథం 2:29-45లో చూడగలము. తన అనంతరము వచ్చు రాజ్యములకు సంభవింపబోవు వాటిని, నాల్గవ రాజ్య కాలంలో స్థాపింపబడు సంఘమును గూర్చియు దేవుడు అతనికి తెలియచేసియున్నాడు.

సాధారణంగా ప్రజలు సాష్టాంగ నమస్కారము చేసి రాజును ఆరాధిస్తారు గాని ఇక్కడ రాజగు నెబుకద్నె జరు దానియేలునకు సాష్టాంగ నమస్కారము చేసి అతని పూజించి, నైవేద్య ధూపములు అతనికి సమర్పింప ఆజ్ఞాపించెను. "మరియు రాజు, ఈ మర్మమును బయలు పరచుటకు నీవు సమర్థుడవైతివే, నీ దేవుడు దేవతలకు దేవుడును ప్రభువులకు ప్రభువును మర్మములను బయలు పరచువాడునైయున్నాడు. తరువాత రాజు దానియేలును బహుగా హెచ్చించి, అనేక గొప్పదానములిచ్చి అతనిని బబులోను సంస్థానమంతటి మీద అధిపతినిగాను బబులోను జ్ఞానులందరిలో ప్రధానునిగాను నియమించెను" (దాని 2:46-48). రాజుచేత చంపబడవలసియుండగా దానియేలు ప్రార్థించి దేవుని సహాయాన్ని కోరి గొప్పవాడాయెను. దానియేలు రాజు సన్నిధిలో కూర్చున్నాడు (దానియేలు 2:49). పరలోక మందున్న దేవుడు నీ కోసం ఆలోచిస్తున్నాడు. కృతజ్ఞత కలిగిఉండు.

- కవిత గూటం.

# నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా?

## ("Am I Only a God Nearby?")

- Jack W. Carter



నేటి లోకంలో ఆత్మీయ విషయాల్లో అనేక అబద్ధ బోధనలు చేయబడుటను బట్టి మనం బైబిలును సరిగి పఠించకపోవుట వలన కలిగిన శిక్ష అదియని మనం అంగీకరించాలి. మరియు దేవుడు తన వాక్యము ద్వారా మనతో చెప్పుచున్న సంగతులను తీవ్రముగా మనం పరిగణించకపోవడం మరొక కారణం అని చెప్పుకోవాలి. ఆయన తన వాక్యం ద్వారా మనతో మాటలాడు చున్నందున ఆయన సమీపమున నుండు దేవుడని మనం తలుస్తాము.

పాత నిబంధనలోని లేఖన భాగమునొకదానిని మనం ఇక్కడ జాగ్రత్తగా పఠించాలి. యెరూషలేము పతనము కాకముందు అది ఆ పట్టణ ప్రజలనుద్దేశించి

చెప్పబడెను. నాడున్న అబద్ధ ప్రవక్తలను గూర్చి వారికున్న అసత్య నిరీక్షణను గూర్చి అది తెలియజేయుచున్నది.

సర్వశక్తుడైన దేవుడీలాగ చెప్పుచున్నాడు : "మీకు ప్రవచనములు ప్రకటించు ప్రవక్తల మాటలు ఆలకింపకుడి, వారు మిమ్మును భ్రమ పెట్టుదురు. వారు నన్ను తృణీకరించు వారితో మీకు క్షేమము కలుగునని యెహోవా సెలవిచ్చెననియు, ఒకడు తన హృదయ మూర్ఖత్వము చొప్పున నడువగా వానితో మీకు కీడు రాదనియు చెప్పుచూ యెహోవా ఆజ్ఞను బట్టి మాటలాడక తమకు తోచిన దర్శనమును బట్టి మాటలాడుదురు. యెహోవా మాట విని గ్రహించునట్టు ఆయన సభలో నిలుచువాడెవడు? నామాటను గ్రహించునట్లు దాని లక్ష్యము చేసినవాడెవడు? ఇగో యెహోవా యొక్క ఉగ్రతయను పెనుగాలి బయలువెళ్లుచున్నది. అది భీకరమైన పెనుగాలి, అది దుష్టుల తలమీదికి పెళ్లునదిగును. తన కార్యములను సఫలపరచు వరకును తన హృదయాలోచనలు నెరవేర్చువరకును యెహోవా కోపము చల్లారదు; అంత్య దినములలో ఈ సంగతిని మీరు బాగుగా గ్రహించుదురు. నేనుప్రవక్తలను పంపకుండినను వారు ప్రకటించెదరు. వారు నా సభలో చేరిన వారైన యెడల వారు నా మాటలు నా ప్రజలకు తెలియజేతురు. దుష్క్రియలు చేయక వారు దుర్మార్గమును విడిచి పెట్టునట్లు వారిని త్రిప్పియుందురు; ఇదే యెహోవా వాక్కు. నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? దూరముననుండు దేవుడనుకానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా - నాకు కనబడకుండ రహస్యస్థలములలో దాగగలవాడెవడైన కలడా? నేను భూమి ఆకాశములయందంతట నున్న వాడనుకానా? యిదే యెహోవా వాక్కు (యిర్మియా 23:16-24).

దేవుని చిత్తమును వక్రీకరించువానిని నిజంగా ఆయన ఆమోదించరు. ప్రతి తరములోను యిది సత్యము. అట్లు వక్రీకరించువారిని వెంబడించువారిని కూడా ఆయన ఆమోదించరు. దేవుని వాక్యాన్ని వక్రీకరించు వారిని వెంబడిస్తే ఆయన ఉగ్రతను ఎవడు తప్పించుకొనజాలడు. అబద్ధమును బోధించుట నాడు, నేడు, ఎల్లప్పుడు కూడ తీవ్రమైన నేరమే. అబద్ధమును బోధించువానికి, వెంబడించువానికి అది తీవ్రమైనదే. అట్లుచేస్తూ మనం చాల దూరము వెళ్ల వచ్చును గాని ఆయన సమీపమున నుండు దేవుడు మాత్రమేనా?

**- జేక్ కార్టర్**

---

**నీ ఆత్మ యొద్దనుండి నేనెక్కడికి పోవుదును?**
**నీసన్నిధి నుండి నెనెక్కడికి పారిపోవుదును?**
**నేను ఆకాశమునకెక్కినను నీవు అక్కడను ఉన్నావు.**
**నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు.**
**(కీర్తన 139:7-8)**

---

# గొప్ప నిర్మాణకుడు
## (The Great Designer)

**- Tom J.Marshall**

"మేన్ డజ్ నాట్ స్టాండ్ అలోన్" గ్రంథకర్త అయిన డా॥ ఎ.క్రేసీ మోరీసన్ "ద న్యూయార్క్ అకాడమి ఆఫ్ సైన్సెస్" సంస్థ యొక్క మాజీ ప్రసిడెంట్. ఈయన విశ్వం ఏదో అకస్మాత్తుగా (బై చాన్సు) కలుగలేదు గాని ఉద్దేశపూర్వకంగా నిర్మించబడింది అని గణితశాస్త్ర ఆధారంగా వివరించవచ్చని వాదించాడు.

డా॥ మోరీసన్ భూమి తన కక్ష్యలో గంటకు 1,000 మైళ్ళ వేగంతో తిరుగుతుందని సూచించాడు. ఒకవేళ అది 100 మైళ్ల వేగంతోనే తిరిగినట్లయితే, ఇప్పటి మన రాత్రి పగళ్లు పదిరెట్లు పెరిగి భూమి కాలిపోవటమో, లేక గడ్డకట్టడమో జరిగేది. వృక్ష సంతతి జీవించేది కాదు. మరియు, సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రత 12,000ల డిగ్రీల ఫారిన్‌హీట్ ఉంది. మన భూమి దానికి సరైన దూరంలో ఉండి, ఎక్కువ ఉష్ణోగ్రతను కాకుండా, తగినంత ఉష్ణోగ్రతను మాత్రమే స్వీకరిస్తుంది.

భూగోళం 23 డిగ్రీలు వంపుతిరిగి ఉండడంవల్ల, మనకు ఋతువులు సక్రమంగా వస్తున్నాయి. భూగోళం 23 డిగ్రీలు వంపుతిరిగి ఉండకపోయినట్లయితే, సముద్రాలనుండి ఆవిరిలేచి ఖండాలను ఐసుతో నింపేసేవి. చంద్రుడు భూమికి సమాన దూరంలో ఉండకపోయినట్లయితే, సముద్రపు ఆటుపోట్లు రోజుకు రెండుసార్లు భూమిమీదకు వచ్చి భూమిని ముంచేసేవి.

సముద్రము ఇప్పుడున్న దానికంటే కొన్నిమీటర్లు లోతుకు ఉన్నట్లయితే, భూ వాతావరణంలో ఉండవలసిన కార్బన్ డైయాక్సైడ్, ఆక్సిజన్ మందంతగ్గి, ఇప్పుడు స్పేస్‌లో మండిపోతున్న ఉల్కలు భూమిమీద దాడిచేసి, ఎక్కడపడితే అక్కడ భూమి మండిపోయేలా చేసివి.

ఇంత సున్నితమైన సరితూకం అకస్మాత్తుగా (బై చాన్సు) ఏర్పడుతుందా? "పదిమిలియన్‌లలో ఒక్కవంతు కూడా జరుగదు" అని డా॥ మోరీసన్ అంటున్నాడు.

''ఆకాశములు దేవుని మహిమను విరించుచున్నవి అంతరిక్షము ఆయన చేపనిని ప్రచురపరచుచున్నది'' (కీర్తన 19:1). "అయినను మృగములను విచారించుము అవి నీకు బోధించును, ఆకాశ పక్షులను విచారించుము అవి నీకు తెలియజేయును, భూమినిగూర్చి ధ్యానించినయెడల అది నీకు బోధించును, సముద్రములోని చేపలును నీకు దాని వివరించును, వీటి అన్నిటినిబట్టి యోచించుకొనినయెడల, యెహోవా హస్తము వీటిని కలుగజేసెనని తెలిసికొనలేనివాడెవడు? యోబు 12:7-9.

**-టామ్ జె. మార్షెల్.**

# నేనాయన ముఖమును చూడగోరుచున్నాను
## (I want to look upon His Face)

**- Allen Webster**



నేనెన్నడు యేసు యొక్క ఫొటోను గాని, వీడియోనుగాని, పాలరాతిపై చెక్కబడిన చిత్రమునుగాని చూడలేదు. అయినను యేసు నిజంగా జీవించారని, ఆయన దేవుని కుమారుడని నేను నమ్ముదును (యోహాను 20: 30-31). ఆయన ఇప్పుడు పరలోకంలో యున్నారని ఒక దినమందు ఆయన తిరిగి వస్తారని దృఢముగా నమ్ముదును (అపొ.కా. 1: 9-11, యోహాను 14: 1-2). ఆయనను గూర్చిన దర్శనములు ఇప్పుడేమీ అవుసరం లేదు.

ఆయనయందు విశ్వాసముంచాలంటే మనం ఆయనను చూడనవసరం లేదు. మనం "వెలిచూపు వలనకాక విశ్వాసమువలననే నడుచుకొనుచున్నాము" (2 కొరింథీ 5:7). "విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువు నైయున్నది" (హెబ్రీ 11:1).

ఆయన వలన దీవించబడుటకు ఆయనను మనం చూడనవసరం లేదు. ఏలయనగా ఆయనను "చూడక నమ్మిన వారు ధన్యులు" (యోహాను 20: 29).

ఆయనను ప్రేమించాలంటే మనం ఆయనను చూడనవసరం లేదు. ఏలయనగా "మీరు ఆయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు" (I పేతురు 1:8).

అయినను సరే, నేనాయనను చూడగోరుచున్నాను.

ఒకానొక దినమందు మనం ఆయనను చూతుమని బైబిలువాగ్దానము చేయుచున్నది. యోహాను ఇట్లు వ్రాసాడు: "ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు. ప్రతినేత్రము ఆయనను చూచును" (ప్రక 1:7). క్రైస్తవులు ఆయనను చూచుట మాత్రమేగాక ఆయన సముఖమందు ఉందురు. కాగా మనము సదాకాలము ప్రభువుతో ఉందుము. కాబట్టి మీరీ మాటలచేత ఒకనినొకడు ఆదరించుకొనుడి"

(I థెస్స 1:18).

రెండువేల సంవత్సరముల క్రితము జీవించి, ఆయనను మనం చూచి యుంటే ఎంట్లుండేది? ఆయనను చూచిన వృద్ధుడొకడున్నాడు. అతని పేరు సుమెయోను. సుమెయోను యెరూషలేము లో జీవిస్తుయుండెను. "ప్రభువు యొక్క క్రీస్తును చూడకమునుపు మరణము పొందడని అతనికి పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడి యుండెను" (లూకా 2:26).

యోసేపు మరియలు బాలుడైన యేసును దేవాలయమునకు కొనిపోయినపుడు ఆత్మవశుడై అతడు దేవాలయమునకు వచ్చెను. "అతడు తన చేతులతో ఆయనను ఎత్తి కొని దేవునిస్తుతించుచు ఇట్లనెను - నాథా ఇప్పుడు నీ మాట చొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు నీవు సకల ప్రజల యెదుట సిద్ధపరచిన నీరక్షణ నేను కన్నులార చూచితిని" (లూకా 2:28-30). ఒకానొకదినమందు మనము కూడ ఆయనను కన్నులార చూతుము. సుమెయోనువలె అది మనకు మహానందదినము.

ఒక విధంగా నేడు మనం దేవుని చూచు చున్నాము. క్రీస్తును ఆయన వాక్యము ద్వారాను, ఆయన నిర్మించిన ప్రపంచముల ద్వారాను మనం చూచుచున్నాము.(కీర్తన 19). గొప్ప శాస్త్రవేత్తయగు సర్ ఐజక్‌న్యూటన్ దూరదర్శిని సహాయము వలన కొటానుకోట్ల మైళ్లు వరకు ఆకాశాన్ని చూడగలుగుదునని చెప్పాడు. "గాని దానిని నేను ప్రక్కను బెట్టి, నా గదిలోనికి వెళ్లి తలుపువేసి మోకాళ్లూని ప్రార్థించినపుడు నేను పరలోకాన్ని చూస్తాను, దూరదర్శిని లనేకముల కన్నా, ప్రభువు యొక్క సాన్నిధ్యాన్ని పొందుదు నని" అతడు చెప్పాడు.

క్రొత్త నిబంధన అంతకంటే ఎక్కువ నిరీక్షణమనకిచ్చుచున్నది. ఒకానొక దినమందు మనం ప్రభువును చూస్తాము (హెబ్రీ 12:14). దేవుని యొక్క గొప్పతనాన్ని, మహిమను, ఆయన వీపును చూడడానికి మోషేకు ఒకమారు అనుమతి ఇయ్యబడింది (నిర్గమ 33:20). "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదని" క్రొత్తనిబంధన విపులముగా బోధించుచున్నది (I యోహాను 1:18; కొలస్స 1:15; I తిమోతి 1:17, హెబ్రీ 11:27). తాను దేవుని చూస్తానని యోబునమ్మాడు. "నా విమోచకుడు సజీవు డనియు, తరువాత ఆయన భూమి మీద నిలుచుననియు నేనెరుగుదును. ఈలాగు నా చర్మము చీకిపోయిన తరువాత శరీరముతో నేను దేవుని చూచెదనని" అతడు చెప్పాడు (యోబు 19:25-26). పరలోకంలో మనం ఆయన ముఖదర్శనము చేయుదుమని యోహాను నిర్ధారించాడు (ప్రక 22:4).

మన ప్రియుని ముఖాన్ని మొదటిసారి వివాహములో చూచెదము. "గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది. ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొని యున్నది" (ప్రక 19:8). యేసు మొదట వచ్చినప్పుడు "ఆయనకు సురూపమైనను సొగసైనను లేదు; మనము ఆయనను చూచి ఆపేక్షించునట్లుగా ఆయనయందు సురూపము లేదు" (యెషయా 53:2). పరలోకము నుండి భూలోకమును ఆయన దర్శింపవచ్చినప్పుడు ప్రజలాయనను గుర్తుపట్టలేదు (యోహాను 1:10-14). గాని ఆయన రెండవసారి వచ్చునప్పుడు యేసు ఎవరు ఎన్నడు ఊహించని సుందరుడుగా అగుపడును. ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము కనుక మన నిరీక్షణ సరియైనదే (I యోహాను 3:1-2).

-ఎలెన్ వెబ్‌స్టర్

# దేవుని ప్రేమ, ఆగ్రహము
# (The Love and the Wrath of God)


**- Cecil May, Jr.**

“కాబట్టి దేవుని అనుగ్రహమును కారిన్యమును అనగా పడిపోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహప్రాప్తుడవై నిలిచియున్నయెడల నీ మీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవును నరికి వేయబడుదువు” (రోమా 11:22).

దేవుని యొక్క అనుగ్రహమును, ఆగ్రహమును గూర్చి చెబుతు దేవుడు అవిధేయతవలన ఇశ్రాయేలీయులను ఎట్లు నిరాకరించెనో, విశ్వాసమువలన ఎట్లు అన్యజనులను అంగీకరించెనో ఉదాహరణగా పౌలు ఇక్కడ చెప్పియున్నాడు.

అయితే యేసు క్రీస్తు సిలువ దేవుని యొక్క అత్యున్నత ప్రేమకు, ఆగ్రహానికి నిదర్శనముగా యున్నది. దేవుడు తన ఏకైక కుమారుని సిలువపై బలియిచ్చి తన అత్యున్నత మంచి తనాన్ని, అనుగ్రహాన్ని మనకు చూపించారు. త్యాగమూర్తియైన తల్లి ప్రేమసైతము దానికి సాటిరాదు. “స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండ తన చంటిపిల్లను మరచునా, వారైన మరచుదురుగాని నేను నిన్ను మరువను.” (యెషయా 49:15,18).

“మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమ యున్నది.” “ఆయనే మొదట మనలను ప్రేమించెను గనుక మనము ప్రేమించు చున్నాము” (I యోహాను 4: 10,19)



జ్ఞానమునను(గ్రహించు దేవుని (ప్రేమ యొక్క పొడవు, వెడల్పు, లోతు, ఎత్తు ఎంతో మన మెట్లు (గ్రహించుకొనగలము? దేవుడు ఆయన కుమారుడు ఈలోకమును ఎంత (ప్రేమించారు? ఆయన మనలను ఎంతగానో (ప్రేమించారు.

సర్వశక్తి మంతుడైన తండ్రియైన దేవుడు తన కుమారుని అమితముగా (ప్రేమించారు (యోహాను 17:23,26). జన సమూహములు తన కుమారుని సిలువ వేయుమని కేకలిడుట ఆయన చూచారు. ఆయన పదివేల దూతలను పిలిచి వారందరినీ నాశనము చేసి తన కుమారుని విడిపించుకోగలరు. ఆ సిలువ కార్య(క్రమాన్ని ఒక మెరుపు తోనో, ఉరుముల ద్వారానో ఆయన ఆపు చేయగలరు. మనందరి కొరకు మరణమును రుచి చూడకుండ ఆయన తన కుమారుని ఆపుచేయగలరు. అంతశక్తి కలిగిన దేవుడు తాను అమితముగా (ప్రేమించిన కుమారుడు (శమపడునట్లు ఎందుకు సెలవిచ్చెను?

పాపియైన మానవుని యెడల దేవుని (ప్రేమలో దీనికి కొంతజవాబున్నది. మరికొంత పాపము యెడల దేవుని నీతిగల ఆ(గహములో యున్నది. పాపము యొక్క మూల్యము అంత గొప్పదికాకపోతే ఆయన తన కుమారుని బలిఇయ్యకపోవును.

రెండు విషయాల్లో సందేహములేదు. దేవుడు మానవుని (ప్రేమించుచున్నారు. ఆయన పాపమును ద్వేషించుచున్నారు. క్షమించబడని పాపము కఠినంగా శిక్షించబడును. అయితే యేసు(క్రీస్తుద్వారా ఆయన యొద్దకు వచ్చువారిని దేవుడు సంతోషముతో క్షమించును. ఈ విషయంలో సందేహపడనవసరం లేదు. సిలువను చూడు.

–సి సెల్ మే.

'యేసు దేవుని కుమారుడని ఎవడు ఒప్పుకొనునో వానిలో దేవుడు నిలిచియున్నాడు. వాడు దేవునియందున్నాడు. మన యెడల దేవునికి వున్న (ప్రేమను మనమెరిగినవారమై దానినమ్ముకొనియున్నాము. దేవుడు (ప్రేమాస్వరూపియై యున్నాడు. (ప్రేమయందు నిలిచియుండు వాడు దేవునియందు నిలిచియున్నాడు. దేవుని వానియందు నిలిచియున్నాడు. తీర్పుదినమందు మనకు ధైర్యము కలుగునట్లు దీనివలన (ప్రేమ మనలో పరిపూర్ణము చేయబడియున్నది. ఏల యనగా ఆయన ఎట్టివాడైయున్నాడో మనముకూడా ఈ లోకములో అట్టివారమై యున్నాము. (ప్రేమలో భయముండదు. అంతేకాదు పరిపూర్ణ (ప్రేమ భయమును వెళ్ళగొట్టును. భయము దండనతో కూడినది. భయపడువాడు (ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడుకాడు'.

(1 యోహాను 4:15-19)

# యేసు యొక్క తత్వము
## The Nature of Jesus

**-Pedro Gelabert**



"క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొన లేదుగాని దాసుని స్వరూపము ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్న వారిలో గాని భూమి క్రింద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2:5-11).

నా ఇంటిలో చిన్నగ్లాసుతొట్టెలో నేను చిన్నచేపలను పెంచుచున్నాను. వాటికి కావలసిన అన్ని అవసరాలను తీర్చు చున్నాను. వాటి దైనందిన జీవితంలో నా పాత్రను ఆ చేపలు ఎరుగవు. వాటి అవసరాలను గూర్చి నేను చూడకపోతే అవి చస్తాయి. ఏమీ జరిగిందో వాటికేమీ తెలియదు. అయినను వాటికి మేత వేయుటకు నేనెప్పుడు వాటి దగ్గరకు వెళ్లినను అవి వాటికేదో విపత్తు సంభవించు చున్నట్లు ప్రవర్తిస్తాయి. అటుయిటు పారిపోడానికి ప్రయత్నిస్తాయి. చివరకు వాటికి మేత వేస్తే దానిని చూచిగాని, వాసన బట్టిగాని దగ్గరకు వస్తాయి. ఆ తొట్టెలో నీటిని, ఆక్సిజన్‌ను మిగతా సంగతులను సరిచేయజూచుసరికి అవి పారిపోవ ప్రయత్నిస్తాయి.

అవి నాయెడల చూపే భావములన్నీ ఒకే ఒక్కటి, భయం! అవి నన్ను అర్థంచేసికోవు గనుక నన్ను గూర్చి భయపడ్తాయి. వాటి జీవనంలో నా పాత్రను గూర్చి అవి గ్రహించుకోలేవు. నిజానికి నేను వాటిని ప్రేమిస్తున్నానని వాటికి తెలియజేసేవిధానం ఒకే ఒక్కటివున్నది. నేను కూడా వాటివలె ఒక చేపనైతే, నేనెవరినో అవి బహుశ గ్రహించుకోగలవు. నేను తాత్కాలికంగా ఒక చేపనై, వాటి వాతావరణంలో చలిస్తే ఆ తొట్టి బయట ప్రపంచాన్ని చూడగలిగితే బహుశ అవినాతో గల సంబంధాన్ని అర్థంచేసికోగలవు. ఆ తొట్టిలో యున్నవాటి ప్రపంచాన్ని, బయట ప్రపంచాన్ని కూడ నేను వాటికి అర్థమయ్యేలాగున చెబితే అవి నన్ను గుర్తిస్తాయి.

యేసు మానవావతారిగా వచ్చినప్పుడు, మనయెడల ఆయన కున్న ప్రేమనుబట్టి వచ్చారు. భయాన్ని బట్టిగాక, గాఢమైన ప్రేమను బట్టి మనం ఆయనను వెదకాలి. దేవుడు ప్రేమయైయున్నాడని, ఆయన మనలను ప్రేమించుచున్నారని, మన క్షేమం కోరుచున్నారని, మనకు ఎల్లవేళలా మేలు చేస్తారని మనం గ్రహించుకొనునట్లు యేసు మనకు తెలియజేసారు. దేవుడు తనబిడ్డల యెడల పక్షపాతియైయున్నారు! ఆయన తన మహిమను విడిచి, అన్ని విషయములలో మనవలె నాయెను. మన దేవుడు ఎట్టివాడో! మన మిత్రుడెట్టివాడో! మనలను సృజించిన దేవుడు ఎంత ఆశ్చర్యకరుడో! ఆయన మనలను గూర్చి చింతించుచున్నారు. మన మేలు కోరుచున్నారు.

మనం ఆయన నుండి తొలగినప్పుడు, ఆయన నిజముగా దుఃఖించు చున్నారు. నేను పెంచుచున్న చేపలు నా షరత్తులను బట్టి జీవించకపోతే నశిస్తాయి. మనం ప్రభువునందు విశ్వసించక ఆయనకులోబడక యుంటే, సాతానువలన మోసపరచబడిన వారమవుతాము. నశిస్తాము. అపవాది యొక్క అబద్ధములను నమ్మవద్దు, మోసపోవద్దు. నీవు సజీవుడైన దేవుని సువార్తకు లోబడియుంటే, సాతాను బంధకములనుండి విడుదలపొందావు నీవు క్రీస్తులో నూతన సృష్టి!

–పెడ్రో జిలాబెర్ట్

# క్రీస్తు యొక్క అవతారము
## (The Incarnation of Christ)
**- Charles Hodge**

"ఆ వాక్యము శరీరధారియై, కృపా సత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" (యోహాను 1:14).

దేవుడు మనవలె అవతరించాడనే తలంపువలన మనకు కొంత బాధకలుగును. మానవుడు తానే దేవుడు కావాలనుకొంటాడు. దానిని మనం గ్రహించుకోగలం. మనం గ్రహించుకోలేనిదేమంటే సార్వభౌముడు, నిత్యడు, అనంత మూర్తియైన దేవుడు మానవునిగా, నిస్సహాయ శిశువుగా అవతరించడం! ఈ ఆశ్చర్యకరమైన వాస్తవాన్ని యోహాను సువార్త మరువలేని మాటలతో మనకు తెలియజేయుచున్నది. ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను" (యోహాను 1:14).

### దేవుని కుమారుడు మానవుడయ్యారు

దేవునికి మానవునికి యుండిన ఏకైక మధ్యవర్తి యేసు ఒక్కరే ( I తిమోతి 2:5-6). ఆయన పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారము (యోహాను 6:48-58). దేవుని పరిశుద్ధపర్వతము పైనుండి "ఈయన నా ప్రియకుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను, ఈయన మాటలను వినుడి"యని తండ్రియైన దేవుడు పలికారు (మత్త 17:5;2 పేతురు 1:17-18). యేసు యొక్క అవతారము అద్భుతములకు అద్భుతము.

### యేసు

**" భూసంబంధమైన తల్లి యొక్క పరలోక సంబంధ కుమారుడు. పర సంబంధమైన తండ్రియొక్క భూ సంబంధ కుమారుడు. ఆయన దేవుడే గాని మానవుడుకాదు, ఆయన మానవుడే గాని దేవుడుకూడాను.'**

యేసు క్రీస్తును ఎవరు కల్పించలేదు. దేవుడు యేసులో రక్షణ సత్యమును చుట్టి ఆయనను ఈలోకానికి పంపించారు. ఆయన మన మధ్య సంచరించారు. ఆయనను దేవుడని పిలిచిన వానిని, ఆరాధించిన వానిని యేసు ఎన్నడు గద్దించలేదు. శరీరాకృతిలో క్రీస్తు ఒకమానవునిగా రావడం లేఖనముల కేంద్ర ప్రబోధాంశము. యేసు వాక్యమైన దేవుడు, ఆయన సజీవుడైన దేవుని వాక్యం. ఆ వాక్యమేదేవుడయ్యారు. యేసు దేవుడని మనము నమ్మాలి. అయితే ఆయన మానవుడని కూడ మనం నమ్మాలి.

ముఖ్యంగా క్రైస్తవ్యము చారిత్రాత్మకమైనది. అది పురాణాలకు పురాణంకాదు. వాస్తవం కాని ఉపమానం కాదు. అన్నిటికంటే గొప్ప సత్యం యేమంటే, యేసు మనలో ఒకరయ్యారు, మన మాదిరిగి జీవించారు. దేవుని సత్యాలను బోధించారు. మనలను దేవుని నొద్దకు చేర్చుటకు మరణించారు.

### కన్య గర్భమున జన్మించుట

యేసు యొక్క దైవత్వము ఆయన కన్యకకు

జన్మించుటతోముడి పడి యున్నది (మత్తయి 1:18-25). యేసు యొక్క తలిదండ్రులిద్దరు మనుష్య మాత్రులే అయితే, ఆయన రక్తము మన రక్తమువలె నిష్ప్రయోజనమైయుండును. ఆయన తనకుగా తానుగాని, మరెవరిని గాని మృతులలో నుండి లేపలేకపోవును. "కన్యకు జన్మించని క్రైస్తవ్యము, రక్తప్రోక్షణ పునరుత్థానములేని మతము వలె యుండును. అది ఈ జీవితకాలము మట్టుకే పనికివచ్చు సాంఘిక సువార్తయై యుండునని'' ప్రముఖ బైబిలుపండితుడు హ్యూగో మెకార్డ్ గారు చెప్పారు.

మానవుడు క్రీస్తు యొక్క దైవత్వము కంటే ఆయన మానవ త్వమును గూర్చియే బహుశ ఎక్కువ అభ్యంతరపడును. మానవావతారియై యున్నప్పుడు ఆయన మానవునివలె నటించలేదు. గెత్సెమనెలో ఆయన ముఖపు చెమట రక్తపు బిందువులవలె ఆయెను (లూకా 22:44). ఆయన తాను మనుష్య కుమారుడనని చెప్పుకొనేవారు. క్రొత్త నిబంధనలో అట్టిసందర్భములు ఎనుబది మార్లు కంటే పైగా కనబడును. యేసు యొక్క దైవత్వము ఆయన మానవత్వములోనే ఎక్కువ ప్రదర్శింపబడుచున్నది.

కొన్నిసార్లు మనం చెడువార్తను సులభంగా నమ్మేసి, మంచివార్తను శంకించుతాం. సత్యాన్ని మనం నిరూపించనక్కర్లేదు. సత్యము సత్యమే. దేవునిని ఎవరు ఎన్నికలలో గెలిపించనక్కర్లేదు. దేవుడు దేవుడే. అది సత్యం. ఈనాడు మనకవసరమైనది సత్యం.

## యేసు ప్రభువు

మనవావతారియైన ఈ యేసు ప్రభువైయున్నారు! అపో. పౌలు ఇట్లు వ్రాసాడు. "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలోగాని, భూమిక్రింద ఉన్న వారిలోగాని ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను" (ఫిలిప్పీ 2: 9-11).

ఆయన ప్రభువైయున్నారను వాస్తవం చాల సూక్ష్మం, అయినను చాల గంభీరం! దానిని గూర్చి ఆలోచించు. మనం చూడని దేవునికి ప్రార్థిస్తాము. ఆయన కుమారుని వలన పరలోకం వెళ్లాలని నిరీక్షస్తాము. ఆయనను కూడ శరీరాకారములో మనం ఎన్నడు చూడలేదు. నింపబడునట్లు మనం ఒలకబోసుకొంటాము. సరిగా యుంటునట్లు మన తప్పుల నొప్పుకొంటాము. బలహీనులే బలవంతులు, ధనహీనులు ధనవంతులు. జీవించునిమిత్తం చనిపోతాము, పొందునిమిత్తం యిస్తాము.

కల్వరిలో మధ్యనున్నది యేసుసిలువకాదు. అది మనందరిదీ. చనిపోవు నిమిత్తమే యేసు మానవుడయ్యారు. సువార్తల ముఖ్యాంశమంతా యేసు యొక్క నిత్యత్వమే పత్రికలను బట్టి జీవించే శక్తి సువార్తలలోయున్న క్రీస్తు సిలువలో యున్నది.

ఈ సత్యము దేవుని ఆశ్చర్య కృపను వర్ణించుచున్నది. యేసు యొక్క అవతారంలో ఆయన మానవులతో నిత్యము బంధింపబడ్డారు. మనం ఎప్పుడు దేవుడు కాదు. ఎన్నడు దేవుడు కాము! యేసు సంపూర్తిగా తగ్గించుకొన్నారు, సంపూర్తిగా హెచ్చింపబడ్డారు! ఆయన హెచ్చింపబడుటవలన ఆయన మానవత్వం నశించలేదు. గాని అది మహిమపరచబడింది. సిలువకు మించిన మార్గం మరొకటిలేదు.

–చార్లెస్ హాడ్జ్

# క్రీస్తును గూర్చి మీకేమి తోచుచున్నది?

## (What think ye of Christ?)

- Leroy Brownlow

**1. ఈ ప్రశ్న ప్రాముఖ్యమైనది :**

అది విశ్వాసము యొక్క మూలరాయి (యెషయా 28:16; ఎఫెసీ 2:20). మరియు అది ఈ లోక నిరీక్షణ (1తిమో 1:1).

మనుష్యుడు క్రీస్తును గూర్చి యేమి యోచించునో దానిపై అతని ఆత్మయొక్క నిత్యగమ్యమును నిర్ణయించబడును (యోహాను 8:24; మత్త 10:32,33). ఈ ప్రశ్నను గూర్చి మానవుడు ఉదాసీనత కలిగియుండకూడదు. క్రీస్తును నిరాకరించువారు కూడ ఆయనను గూర్చిన పరిశోధనను తెలసికోవాలి. బుద్ధునిగూర్చి గాని, మహమ్మదును గూర్చిగాని ఎవరైనా చెబితే ప్రజలు సాధారణంగా కలవరపడరు గాని క్రీస్తును గూర్చి చెప్పగానే కొందరు వెంటనే కలవరపడతారు. ఈ వ్యత్యాసం ఎందుకు? కారణం యేమంటే ప్రజలు బుద్ధుని గూర్చి గాని మహమ్మదును గూర్చిగాని భయపడరు. అయితే యేసు తాను చెప్పినట్లు దేవుని కుమారుడై యుండవచ్చు నేయోయని ఆయనను గూర్చి భయపడుదురు. ఇంతకు, ఆయన ఎవరి కుమారుడు?

**2. పరిసయ్యులు ఆయన దావీదు కుమారుడని జవాబిచ్చారు:**

"ఒకప్పుడు పరిసయ్యులు కూడి రాగా యేసువారిని చూచి క్రీస్తును గూర్చి



మీకేమితోచుచున్నది? ఆయన ఎవని కుమారుడని అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి" (మత్త 22:41-42). యేసు శరీరమును బట్టి దావీదు కుమారుడే (రోమా 1:7). ఆయన తల్లి మానవమాత్రురాలు గనుక ఆయన మనుష్య కుమారుడు (మత్త 16:13). తన తల్లిదరపున ఆయన మనుష్యుడు. క్రీస్తు శరీరముదాల్చిన దేవుడు. ఆయన శరీరధారియై మన మధ్య నివసించెను (యోహాను 1:14). ఆయనలో దైవత్వము, మానవత్వము రెండు పరిపూర్ణముగా యున్నందున మన విమోచకుని గాను, మధ్యవర్తిగాను యుండుటకు తగిన వాడాయెను (1తిమో 2:5,6). మనుష్య కుమారునివలె క్రీస్తు శోధించబడెను (మత్త 4:1-11). ఆయన ఆకలిగొనెను (మత్త 4:2). దప్పిగొనెను (యోహా 19:28), వేదననుభవించెను (లూకా 22:44),

ప్రార్థించు అవుసరత కలిగియుండెను (మత్త 26:36).

**3. ఆయన దేవుని ఏకైక కుమారుడు :**

క్రీస్తు దావీదు కుమారుడని పరిసయ్యులు ఇచ్చిన జవాబు సత్యమే, గాని అది పరిపూర్ణ సత్యము కాదు. క్రీస్తు కేవలము దావీదు కుమారుడే అయితే దావీదు ఆయనను నా ప్రభువని చెప్పిన యెడల, ఆయన ఏలాగు అతనికి కుమారుడగునని వారినడుగగా ఎవడును మారుమాట చెప్పలేకపోయెను (మత్తయి 24:45-46). కీర్తన 110:1, అపో.కా. 2:34, 35 కూడ చూడండి. దావీదు కంటే ముందునుండే నేనున్నందున నేను దావీదు కుమారుని కంటే ఉన్నతుడనని క్రీస్తు యొక్క వాదన. అది నిజం, క్రీస్తులేని కాలం అంటూ యేమీ లేదు (యోహాను 1:1; 8:58). ఆయన అల్ఫాయు, ఓమేగయు అనగా ఆదియు అంతమునై యున్నారు (ప్రక 1:8). కాలము ఆరంభము కాకముందునుండే క్రీస్తు వుండెను. కాలంతము తరువాత కూడ ఆయున యుండును.

క్రీస్తు దేవుని యొక్క అద్వితీయ కుమారుడు. పరిశుద్ధాత్మశక్తి వలన ఆయన కన్యకు జన్మించెను (లూకా 1:26-35). దేవుని కుమారుడుగా తన తండ్రివలె ఆయున దేవుడు, ఆయున ఇమ్మానుయేలని పిలువబడెను, అనగా దేవుడు మనకు తోడని అర్థము (మత్త 1:23). ఆయన శరీరావతారములో యున్నదేవుడు. "ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమున నీతి పరుడని తీర్పునొందెను. దేవ దూతలకు కనబడెను, రక్షకుడని జనములలో ప్రకటింపబడెను, లోకమందు నమ్మబడెను, ఆరోహణుడై తేజోమయుడయ్యెను" (1తిమో 3:16). అందువలననే నన్ను చూచిన వాడు తండ్రిని చూచి యున్నాడని ఆయన చెప్పగలిగెను (యోహాను 14:9). ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు (హెబ్రీ 1:3).

**4. ఆయన దేవుని కుమారుడని అంగీకరించబడెను:**

దేవుడే యేసు తన కుమారుడని అంగీకరించెను, (మత్త 3:16,17,17:1-5).

ఆయన శిష్యులు కూడ ఆయన దేవుని కుమారుడని ఒప్పుకొనిరి (మత్త 14:33). దయ్యములు (మత్త 8:29), సైనికులు (మత్త 27:54), చివరకు సాతాను కూడ ఆయన దేవుని కుమారుడని ఒప్పుకొనెను (మత్త 4:5).

**5. ఆయన బోధలే ఆయన దైవత్వాన్ని రుజువు చేయుచున్నాయి :**

"ఆయన అధికారముగల వానివలె వారికి బోధించెను'' (మత్త 7:29). ఆయున అధికారయుక్తమైన దైవవాక్కులు మానవులనుండి ఆయనను ప్రత్యేక పరచినవి. ఆయన గతాన్ని గూర్చి, భవిష్యత్తును గూర్చి కూడా ఖచ్చితముగా మాట్లాడెను. ఆయన రెండవ రాకడ రాత్రివేళ, పగటివేళ కూడ వచ్చునని ఆయన చెప్పెను (లూకా 17:31,34). భూమి గుండ్రముగా యున్నందున ఒకే సమయమందు యిది సాధ్యమగును. ఆయన దేవుడు గనుక భూమి యొక్క వర్తులాకారమును గూర్చి ఎరుగును.

ఆయన మానవుని ఆంతర్యమును గూర్చి ఎరిగిన వాడుగనుక ఆయున దేవుడని

రుజువగుచున్నది (యోహాను 2:25; 4:29).

ఆయన మాట్లాడినట్లు ఏమానవుడు ఎన్నడు మాట్లాడలేదు (యోహాను 7:46).

**6. క్రీస్తు యొక్క పనులే ఆయన దేవుని కుమారుడని రుజువుచేయుచున్నవి :**

ఆయన చేయుచున్న పనులను బట్టి ఆయన యందు విశ్వాసముంచవలెనని ఆయన చెప్పెను (యోహాను 10:37-38).

ఆయన చేసిన అద్భుతములు ఆయన దేవుని కుమారుడని రుజువుచేయుచున్నవి.

ప్రకృతి శక్తులపై ఆయనకు శక్తి యుండెను ఆయనగాలిని సముద్రమును నిమ్మళించెను (మత్త 8:23-27), నీళ్ల మీద నడిచెను (మత్త 14:24-33). నీళ్లను ద్రాక్షరసముగ మార్చెను (యోహాను 2:7-11).

ఆయనకు రోగములపై శక్తియుండెను. శతాధిపతి యొక్క దాసుని ఆయన స్వస్థపరచెను (మత్తయి 8:15-13). పన్నెండు సంవత్సరములనుండి రక్తస్రావముతో బాధపడుచున్న స్త్రీని ఆయన స్వస్థపరచెను (మత్త 9:20-22).

చివరకు మరణము కూడ ఆయనకు లోబడెను. నాలుగు దినముల మట్టుకు చనిపోయిన లాజరును ఆయన బ్రతికించెను (యోహాను 11:43-44). ఆయన చేసిన అద్భుతములను గూర్చి చదువుట వలన , లేక వినుట వలన మనకు విశ్వాసము కలుగునట్లు అవికొన్ని వ్రాయబడెను (యోహాను 20:30-31). గనుక బైబిలులో క్రీస్తును గూర్చియున్న రికార్డు నమ్మదగినది!

**7. బైబిలు రికార్డు ఖచ్చితం :**

బైబిలులో యున్న రికార్డు కల్పితం కాదు. వారు చూచారు, విన్నారు, యేసును తాకారు (1 యోహాను 1:1). లేఖకులు యధార్థవంతులు, క్రీస్తు కొరకు తమ ప్రాణముల నర్పించారు. వారికంటే యధార్థవంతులైన లేఖకులు చరిత్రలో కనబడరు. బైబిలు యదార్థం కాకపోతే, చరిత్రలో యేదీ నమ్మదగినది కాదు.

క్రీ॥శ 2010 అంటే అర్థం యేమిటి? అంటే క్రీస్తు వచ్చి ఇప్పటికి 2010 సంవత్సరము లైనదన్నమాట! క్రీస్తు యొక్క ఆగమనమును బట్టి చరిత్ర లెక్కింపబడుచున్నది. ప్రతి ఆదివార మున ప్రపంచమందంతటా లక్షలాది ప్రజలు ఆరాధనకు కూడు కొనుచున్నారంటే దాని అర్థం యేమిటి? మానవ చరిత్రలో నాలుగు వేల సంవత్సరముల మట్టుకు ఆదివారమునకు ప్రాముఖ్యత యేదీ లేదు. గాని క్రీస్తు యొక్క పునరుత్థానం అంతా మార్చి వేసింది. యేసు ఆదివారమున మృతులలో నుండి లేచారు. అందువలన ఆదినమునకు అంత ప్రాముఖ్యత యిప్పుడున్నది. మరియు అది ప్రభువుదినమని పిలువ బడుచున్నది (ప్రక 1:10).


చరిత్రకారులు కూడ యేసు దేవుడని నిర్ధారించారు. అట్టి వారిలో జోసిఫస్ అనునొకడు ముఖ్యుడు.

ఆయన మన ప్రభువు ఆయన దేవుని కుమారుడు, దేవుడు! ఆయనకు "మహిమయు, ప్రభావమును యుగయుగములు కలుగునుగాక, ఆమేన్" (ప్రక 1:6).

**-లీరోయ్ బ్రౌన్లో**

# యేసు మన.....
## (Jesus is our....)

-Byron Nichols



ఈ లోకంలో జీవించిన వ్యక్తులందరి కంటే యేసు ప్రజల జీవితాలను మార్చేశక్తిగల వ్యక్తియని ఈ వ్యాసాన్ని చదివే వారందరు అంగీకరిస్తారు. నజరేయుడైన యేసును వర్ణించడానికి మనకున్న పదములు చాలవు. మానవులపై యేసుకున్న ప్రభావము ఏమానవుడు ఎన్నడు కలిగి యుండలేదు. ఈ లోకంలో అనేకమంది గొప్ప వారిని గూర్చి గ్రంథాలు వ్రాయబడినా యేసును గూర్చి గ్రంథములు వాటన్నిటికంటే ఎక్కువ. అందుకే "యేసుచేసిన కార్యములు ఇంకను అనేకము కలవు. వాటిలో ప్రతి దానిని వివరించి వ్రాసిన యెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకుతోచుచున్నదని" యోహాను వ్రాసాడు (యోహాను 21:25).

ఈ యేసుతో మనకున్న సంబంధములలో కొన్నిటిని గూర్చి ఇక్కడ తెలిసికొనుట బహుశ మనకు సహాయకరముగా యుండును.

**యేసు మన సృష్టికర్త :**

యేసు ఆదియందు దేవునితో యుండెనని యోహాను 1:1-3 చెప్పుచున్నది. శూన్యమునుండి ఈలోకాన్ని సృజించుటలో ఆయన ప్రముఖ పాత్రవహించెనని మనము తెలిసికొనగలము. ఆది.కా. 1:26తో ఇది ఏకీభవించుచున్నది.

**యేసు మన మిత్రుడు :**

యేసు మన మిత్రుడనుట ఎంత ఆశ్చర్యమైన తలంపో! మనం ఆయన ఆజ్ఞాపించిన వాటిని చేస్తే ఆయన మిత్రులమవుదుమని ఆయన చెప్పారు (యోహాను 15:13-15).

**యేసు మన ప్రభువు:**

బైబిలు యేసును మన ప్రభువుగా తరుచు గుర్తించుచున్నది! ఆయన ప్రభువు గనుక మనం ఆయన చిత్తానికి, ఆయన దర్శకత్వానికి తల యొగ్గాలి. అట్లు చేయకపోతే ఆయన మన ప్రభువు కాలేరు.

**యేసు మన రక్షకుడు :**

యేసు మన రక్షకుడనే భావం నిజంగా మన కెంతో ప్రీతికరము. పాపపు అపరాధమునుండి, పాపము యొక్క శిక్ష నుండి ఆయన మనలను రక్షించారు (మత్త 1:21).

**యేసు మన విమోచకుడు :**

యేసు మనలను తిరిగికొన్నారు, ఆయన మనలను విమోచించారు. "ఆయన సమస్త దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్ క్రియల యందాసక్తిగల ప్రజలను తన కోసము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మన కొరకు అర్పించుకొనెను" (తీతు 2:14).

**ఆయన మన గొర్రెపిల్ల :**

మోషే ఆజ్ఞాపించిన పాప పరిహారార్ధబలి స్పష్టము. మచ్చలేని గొర్రెపిల్ల పాప పరిహారార్ధబలిగా దేవునికి అర్పించబడాలి. యేసు మాత్రమే కల్మషము లేని దేవుని గొర్రెపిల్లయై యున్నాడు. "పితృ పారంపర్యమైన మీవ్యర్ధ ప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయమైన వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరి (1పేతురు 1:18-19).

**ఆయన మన పాపములకు ప్రాయశ్చిత్తము:**

"యేసు మన పాపములకు శాంతికరమై (ప్రాయశ్చిత్తమై) యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకు శాంతికరమైయున్నాడు'' అని యోహాను వ్రాసాడు (1యోహాను 2:2).



**యేసు మన శాంతి, సమాధానము:**

"ఆయన మన సమాధానమై యుండి మీకును మాకును ఉండి ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెనని" పౌలు వ్రాసాడు (ఎఫెసీ 2:14).

**యేసు మన మాదిరి :**

ఆయన పరిపూర్ణ మానవుడు. పాపము చేయలేదు. గనుక అన్ని విషయములలోను మనకు మంచి మాదిరి. "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగు జాడలయందు నడుచు కొనునట్లు మీకుమాదిరి యుంచిపోయెను, ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏకపటము కనబడలేదు, ఆయన దూషింపబడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను" (1 పేతురు 2:21-23). ఆయన మన బలహీనతలయందు సహానుభవము కలిగినవాడు గనుక, శోధింపబడినను పాపము చేయలేదు. గనుక తండ్రియైన దేవుడు యేసు మన కొరకు చేయు విజ్ఞాపనల నాలకించును (హెబ్రీ 4:14-15).

**ఆయన మన ఉత్తరవాది, మధ్యవర్తి :**

క్రైస్తవులమైన తరువాత కూడ మనం పాపము చేస్తు యుంటాము. గాని మనం మారు మనస్సు పొంది తండ్రిని క్షమాపణ వేడు కొనునప్పుడు దేవుని యెదుట యేసు మన కొరకు విజ్ఞాపనము చేయును (1యోహాను 2:1; రోమా 8:34; హెబ్రీ 7:25; 1 తిమో 2:5).

**యేసు మన తీర్పరి :**


గొప్ప అంత్యదిన మందు యేసు అందరికీ తీర్పు తీర్చును (2 కోరింథీ 5:10). ఆయన తీర్పు న్యాయమైనదై యుండును. ఆయన తీర్పు నిష్పక్షపాతమైనది. ఆయన బుద్ధి జ్ఞానములకు అది గొప్ప నిదర్శనము (మత్త 25:31-46).

**యేసు మన నిరీక్షణ :**

నిరీక్షణ లేకపోతే మానవ జాతి గొప్ప దీన స్థితిలో యుండును. యేసే మన నిరీక్షణ యైయున్నాడని పౌలు చెప్పుచున్నాడు (1 తిమోతి 1:1). యేసుకు విధేయత చూపకుండా మరణించువారు నిరీక్షణ లేనివారు. గాని ఆయన మాటలు విని, విధేయత చూపిన వారు నిరీక్షణ వర్తమానమును యితరులకు అందిస్తారు. యేసు మన నిరీక్షణయై యున్నాడు.

యేసును గూర్చి ఇంకా మనం అనేకములు చెప్పుకొనగలము. గాని ప్రస్తుతానికి యివి చాలును. "చెప్పశక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము"! (2 కొరింథీ 9:15).

-బైరన్ నికల్స్



# అత్యంత గొప్ప పురుషుడు

## (The Greatest Man)

ఆయనకు భూసంబంధ సేవకులెవరు లేరు, అయినను ఆయనను వారు యజమానుడన్నారు.

ఆయనకు విశ్వ విద్యాలయ డిగ్రీలేమీ లేవు అయినను వారు ఆయనను గొప్ప బోధకుడన్నారు.

ఆయన యొద్ద ఔషధములేమీ లేవు అయినను ఆయన అనేకులను స్వస్థపరచారు.

ఆయన యొద్ద సైన్యమేమీ లేదు. అయినను వారు ఆయనకు భయపడ్డారు.

ఆయన సైనిక బలముతో యుద్ధములేమీ చేయలేదు, అయినను ఆయన ఈలోకాన్ని జయించారు.

ఆయన ఏ నేరమూ చేయలేదు, అయినను వారాయనను సిలువ వేసారు.

ఆయనను సమాధిలో పాతి పెట్టారు, అయినను ఆయన సజీవుడైయున్నాడు.

"ఆయన ఆశ్చర్యకరుడైన క్రీస్తు" యెషయా 9 : 6

# క్రొత్తనిబంధన సంఘమును గుర్తించుట
# (Identifying the New Testament Church)

**- J.C. Choate**



నేటిలోకములో అనేక సంఘాలున్నాయి గనుక క్రొత్తనిబంధన సంఘమును గుర్తించుట యెట్లో ఈ రోజు మనం తెలుసు కొందాము. లేఖనములను పరిశోధించుట ద్వారానే క్రొత్తనిబంధన సంఘమును మనము గుర్తించగలము. పాత నిబంధనలో చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పే క్రొత్తనిబంధన సంఘము. అందువలన సంఘమును గూర్చి చెప్పబడిన కొన్ని పాతనిబంధన ప్రవచనములు మనము గమనించాలి.

క్రీస్తుపూర్వము 700 సంవత్సరముల కాలములో యెషయా ఇట్లు ప్రవచించాడు: "అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోకి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును" (యెషయా 2:2,3).

యూదులరాజ్యపు అంత్య దినములలో సంఘము స్థాపించబడును అని యెషయా ప్రవచించాడు. నజరేయుడైన యేసురాక వలన అది నెరవేరెనని హెబ్రీ 1:1,2 చెప్పుచున్నది. యెహోవా మందిరము స్థిరపరచబడునని యెషయా చెప్పాడు. క్రీస్తుసంఘమే యెహోవా మందిరమని 1తిమోతి 3:15 చెప్పుచున్నది. సమస్త జనాంగములు దానిలోనికి వచ్చెదరని యెషయా ప్రవచించాడు. మత్తయి 28:19లో, యేసుప్రభువు, "మీరువెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి" యని తన శిష్యులకు చెప్పారు. క్రీస్త సువార్త సర్వసృష్టికి ప్రకటింప బడుచున్నది. నేడు ఇంచుమించు ప్రపంచ మందున్న అన్ని జనాంగముల మధ్య క్రీస్తు సంఘము ఉన్నది. యెరూషలేములో నుండి యోహోవా వాక్కు బయలు వెళ్ళునని యెషయా ప్రవచించాడు. లూకా 24:47 ప్రకారము క్రీస్తు సంఘము యెరూషలేములో స్థాపించబడెను. మరియు మారు మనస్సు, పాపక్షమాపణ మొట్ట మొదటిగా యెరూషలేములో ప్రకటింపబడెను.

తరువాత, సంఘము స్థాపించబడే కాలమును దానియేలు ప్రవచించాడు. దానియేలు గ్రంథము, క్రీస్తుకు 538 సంవత్సరములకు పూర్వము వ్రాయబడెను. బబులోను రాజైన నెబుకద్నెజరు కనిన కలకు దానియేలు చెప్పిన భావార్థము రెండవ అధ్యాయములోయున్నది. రోమా సామ్రాజ్యపు రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును; దానికెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దానిపొందిన వారికిగాక మరెవరికిని చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయునుగాని, అది యుగముల వరకు నిలుచును" అని 2:44లో ప్రవచింప బడినది.

లూకా 3:1-3 ప్రకారము క్రీస్తు రోమా సామ్రాజ్యపు రాజుల కాలములో వచ్చెను. మత్తయి 16:18లో క్రీస్తు తన సంఘమును కట్టుదునని వాగ్దానము చేసెను. అపొ.కా. 2వ అధ్యాయములోని సంఘటనలు రోమా సామ్రాజ్యకాలములో జరిగెను. క్రీస్తు వాగ్దానము చేసిన సంఘము లేక రాజ్యము ఆయన పునరుత్థానుడైన మొదటి పెంతెకొస్తు దినమున, యెరూషలేములో స్థాపించబడెను.

దానియేలు 7:13,14లో దానియేలు చూచిన దర్శనమును గూర్చి చెప్పబడినది. ఆదర్శనములో ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుడైన క్రీస్తు తండ్రియైన దేవుని సన్నిధిని ప్రవేశించగా, ఆయనకు ప్రభుత్వమును, మహిమయు, ఆధిపత్యమును ఈయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదెన్నటికిని తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు. యేసుప్రభువు తండ్రియైన దేవుని యొద్దకు ఆరోహణుడైనప్పుడు ఈ ప్రవచనము నెరవేరినట్లు, ఎఫెసీ 1:20-23; మరియు ఫిలిప్పీ పత్రిక 2:5-11లో మనము చూడగలము. అపొ.కా. మొదటి అధ్యాయములో అపొస్తలులు చూచుచుండగా యేసుప్రభువు ఆరోహణమాయెను. అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను (అపొ.కా. 1:9). గనుక అపొ.కా. 2వ అధ్యాయములోని సంఘటనలు జరుగు సరికి, యేసు తండ్రి యొక్క కుడిపార్శ్వమున కూర్చుండి రాజ్యమేలుచుండెను. గనుక "మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువు

గాను, క్రీస్తుగాను నియమించెను. యిది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొన వలెనని" అపో. పేతురు యెరూషలేము ప్రజలకు బోధించెను (అపో.కా. 2:36).

పరిశుద్ధాత్మ కుమ్మరింపబడుటను గూర్చి ప్రవక్తయైన యోవేలు ప్రవచించాడు. "తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మరింతును. మీ కుమారులును, కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు, మీ ముసలివారు కలలు కందరు, మీ యౌవనస్థులు దర్శనములు చూతురు" అని యోవేలు ప్రవచించాడు (యోవేలు 2:28,29).

అపో.కా. 2వ అధ్యాయములో అపొస్తలులు పరిశుద్ధాత్మతో నింపబడుటను మనము చూడగలము. అది గొప్ప చారిత్రాత్మక సంఘటన. అపో.కా. 2:16లో పేతురు, యోవేలు ప్రవక్తద్వారా చెప్పబడిన సంగతి యిదే అని చెప్పి, వారి మధ్యను ఆనాడు ఆప్రవచనము నెరవేరినట్లు నిరూపించాడు.

అపో.కా. 2వ అధ్యాయము దేవుని రాజ్యమును గూర్చి లేదా క్రీస్తు సంఘమును గూర్చి చెప్పబడిన ప్రవచనములన్నిటికి నెరవేర్పుగా యున్నది. ఆనాటినుండి క్రీస్తు యొక్క ఏలుబడిలేక రాజ్యము ప్రారంభమైనది. అది స్త్రీ పురుషుల యొక్క హృదయములలో యేసుప్రభువు యొక్క రాజరికము. అపో.కా. 2వ అధ్యాయములోని సంఘటనలు యెరూషలేములో జరిగెను. అది రోమా సామ్రాజ్యపు రాజుల కాలములో జరిగెను. దేవుడు తన ఆత్మను మనుష్యులందరి మీద కుమ్మరించెను. దావీదు సింహాసనముపై ఆసీనుడగుటకు యేసు పరలోకమునకు ఆరోహణుడై దేవుని కుడి పార్శ్వమును కూర్చుండెను. దేవుడు యేసును ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను.

అపో.కా. 2వ అధ్యాయములో జరుగుచున్న సంఘటనలు పాతనిబంధనలోని ప్రవచనముల నెరవేర్పేయని ఆనాడు పేతురు, యెరూషలేము ప్రజలకు నిరూపించెను. అతడు చెప్పిన మాటలను వారు విని విశ్వసించారు. దేవుని కుమారుడైన క్రీస్తును సిలువ వేసినందుకు హృదయములో నొచ్చుకొన్నారు. అయితే మేమేమి చేయవలెను? అని వారడుగగా, పేతురు "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము మీలో ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పాడు (అపో.కా. 2:38). "కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి" (అపో.కా. 2:41).

సంఘమనగా యేసుప్రభువు చిత్తమునకు లోబడి, ఆయనను ప్రభువుగా తమ హృదయముల యందు ప్రతిష్ఠించుకొని, రక్షింపబడిన వారి సమూహము. గనుక క్రొత్తనిబంధన సంఘము యెరూషలేములో, పెంతెకొస్తు దినమున, రోమా సామ్రాజ్య కాలములో స్థాపించడెను. దానికి ముందుగాని, వెనుకగాని స్థాపించబడిన సంఘము లేమియు క్రీస్తు సంఘములు కానేరవు. నీవు క్రీస్తు సంఘ సభ్యుడవా?

**- జె.సి. ఛోట్**

# మొదటి సంఘము యొక్క అభివృద్ధి
## (The Growth of the first Church)

**- Clarence Deloach Jr.**

"శిష్యుల సంఖ్య బహుగా విస్తరించెను" (అపో.కా. 6:7). యెరూషలేములో స్థాపించబడిన సంఘము పెరిగే సంఘము. దాని అభివృద్ధి యొక్క సూత్రము అపో.కా. 2:42-47లో వ్రాయబడియున్నది. సంఘము సహవాసము కలిగి యుండేది. ఒకరి నొకరు హెచ్చరించుకొనుచు, క్షేమాభివృద్ధిజెందుచు ఆరాధించేవారు, పరిచర్య చేసేవారు, సువార్త వెదజల్లేవారు.

పెంతెకొస్తునాడున్న పేతురు, సంఘము యొక్క అభివృద్ధిని స్వయంగా ఎరిగియుండి, తన వృద్ధాప్యములో ఒక ఉత్తరం వ్రాసాడు. వ్యక్తిగత క్రైస్తవులు మొదటి శతాబ్దపు సంఘము యొక్క అభివృద్ధిలో ఎట్లు పాలుపొందారో తాను వ్రాసాడు : "దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులై యుండి, యొక్కక్కడు కృపావరము పొందిన కొలది యొకనినొకడు ఉపచారము చేయుడి. ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునటుల బోధింపవలెను. ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యము నుండి చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమపరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయన కుండునుగాక, ఆమేన్" (I పేతురు 4:10-11). పేతురు దిగువ సంగతులను మనకు బయలుపరచుచున్నాడు.

**ప్రతివాడు ఒక వరమును పొందియున్నాడు:** దేవుడుతన రాజ్యములో వినియోగించు నిమిత్తము అనుగ్రహించు సామర్థ్యములు ఆత్మీయవరములు. చేయుటకు ప్రతివానికి పనియుండెను. అందరికీ వున్న వరము ఒక్కటే కాదు. గాని ప్రతివరము ప్రాముఖ్యము.

**పరిచర్య చేయుటకావరమును వినియోగించాలి :** ప్రతి క్రైస్తవుడు ఒకదాసుడే. వరము పొందినంతమాత్రమున సరిపోదు. గర్వానికి, అహంకారానికి అవి కారణం కాకూడదు. పరిచర్య చేయుటకు వాటిని వినియోగించాలి. దాసుని స్వభావము కలిగియుంటే దేవుడే ఆ వరమును అనుగ్రహించును.

**ఆ వరము వినియోగించుట గృహ నిర్వాహకత్వము:**
యజమాని యొక్క పని నిమిత్తం ఆయన పనిలో మనం గృహనిర్వాహకులము మాత్రమే.

మనం మాటచేతగాని క్రియచేతగాని యేమి చేసినా దేవునివాక్య ప్రకారం ఆయన మహిమార్థమై చేయాలి. దేవుడు నీకిచ్చిన తలాంతును వినియోగించినప్పుడు సంఘము అభివృద్ధి జెందును (ఎఫెసీ 4:16). క్రీస్తు శరీరమైన సంఘాభివృద్ధి కొరకు నీవు ప్రాముఖ్యము. సహవాసము ద్వారా సంఘము బలపడుటకు, ఆరాధనద్వారా అభివృద్ధి జెందుటకు సువార్త ప్రకటనద్వారా వ్యాప్తి జెందుటకు నీవు సహాయపడగలవు. చూచుటకు తెరవబడిన నేత్రములు, గ్రహించుటకు తెరవబడిన హృదయము, పరిచర్య చేయుటకు చాచిన చేతులు దేవుడు మనకు అనుగ్రహించును గాక!

# దాని విశ్వాసమును బట్టి సంఘము గుర్తింపందగును

## (Yor can identify the church by its belief)

**- Joshua Gootam**

క్రొత్తనిబంధన సంఘమును దాని విశ్వాసమును బట్టి మనము గుర్తింపవచ్చును. యేసుక్రీస్తు నరావతారుడై వచ్చిన దేవుని కుమారుడని అది విశ్వసించును. మీరు మారుమనస్సు పొంది సువార్తను నమ్ముడి అని యేసుప్రభువు ఈ లోకములో బోధింప నారంభించెను (మార్కు 1:15). "నేను ఆయనని (అనగా దేవుని కుమారుడనని) మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములలోనే యుండి చనిపోవుదురని" ఆయన చెప్పెను (యోహాను 8:24). యేసు ఒక ప్రవక్తయని, లేక గొప్ప బోధకుడని నమ్మినంత మాత్రమున సరిపోదు. ఆయన నరావతారుడైన దేవుడని విశ్వసించాలి.

మెస్సీయను గూర్చి పాత నిబంధనలో చెప్పబడిన ప్రవచనముల నెరవేర్పే యేసుక్రీస్తు. ఆయన దేవుని కుమారుడు. "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని తన్నుతానే రిక్తునిగ చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:6-8). అందువలన ఆయనను ఒక ప్రవక్తగా అంగీకరిస్తే సరిపోదు. ఆయనే నరావతారుడైన దేవుడని అంగీకరించాలి. యేసుప్రభువు ఎవరో తెలియజేయుటకు పరిశుద్ధాత్మ వలన క్రొత్తనిబంధన గ్రంథము మనకు వ్రాయబడినది. ఆయన శరీరధారియైన దేవుడు. ఈ లోకానికి మానవునిగా వచ్చి మానవుల మధ్య జీవించిచలించిన దేవుడు.

"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను" (యోహాను 1:1). "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" (యోహాను 1:14). పరిశుద్ధాత్మావేశము వలన ఈ మాటలను వ్రాసిన యోహాను, యేసుప్రభువే దేవుని కుమారుడని నిరూపిస్తు తన సువార్త గ్రంథము నిట్లు ముగించాడు: "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసుతన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని, యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును, ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30-31).

నజరేయుడైన యేసే క్రీస్తని, సజీవుడగు

దేవుని కుమారుడని విశ్వసించుటలో క్రొత్తనిబంధన సంఘమును మనము గుర్తింప వచ్చును (మత్తయి 16:16). నేనును, నా తండ్రియు ఏకమై యున్నామని యేసుచెప్పెను (యోహాను 10:30). "పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగివచ్చితినని" ఆయన చెప్పెను (యోహా 6:38). గనుక ఆయనను "చూచినవాడు తండ్రిని చూచి యున్నాడని" ఆయన చెప్పెను (యోహాను 14:9). అందువలన సర్వాధిపతియైన యేసు ప్రభువు రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునై యున్నాడని క్రీస్తు సంఘసభ్యులు విశ్వసించుదురు (1తిమోతి 6:15). మరియు మానవులందరు ఆయన అధికారమునకు లోబడవలెనని విశ్వసించుదురు.

''నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్షవిధించబడునని" యేసు చెప్పెను (మార్కు 16:16). యేసుప్రభువు దేవుని కుమారుడని నమ్మి, ఆయన చెప్పిన రీతిగి బాప్తిస్మము పొందిన వారందరు క్రొత్తనిబంధన సంఘమగుదురు. క్రీస్తునందలి ప్రగాఢమైన వారి విశ్వాసము వలన క్రీస్తు సంఘమును మనము గుర్తించగలము.

మరియు, క్రొత్తనిబంధన సంఘమును క్రీస్తు మాటలకు అది చూపించు విధేయతను బట్టి గుర్తించగలము. "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 8:31). నిజక్రైస్తవులు వారు దేవునికి చూపించే విధేయతను బట్టి గుర్తింపబడతారు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు" అని ఆయన చెప్పెను (యోహాను 14:15). యేసుప్రభువు శిష్యులమని చెప్పుకొనేవారు, ఆయన చెప్పిన మాటలకు విధేయత చూపాలి. ''నేను మీకాజ్ఞాపించువాటిని చేసిన యెడల మీరు నా స్నేహితులై యుందురని" ఆయన చెప్పారు (యోహాను 15:14). "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, వేము వానియెద్దకు వచ్చి నివాసము చేతుము" అని ఆయన చెప్పారు (యోహాను 14:23).

అయితే యేసే ప్రభువని ఒప్పుకొంటే మాత్రము సరిపోదు గాని ఆయన మాటలకు విధేయత చూపుట అవసరమని వారు గ్రహించారు. వారు బాప్తిస్మము పొందారు. ''వారు అపొస్తలుల బోధయందును సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థనచేయుట యందును ఎడతెగక యుండిరి" (అపో.కా. 2:42).

విశ్వాసముతో కూడిన విధేయత చూపు స్వభావము జీవితాంతము వరకు యుండాలి. మరణపర్యంతము నమ్మకముగా నుండుము, నేను నిత్యజీవ కిరీటమిచ్చెదనని ఆయన వాగ్దానము చేసారు (ప్రకటన 2:10). నీవు క్రొత్తనిబంధన సంఘసభ్యుడవా? ఇంకో మాటలో, నీవున్న సంఘము క్రొత్తనిబంధన ప్రకారమున్నదా? ఆలోచించుము.

—షువా గూటం



# దేవుని రాజ్యము
# (The Kingdom of God)

క్రీస్తు రాక 600 సంవత్సరముల పూర్వము దేవుడు భూమిపై రాజ్యమును స్థాపించబోవు దినమును గూర్చి దానియేలు ప్రవచించాడు (దాని 2:44). క్రీస్తు యొక్క మార్గము, క్రీస్తు సంఘమే ఆ రాజ్యము (మత్త 16:18). సంఘమే నిశ్చలమైన ఆరాజ్యము (హెబ్రీ 12:28).

ఆ రాజ్యము పరలోక రాజ్యమనియు (మత్త 3:2), దేవుని రాజ్యమనియు (మత్త 12:28) తదుపరి క్రీస్తు రాజ్యమనియు వివిధములుగా చెప్పబడియున్నది (కొలస్స 1:13).

క్రీస్తు రాజ్యము భౌతికముగాక ఆత్మీయ రాజ్యమని తెలిసికోవాలి. "నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోక సంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడ కుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధ మైనది కాదని" యేసు పిలాతుతో చెప్పెను (యోహాను 18:36). క్రీస్తు రాజ్యము ఏదేని ఒక భూభాగమును స్వాధీనము చేసికొనిలేదు. దాని శిష్యుల హృదయములే దాని భూభాగము. అందుకే "దేవుని రాజ్యము మీ మధ్య నేయున్నదని" యేసు చెప్పెను (మత్త 17:20-21). గనుక అది పరలోక రాజ్యమన బడినది. అది పరలోకములోనే ఆరంభమా యెను. పరలోకమే దాని గమనాము. జనులను పరలోక పౌరస్థితి కొరకు సిద్ధపరచుటయే దాని ధ్యేయము (ఫిలిప్పీ 3:20).

దేవుని రాజ్యము దైవిక చక్రవర్తిచే పాలింపబడును. యేసుకు దేవుడు ఇహపరముల యందు సర్వాధికార మిచ్చియున్నారు (మత్త 28:18). అందువలన అది దేవుని ప్రియకుమారుని యొక్క రాజ్యము (కొలస్స 1:12-13). ఆయన రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నారు (I తిమో



6:14-16). ఆయన రాజ్యమైన సంఘమును పాలించుటకు ఏ మనుష్యునికి గాని, మనుష్యుల గుంపుకుగాని అధికారము లేదు. ఏలయనగా క్రీస్తు ఒక్కడు మాత్రమే ఆయన సంఘమునకు లేక రాజ్యమునకు శిరస్సైయున్నారు (ఎఫెసీ 1:22).

క్రీస్తు యొక్క ఆత్మీయ రాజ్యపౌరులు ఆయన రక్తము వలన రక్షింపబడి సంఘముతో చేర్చ బడిన వారు. పరలోకమందున్న తండ్రి ఒకని అంధకార సంబంధ రాజ్యము నుండి విడుదల చేసినప్పుడు వానిని తన ప్రియకుమారుని రాజ్యమందు చేర్చును (కొలస్స 1:13; అపొ.కా. 2:47). ఆయన మనలను దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసెనని యోహాను క్రైస్తవులకు తెలియజేయుచున్నాడు. (ప్రక 1:6). ప్రతి క్రైస్తవుడు దేవుని యాజకుడే. అందువలన అతడు రాజ్య సభ్యుడు (1 పేతురు 2:5,9). ఇంకా రక్షింపబడకుండా యున్నవారు అంధకార సంబంధ రాజ్యములో యున్నవారు, దేవుని రాజ్యములో లేనివారు. దేవుని రాజ్య పౌరుడు కావాలంటే ఒకడు నీటి మూలము గాను, ఆత్మమూలముగాను జన్మించాలి (యోహాను 3:3-5). పాపియైనవాడు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు ఈ క్రొత్త జన్మ సంభవించును (అపొ.కా. 2:38).

క్రీస్తు యొక్క ఆత్మీయ రాజ్యము నీతి సూత్రములతో పాలించబడును. 'యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి" (కీర్తన 19:9) ! "ఆత్మయొక్క నియమము పాప మరణముల నియమము నుండి విడిపించును" (రోమా 8:2). క్రీస్తు యొక్క నియమము (గలతీ 6:2), శ్రేష్ఠమైన నూతన నియమము (యాకోబు 1:25). దేవుని రాజ్యపౌర సత్వము విలువైన అనేక దీవెనల నిచ్చును. ఆయన రాజ్యములో మనకు విమోచ నము అనగా మనకు పాపక్షమాపణ కలుగు చున్నది (కొలస్స 1:13). పరలోక విషయము లలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము మనకు కలుగుచున్నది (ఎఫెసీ 1:3). రాజ్య పౌరులుగా క్రీస్తు మనయందు నివసిస్తు, మహిమ నిరీక్షణయై యున్నారు (కొలస్స 1:27).

పరలోక రాజ్యము యొక్క గమ్యము ప్రకాశమానమైనది, మహిమగలది. మృతులను లేపుటకు యేసు మరల వచ్చునప్పుడు ఆయన తన రాజ్యమును తండ్రి కప్పగించును (1కొరింథీ 15:24). "వ్యభిచారియైనను అపవిత్రుడైనను విగ్రహారాధకుడైయున్న, లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడు" (ఎఫెసీ 5:5. 1 కొరింథీ 6:9-11). పరలోకములో ఈ రాజ్యపౌరులు నూతన శరీరములు గలవారై వ్యాధిబాధలు, వృద్ధాప్యము లేనివారై యుందురు (1 కొరింథీ 15:50-52). అనుభవించుటకు నిత్యజీవము వారిదగును (2 పేతురు 1:11). వారు తమ సృష్టికర్తయు విమోచకుడైన వాని ముఖదర్శనము చేయుచు యుందురు గనుక అది వర్ణింపశక్యముగాని నిత్యజీవము (ప్రకట 22:1-5).

నీవు నీటి మూలముగాను, ఆత్మమూలము గాను జన్మించావా? నీవు నమ్మకమైన పౌరునివలె రాజ్యము కొరకు జీవిస్తు రాజును సేవించు చున్నావా? నమ్మకముగా యున్నవారే నిత్యజీవ కిరీటాన్ని అందుకొంటారు! (ప్రక 2:10).

– జాన్ వాడీ

# నెబుకద్నేజరు కల

# (Nebuchadnezzar's Dream

**- Royce Frederick**

రాజైన రెండవ నెబుకద్నేజరు తన తండ్రితో పాటు క్రీ.పూ. 607 నుండి క్రీ.పూ 605 వరకు బబులోను సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. తండ్రి మరణానంతరం క్రీ.పూ॥ 605 నుండి క్రీ.పూ 562 వరకు స్వతంత్ర్యంగా రాజ్యమేలాడు. క్రీ.పూ 597లోను క్రీ.పూ 586లోను యోరుషలేము పై దండెత్తి యెరూషలేము పట్టణాన్ని దేవాలయాన్ని ధ్వంసం చేశాడు. అందుండిన అందచందములు గలవారిని జ్ఞానవంతులైన వారిని బబులోనుకు చెరగా కొనిపోయాడు. అట్లు చెరగొనిపోబడిన వారిలో దానియేలు ఒకడు. కొంత శిక్షణనిచ్చాక దానియేలును రాజైన నెబుకద్నేజరు అతని ఆస్థానములో జ్ఞానిగా నియమించాడు.

క్రీ.పూ 603లో నెబుకద్నేజరు ఒక విచిత్ర కలగన్నాడు. ఆ వివరం దానియేలు గ్రంథము 2వ అధ్యాయంలో పొందుపరచబడింది. నెబుకద్నేజరు తన కల ఏమిటో ఎవరితో చెప్పకుండా రాజ్యములోని జ్ఞానులందరిని పిలిపించి తాను కన్న కల ఏమిటో దాని భావమేమిటో చెప్పమని ఆజ్ఞాపించాడు. అది చెప్పలేకపోయిన జ్ఞానుల్ని సంహరింప మొదలుపెట్టాడు. అప్పుడు దానియేలును అతని ముగ్గురు స్నేహితులును దేవుడైన యెహోవాకు మొరపెట్టగా దేవుడు వారి ప్రార్థన విని ఆ కలను దాని భావాన్ని దానియేలుకు ప్రత్యక్షపరిచారు.

**కల :**

''రాజా, తాము చూచుచుండగా బ్రహ్మాండమగు ఒక ప్రతిమ కనబడెను గదా, ఈ గొప్ప ప్రతిమ మహాప్రకాశమును, భయంకరమునైన రూపమును గలదై తమరి యెదుట నిలిచెను. ఆ ప్రతిమ యొక్క శిరస్సు మేలిమి బంగారుమయమైనదియు, దాని రొమ్మును, భుజములును వెండివియు, దాని ఉదరమును తొడలును ఇత్తడివియు, ఒక భాగము మట్టిదియునై యుండెను. మరి చేతి సహాయము లేక తీయబడిన ఒకరాయి, ఇనుమును మట్టియు కలిసిన ఆ ప్రతిమ యొక్క పాదములు మీదపడి దాని పాదములను తుత్తునీయలుగా విరుగ గొట్టినట్టు తమకు కనబడెను. అంతట ఇనుమును మట్టియు ఇత్తడియు, వెండియు, బంగారమును ఏకముగా దంచబడి కళ్ళెములోని చెత్తవలె కాగా వాటికి స్థలము ఎచ్చటను దొరకకుండ గాలి వాటిని కొట్టుకొని పోయెను; ప్రతిమను విరుగగొట్టిన ఆరాయి సర్వభూతముల మంత మహాపర్వతమాయెను" (దాన 2:31-35).

**భావము :**

ఆ ప్రతిమ మానవ స్థాపితమైన నాలుగు రాజ్యములకు సాదృశ్యము. ''ఆ రాజులకాలములో (నాలుగవ రాజ్య ఏలుబడిలో) పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి కాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నింటిని పగులగొట్టి నిర్మూలము

చేయును గాని అది యుగ యుగముల వరకు నిలుచును" (దాని 2:44).

**దాని నెరవేర్పు :**

మొదటిది నెబుకద్నేజరు రాజ్యము. నెబుకద్నేజరు బంగారు శిరస్సు (దాని 2:38). రెండవది మాదీయుల పారసీకుల రాజ్యము (దాని 5:28; 6:8). రెండు వందల సంవత్సరాలకు ముందే దానియేలు మూడవ రాజ్యాన్ని గూర్చి ప్రవచించాడు. మూడవది గ్రీకు రాజ్యము (దాని 8:21). నాలుగవ రాజ్యాన్ని గూర్చి చరిత్ర మనకు చాటి చేప్తోంది. అది రోమా సామ్రాజ్యము. ఆ నాలుగవ రాజ్యమైన రోమా సామ్రాజ్యపు కాలమందే యేసును మరి ఇతరులును దేవుని రాజ్యమును గూర్చి "ప్రబోధించారు. పరలోక రాజ్యము సమీపించి యున్నది" (మత్తయి 3:2; 4:17; 10:5). మరియు "అయన - ఇక్కడ నిలిచి యున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచు వరకు మరణము రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను" (మార్కు 9:1).

అపోస్తలుల కార్యగ్రంథము 2వ అధ్యాయములో సూచించబడినట్లుగా ఆ రాజ్యము క్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకొస్తునాడు మహాశక్తితో ప్రారంభమైంది. ఆనాడు దాదాపు 3000 మంది క్రీస్తు సువార్తకు లోబడిరి. ఆ రాజ్యము క్రీ.శ 33వ సంవత్సరంలో ప్రారంభమైంది. ఆ తరువాత దైవచిత్తాన్ని బయలుపర్చుచూ పౌలు క్రైస్తవుల నుద్దేశించి ఈలాగు సెలవిచ్చాడు. "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను" (కొలస్స 1:13).

| కల | భావము | నెరవేర్పు |
|---|---|---|
| శిరస్సు - బంగారం | మొదటి రాజ్యము<br>(దానియేలు 2:38) | బబులోను రాజ్యం<br>క్రీ.పూ. 625-539 |
| రొమ్మును భుజములు<br>వెండి | రెండవ రాజ్యము<br>(దానియోలు 2:39) | మాదీయ, పారసీక రాజ్యం<br>క్రీ.పూ. 539-331 |
| ఉదరము - తొడలు<br>ఇత్తడి | మూడవ రాజ్యము<br>(దానియేలు 2:39) | గ్రీకు రాజ్యము<br>క్రీ.పూ. 331 - 168 |
| కాళ్ళు, పాదముల<br>ఇత్తడి, మట్టి | నాలుగవ రాజ్యము<br>(దానియేలు 2:40) | రోమా సామ్రాజ్యం<br>క్రీ.పూ. 133 -క్రీ॥శ 476 |
| ప్రతిమను విరుగ<br>గొట్టిన రాయి | యుగముగములు<br>నిలుచు రాజ్యం<br>(దానెయేలు 2:44) | క్రీస్తు రాజ్యము - అదే<br>ఆయన సంఘము<br>క్రీ.శ. 33 నుండి అంతము వరకు |

అనగా దేవుని రాజ్యము వచ్చినట్లు వారందరు అందులో పాలివారైనట్లు ఈ వాక్యము మనకు తెల్పుచున్నది. ఇదే దానియేలు 600 సంవత్సరాల ముందే ప్రవచించిన యుగయుగములు నిలుచు దేవుని రాజ్యము. ఇప్పుడు యేసు రాజుగా ఆ రాజ్యమును అనగా సంఘమును ఏలుచున్నారు. (1 కొరింథీ 15:24,25; కొలస్స 1:18; మత్తయి 16:18,



19; అపొకార్యములు 2:30,33,36). యేసు క్రీస్తు ఈనాడు రాజులకు రాజుగాను ప్రభులకు ప్రభువునై యున్నారు (ప్రకటన 17:14).

క్రీస్తు సువార్తకు విధేయులైతే దేవుని రాజ్యములో మీరు శాశ్వతమైన పౌరులు కాగలరు. (యోహాను 3:3-5; మార్కు 16:16 అ. కార్యముల 2:38; 8:35-39; గలతీ 8:26,27). "మన పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోబరచు కొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" (ఫీలిప్పీ 3:20,21). యేసు తన రాజ్యమును దేవునికి అప్పగించును. ఆయన రాజ్యము అంతము లేనిదై యుండును (లూకా 1:33; 1 కొరింథీ 15:24; ప్రకటన 11:15).

**-రోయస్ ఫ్రెడరిక్**

# క్రీస్తు సంఘము : నిత్యరాజ్యము


## (The Lord's Church : The Eternal Kingdom)

**- Leonard Dunn**

పరలోక రాజ్యము, దేవుని రాజ్యమైయున్న క్రీస్త సంఘమును గూర్చి నేడు అనేక అపోహలున్నాయి. క్రీస్తు యొక్క రెండవరాకడకు ముందు భూమి మీద నున్న సంఘము పరలోక రాజ్యమైయున్నదని కొందరు బోధిస్తారు. క్రీస్తు మరల వచ్చినప్పుడు ఆయన పిలుచుకొను పరిశుద్ధులు పరలోక రాజ్యమని కొందరు బోధిస్తారు. 'సంఘము, అనుపదాన్ని కొందరు తాము కూడుకొనుభవనాన్ని గూర్చి చెబుతారు. మరికొందరు తమ డినామినేషన్‌నే సంఘమని పిలుస్తారు. ఉదా: పెంతె కొస్తు సంఘము, బాప్టిస్టు సంఘము మొదలైనవి. ఈ అంశముపై పరిశుద్ధ గ్రంథము ఏమి చెప్పుచున్నదో జాగ్రత్తగా పరిశీలించుము. (1 థెస్స 5:21).

క్రైస్తవులమైన మనము, క్రొత్త నిబంధన సంఘము, రాజ్యము ఒక్కటేయని నమ్ముదుము. అది క్రీస్తు యొక్కయు అపొస్తలుల యొక్కయు పరిచర్యవలన ఆరంభించబడి నిత్యము కొనసాగింపబడునని నమ్ముదుము.

యెషయా 55:9 ఇట్లు చెప్పుచున్నది : "ఆకాశములు భూమికి పైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గముల కంటే నా మార్గములు మీ తలంపుల కంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి.'' దేవుడు మానవుని సృజించారు. మానవ మేధస్సు యొక్క సామర్థ్యాన్ని ఆయన యెరిగి యున్నారు. అందువలన ఆయన పరిశుద్ధాత్మావేశము గల మనుష్యులచే మనుష్యుల భాషలో గ్రంథమును లిఖించి యిచ్చారు. దాని వలన మానవులందరు దేవుని వాక్యాన్ని దేవుని చిత్తాన్ని తెలిసికోగలరు. మానవుడు అర్థము చేసికోలేని రక్షణ సంకల్పము కొరకు దేవుడు గందరగోళమునకు కర్తకాదని



బైబిలు బోధించుచున్నది (1కొరింథీ 14:33). అయితే నేడింత గందరగోళం ఎందుకు వున్నది? ఒక మనుష్యుడు తన స్వకీయ ఆలోచనలను, సిద్ధాంతాలను బోధించుట ఆరంభించితే ఒక అబద్ధ బోధ ఆరంభమౌతాది. క్రీస్తు సంఘ ఆరంభ దినాలనుండీ అబద్ధ బోధకులున్నారు.

వెయ్యేండ్లపాలన యనునది ఈ లోక వ్యాప్తమైన అబద్ధ బోధనలలో ఒకటి. అది రెండవ శతాబ్ధపు ఆరంభములోనే తలెత్తెను. మృతుల పునరుత్థానమునకు తరువాత భూమిపై రాజ్యము స్థాపిపంచబడునని ఆబోధ యొక్క సారాంశము. ఆదిమ సంఘ చరిత్రకారులగు యూసిబియస్, డయోనిసియస్ అనువారును, తదితరులును సెరింతస్ అనువాడు ఈ అబద్ధబోధకు కర్తయని వ్రాసారు. అతడు దుష్టుడును దుర్మార్గుడు, భక్తుడైన యోహానుతో తిరిగిన యువక చరిత్రకారుడు. పోలికార్పు కూడ సెరింతస్ అనువాడు సత్యవిరోధియని చెప్పాడు. నిజానికి నేడు ఈ వెయ్యేండ్ల పాలనయను అబద్ధ సిద్ధాంతాన్ని నమ్మేవారు చెడ్డవారు కాదు. వారు మనమిత్రులు, బంధువులు కూడ. అయితే వారు నమ్మిన ప్రజలు వారికి చాలకాలమునుండి దీనిని బోధించారు. దీనినే సత్యమని వారు అంగీకరించారు. అయితే బెరెయలోని వారివలె మనము వినుచున్న సంగతులు "ఆలాగున్నవో లేదోయని ప్రతిదినము లేఖనములను పరిశోధించాలి" (అపో.కా. 17:10-11).

రాబోవు రాజ్యమును గూర్చి క్రొత్త నిబంధన బోధకులు పలుమార్లు బోధించిరి. బాప్తిస్మమిచ్చు యోహాను వచ్చి "పరలోకరాజ్యము సమీపించి యున్నదియని బోధించాడు (మత్తయ 3:1). "పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి''యని యేసు తన శిష్యులకాజ్ఞాపించారు (మత్త 10:7). మత్తయి 16:18-19లో సంఘము, రాజ్యము అనుపదములు ఒకే దానిని సూచించుట కుపయోగింపబడెను.

రాబోవు రాజ్యము లేక సంఘమును గూర్చి ప్రవక్తలు యేమి వ్రాసారో ఇప్పుడు గమనించుదాం. సంఘమును వర్ణించుటకుగాను ''పర్వతము'' అనుపదము తరుచు పాతనిబంధనలో వినియోగింపబడినదని గుర్తించుకొనుము. ''అంత్యదినములలో పర్వతములపైన యెహోవా మందిరపర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా యెత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆకాలమున సీయోనులో నుండి ధర్మ శాస్త్రము యెరూషలేమునుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదమురండి, ఆయన తనమార్గములవిషయమై మనకుబోధించును. మనము ఆయనత్రోవలలో నడుతుము అని చెప్పుకొందురు" (యెషయా 2:2-3). "దేవుని మందిరమే జీవముగల దేవుని సంఘమని" 1తిమో 3:15లో పౌలు తెలియజేసాడు. మరల ప్రవక్తయైన దానియేలు ఇట్లు చెప్పాడు. "ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దాని కెన్నటికిని నాశనము కలుగదు, ఆ రాజ్యము దాని పొందిన వారికిగాక మరెవరికిని చెందదు; అదిముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి

నిర్మూలము చేయునుగాని అది యుగముల వరకు నిలుచును" (దానియేలు 2:44). ఇక్కడ చెప్పబడిన రాజులకాలము రోమా సామ్రాజ్యకాలము. క్రీస్తు సంఘము లేక రాజ్యము స్థాపించబడిన కాలములో వారు ఏలుబడి చేసిరి.

హెబ్రీ పత్రిక లేఖకుడు దానియేలు ప్రవచన నెరవేర్చును గూర్చి చెబుతు, తానును, తన సహోదరులును ఆ రాజ్యములో యున్నారని తెలియజేసాడు. "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమునుపొంది దైవకృప కలిగియుందము. ఆకృప కలిగి వినయభయ భక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము. ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:29). అపొ.పౌలు కొలస్స 1:13-14లో ఇట్లు వ్రాసాడు: "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్యనివాసులనుగా చేసెను ఆకుమారుని యందు మనకు విమోచనము, అనగా పాప క్షమాపణ కలుగుచున్నది". "ఒకడు తన ఊహను బట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదుగాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" యని పేతురు చెప్పాడు (2పేతురు 1:21).

మత్తయి 16:19లో యేసు పేతురుతో, "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు నీకిచ్చెదను. నీవు భూలోకమందు దేని బంధించెదవో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును" అని చెప్పెను. సంఘములో యున్నవారే రాజ్యములో యున్నవారని ఈ మాటవలన యేసు తెలియజేసారు. పేతురుకు యేసు రాజ్యపు తాళపుచెవులు ఇస్తానని బహువచనాన్ని వినియోగించుట గమనించుము. ఏదైనా బంధింపబడిన దానిని విప్పుటకు సూచనగా 'తాళపు చెవులు' బైబిలులో వినియోగింపబడెను.

ఇప్పుడు అపొ.కార్యములు రెండవ అధ్యాయమునకు వెళ్లుదము. అక్కడ సంఘము లేక రాజ్యము యొక్క ఆరంభాన్ని కనుగొంటాము. క్రైస్తవులందరికీయిది ప్రాముఖ్యమైన అధ్యాయము. అందులో యెషయా, దానియేలుల ప్రవచనముల నెరవేర్పు మనకు కనబడ్తాది. వారిద్దరు ప్రవచించిన కాలములోనే, స్థలములోనే ఆ నెరవేర్పు సంభవించెను. 36-38 వచనాలలో, "మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని (పేతురు) చెప్పెను. వారు యీ మాటవిని హృదయములో నొచ్చుకొని, సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడిగిరి. అందుకు పేతురు మీరు మారు మనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురు" అని చెప్పెను

(అపో. 2:36-38). "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి" (41వ).

ఇక్కడ పేతురు తన మొదటి తాళపుచెవిని వినియోగించాడు. మరల 2పేతురు 1:5-11లో అతడిట్లు చెప్పాడు: " ఆహేతువు చేతనుమీ మట్టుకు మీరు పూర్ణ జాగ్రత్తగలవారై మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి, అవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి గ్రుడ్డివాడును, దూరదృష్టిలేనివాడునగును. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయు వారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును. పేతురు మొదటి తాళపుచెవిని వినియోగించి రక్షింపబడుట కేమిచేయాలో తెలియజేసాడు. రెండవ తాళపు చెవిని వినియోగించి రక్షింపబడి యెట్లుకొనసాగాలో తెలియజేసాడు.

చివరిగా పేతురు ఇట్లు ముగించు చున్నాడు: "ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొని యున్నారు గనుక మీరు నీతివిరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిర మనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి. మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును, జ్ఞానమందును అభివృద్ధి పొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంతదినము వరకును మహిమ కలుగును గాక, ఆమేన్ (2పేతురు 3:17-18).

– లియొనార్డ్‌డన్




# ఆదిమ సంఘములో అద్భుతవరములు
# (Miraculous Gifts in the Early Church)

**- Roger Dickson**

క్రొత్తనిబంధన వ్రాయబడుచుయుండగా ఆదిమ సంఘము యొక్క చరిత్ర క్రొత్త నిబంధనలోనే మనకు కన్పడును. గనుక సంఘములు లేఖనముల వలన గాక పరిశుద్ధాత్ముని అద్భుత ప్రేరణచే నడిపింపబడు సందర్భమును బట్టి మనం క్రొత్త నిబంధనను గ్రహించుకోవాలి.

## అద్భుత వరముల ఆవశ్యకత

లిఖితపూర్వక మార్గదర్శి (క్రొత్తనిబంధన) లేనందున ఆదిమసంఘము పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును నేరుగా పొందినవారి చేతులలో యుండెను. వారు ఆయాత్మనడిపింపు చొప్పున మాటలాడిరి, పనిచేసిరి. అట్టిది అవుసరమని



క్రొత్త నిబంధనను చదువుచున్నప్పుడు ఆదిమ క్రైస్తవులు పరిశుద్ధాత్మ యొక్క అద్భుతవరములను బట్టినడిపించబడిరని గమనించాలి. మొదటి శతాబ్ధపు సంఘములకు, క్రైస్తవులకు వర్తించిన సంగతులను నేటి సంఘాలకు క్రైస్తవులకు వర్తింపజేయుటలో కొందరు గొప్పపొరబాటు చేయుచున్నారు. సత్యవాక్యమును సరిగా విభజింపలేకపోవుచున్నారు.

పౌలు కూడ వివరించాడు : "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లును, క్రీస్తుశరీరము క్షేమాభివృద్ధిజెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులు గాను నియమించెను. అందువలన మన మికమీదట

పసిపిల్లలమై యుండి మనుష్యుల మాయోపాయములచేత వంచన తోను, తప్పుమార్గములకులాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొని పోవునట్లు కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలలచేత ఎగురగొట్టబడిన వారమైనట్లుండక యుందము" (ఎఫెసీ 4:13,14)

ఈ అద్భుతవరములు "పూర్ణమైనది వచ్చేవరకు"యుండును (I కొరింథీ 13:10). అయితే స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణనియమమే ఈపూర్ణమైనది (యాకోబు 1:25). పరిశాద్ధాత్మావేశమువలన పరిశుద్ధులకు విశ్వాసము ఒక్కమారే అప్పగింపబడెను (యూదా :3). ఆయన దైవశక్తి జీవమునకు, భక్తికి కావలసిన వాటినన్నిటిని మనకు దయచేసెను (2పేతురు 1:3). దైవ జనుడుసన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు క్రొత్త నిబంధన సంపూర్తిగ రికార్డు చేయబడెను (2తిమో 3:17).

మొదటి శతాబ్ధములో క్రొత్త నిబంధన లిఖించబడుచు యుండగా పరిశుద్ధాత్ముడు ఆయావరములద్వారా పనిచేసెను. క్రొత్త నిబంధన సంపూర్తికాగానే ఆవరములు నిలిచిపోయెను. అందువలననే "ప్రవచనములైనను నిరర్థకమగును, భాషలైనను నిలిచిపోవును. జ్ఞానమైనను నిరర్థకమగును" అని అపో. పౌలు చెప్పాడు (I కొరింథీ 13:8-10). అద్భుతవరములు "పూర్ణము కానిది'' అన్నమాట. పరిశుద్ధాత్మావేశ లేఖనములు పూర్ణమైనవి. క్రైస్తవుని సమస్త సత్కార్యములు చేయుటకు లేఖనములలో శక్తి యున్నది. అది పరిశుద్ధులకు ఒక్కసారే (పదే పదేకాదు) అప్పగింపబడెను. అందువలన అద్భుతవరముల స్థానములో మనకు లిఖిత పూర్వక వాక్యము అనుగ్రహించబడెను.

## అద్భుత వరములు

I కొరింథీ 12:8-10లో పరిశుద్ధాత్ముడు అద్భుతముగా 9రీతులుగ పనిచేసినట్లు సాధారణంగా మనకగుపడును. ఆయావరముల ద్వారా ఆయన పనిచేసిన విధానాన్ని క్రొత్త నిబంధన చదువుట ద్వారానే మనం గ్రహించుకోగలము. ఆయా అద్భుత వరములు దిగువరీతిగా I కొరింథీ 12వ అధ్యాయములో వర్ణించబడినవి.

**బుద్ధివాక్యము :** యిది పరిశుద్ధాత్మావేశము ద్వారాకలుగు జ్ఞానము. పౌలు ఇట్లు చెప్పాడు : "పరిపూర్ణులైన వారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము. అది ఈ లోకజ్ఞానము కాదు. దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించుచున్నాము. ఈ జ్ఞానముమరుగై యుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను" (I కొరింథీ 2:6-7). మానవుని రక్షణార్థము దేవుని జ్ఞానమును గూర్చి యిది చెప్పుచున్నను, సంఘములు నడిపింపుకొరకీయబడిన ప్రత్యేక జ్ఞానము కూడ దీనిలోయున్నది. యిది నరులనుండిగాక దేవుని నుండి కలుగుజ్ఞానము (యాకోబు 1:7).

**జ్ఞాన వాక్యము :** సంఘములు స్థాపించి వాటిని దేవుని చిత్త ప్రకారము నడిపించగల సామర్థ్యమును గూర్చి బహుశ యిది ఇయ్యబడెను. దేవుని చిత్త ప్రకారము సంఘములు నడిపించబడాలి. "అందుచేత ఈ సంగతి వినిన నాటినుండి మేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక, మీరు సంపూర్ణ జ్ఞానమును ఆత్మసంబంధమైన

వివేకము గల వారును, ఆయన చిత్తమును పూర్ణముగ గ్రహించిన వారునై.... ఆయనకు తగినట్టుగా నడుచుకొనవలెనని" అపొ. పౌలు కొలస్సయులకు వ్రాసాడు (కొలస్స 1:9-10).

**ఆత్మవలన విశ్వాసము :** ఆదిలో సంఘము స్థాపించబడుచుండగా కలుగు శోధనలనుండి సంఘమును నడిపించుటకవసరమైన విశ్వాసమును గూర్చి చెప్పబడినది. మరియు అసాధారణమైన అద్భుతములు జరిగించుటకు అవసరమైయున్న అసాధారణమైన విశ్వాసము యిది (I కొరింథీ 13:2; మత్తయి 17:20).

**స్వస్థపరచువరము :** యిది అద్భుత రీతిగా రోగములను స్వస్థపరచే శక్తి. (అపొ.కా. 5:15,16; 19:11,12; 28:8-9).

**అద్భుత కార్యములు చేయుశక్తి :** స్వస్థపరచేవరము మాత్రమే గాక ప్రత్యేక అద్భుతములు చేయు శక్తిని గూర్చి చెప్పబడినది. అపొ.కా. 5:1-11. 9:36-42; 20:7-10; I తిమో 1:20 మొదలైనవి.

**ప్రవచనవరము :** అద్భుత వరములన్నిటి కంటే యిది ప్రాముఖ్యవరము. యిది సంఘ క్షేమాభివృద్ధి కొరకును, ప్రపంచసువార్త వ్యాప్తి కొరకును వివిధములుగా ఇయ్యబడిన వరము. సంఘములకు వ్రాస్తు పౌలు "ఆత్మసంబంధమైన వరములను ఆసక్తితో అపేక్షించుడి; విశేషముగా మీరు ప్రవచన వరమును అపేక్షించుడి" యని వ్రాసాడు (I కొరింథీ 14:1). "ఏలయనగా క్షేమాభివృద్ధియు, హెచ్చరికయు ఆదరణయు కలుగునట్లు ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు" (I కొరింథీ 14:3). ఆత్మావేశమువలన మాటలాడు వరముయిది. అంటే మాటలాడేవాడు పరిశుద్ధాత్మ నడిపింపుచొప్పున మాటలాడును. అద్భుత రీతిగా మాటలాడుట నాలుగు రీతులుగ సంభవించును.

**1. భోధించుట :** అగుబు అనునతడొక క్రొత్త నిబంధన ప్రవక్త (అపొ.కా. 21:10). అతడు పరిశుద్ధాత్మావేశము వలన బోధించెను. అయితే భవిష్యత్తులో యేమి జరుగునో కూడ అతడు ప్రవచించెను. యూదాయు, సీలయు కూడ ప్రవక్తలైయుండి వారు సహోదరులను ఆదరించి స్థిరపరచిరి (అపొ.కా. 15:32). క్రొత్త నిబంధనలో మనకు కన్పడు సువార్తికులందరు ఆత్మావేశ ప్రవక్తలే. సువార్తికులు సంఘములు నాటుచుండగా ప్రవక్తలు సంఘములను బలపరచిరి. అట్టి వారిని నేడు మనం స్థానిక సువార్తికుల మనుచున్నాము. నేటి మన స్థానిక 'ప్రవక్తలు' పరిశుద్ధాత్మావేశము వలన మాటలాడరుగాని ఆత్మావేశలేఖనములు బోధింతురు.

**2. ఉపదేశించుట :** సువార్తికుడైన ఫిలిప్పుకు కన్యకలుగా యున్న నలుగురు కుమార్తెలు ప్రవక్తలు (అపొ.కా. 21:9). వారు బహిరంగ ఉపదేశకులుకాదు ఏలయనగా సంఘములో స్త్రీలు మౌనముగా యుండాలి (I కొరింథీ 14:34). వృద్ధ స్త్రీలు యౌవన స్త్రీలకు మంచి ఉపదేశముచేయువారై యుండాలని పౌలు హెచ్చరించాడు. (తీతు 2:3-5). క్రొత్త నిబంధనకాలములో యున్న సంఘములో పరిశుద్ధాత్మావేశము వలన బైబిలు క్లాసులలో ఉపదేశించిన వారుండిరి. నశించిన వారికి వారు ఆత్మావేశము వలన బోధించిరి.

**3. ప్రార్థన :** దేవుని చిత్త ప్రకారము ఎట్లు అభ్యర్థించాలో తెలియజేయడానికి క్రొత్త నిబంధన లేని రోజుల్లో (I యోహాను 5:14). దేవతార్చన చేయువారిలో నుండి మార్పు

జెందినవారు దేవుని ఎట్లు అడగాలో, యేమి అడగాలో తెలియజేయునట్లు వారికి నడిపింపు అవసరము. యేసు యొక్క ఆదిమ శిష్యులు భక్తిగల యూదులు. అయినను ప్రార్థన నేర్పుమని వారు ఆయనను అడిగారు (లూకా 11:1). పరిశుద్ధాత్ముడు వచ్చినప్పుడు క్రొత్తగా క్రైస్తవులైన వారెట్లు ప్రార్థించాలో నేర్పే బాధ్యత ఆయనదే. ఆత్మనడిపింపు చొప్పున వారి ప్రార్థనలుండేవి (ఎఫెసీ 6:18; యూదా : 12 చదువుము). ఆదిమ క్రైస్తవులు భాషతో కూడ ప్రార్థన చేసేవారు (I కొరింథీ 14:14). ఆత్మనడిపింపుచొప్పున చేసే ప్రార్థన ఆత్మతో చేసే ప్రార్థన (I కొరింథీ 14:15).

**ఆత్మల వివేచన :** మేము క్రీస్తుచేపంపబడిన వారము, అపొస్తులులమని చెప్పుకొనే వారి ఆత్మలను పరీక్షించు వరము యిది. అందుకే "ప్రియులారా అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో, కావో పరిక్షించుడి"యని యోహాను హెచ్చరించాడు (I యోహాను 4:1). లిఖిత పూర్వక లేఖనములు లేనందున ఆయన ప్రవక్తలు చెప్పేది సత్యమోకాదో ఈ యాత్మల వివేచన వరమును బట్టి నిర్ధారించబడేది. ఎఫెసులోయున్న క్రీస్తు సంఘము "అపొస్తలులు కాకయే తాము అపొస్తులులమని చెప్పుకొనువారిని పరీక్షించివారు అబద్ధికులని కనుగొనిరి'' (ప్రక 2:2). అటువంటి వంచకులనేకులు ఆదిమ సంఘములలోనికి బయలు వెళ్లయున్నారు (2యోహాను :7). ఆదిమ విశ్వాసులను ఈ వంచకుల యొద్ద నుండి రక్షించు నిమిత్తము, ఈ యాత్మల వివేచన వరము ఇయ్యబడెను. మనకైతే ఇప్పుడు క్రొత్త నిబంధన ఇయ్యబడి యున్నది.

**నానాభాషల వరము :** మాటలాడువాడు తాను ఇంతకు ముందునేర్చుకొనని భాషలో మాటలాడువరం యిది. పరిశుద్ధాత్మద్వారా అవ్యభాషలలో అద్భుతరీతిగా మాటలాడు వరం అవిశ్వాసులకు సూచనగా ఇయ్యబడెను (1కొరింథీ 14:22). అన్య భాషలలో మాటలాడు వరమువలన నాడున్నలోకమంతా త్వరగా సువార్త వెదజల్లబడుటకు దోహదపడినది. ఆయాదేశముల భాషలు నేర్చుకో కుండా ఈ వరమువలన సువార్తికులు వాక్యమునందించగల్గిరి.

**భాషల అర్థము చెప్పుశక్తి :** తాను యిదివరలో నేర్చుకొనలేని భాషకు అర్థము చెప్పు వరము యిది. అన్యభాషలలో మాటలాడువాడు బహాశదానికి అర్థము చెప్పే శక్తి లేనివాడు. అందుకే "భాషతో మాటలాడువాడు అర్థము చెప్పు శక్తి కలుగుటకై ప్రార్థనచేయవలెనని" పౌలు చెప్పాడు (I కొరింథీ 14:13). ఎవరైనా అన్య ప్రాంతమునుండి వచ్చి బోధించుచున్నప్పుడు వారి ఉపదేశమును తమ భాషలోనికి తర్జుమాచేయు శక్తిగలవారి వలన స్థానిక సంఘములకు సహాయములభించేది.

ఆదిమ సంఘములు ఆత్మయొక్క అద్భుత వరముల వలన నడిపింపబడినవి. ఆదిమ సంఘము దేవుని ఆత్మతో ఆరాధించిరి (ఫిలిప్పీ 3:3). ప్రార్థన, పాటలు, ఉపదేశము మొదలైనవన్నీ ఆత్మతో చేసిరి. క్రొత్త నిబంధన లిఖించబడిన తరువాత ఇవన్నీ సత్యవాక్యమును బట్టి జరిగించాలి. అద్భుతవరములు సమాప్తియైనవి.

**-రోజర్ డిక్సన్.**

# అన్య భాషల ప్రయోజనము
# (The Purpose of Tongues)

- Roger Dickson

మొదటి శతాబ్ధపు సంఘమునకు దేవుడు విదేశీ భాషలను మాట్లాడే పరిశుద్ధాత్మ వరాన్ని అనుగ్రహించారు. ఆ భాష వారు యిదివరలో నేర్చుకొన్నట్టిది కాదు. వేరేభాష గనుక అన్య భాషయని చెప్పబడినది. గాని ఆ భాషను ఎరిగిన వారున్నట్లుయితే వారికది అర్థమైనభాష. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిన అపొస్తలులందరు అన్య భాషలతో మాట్లాడసాగిరి. గాని జనసముహములోయున్న "ప్రతి మనుష్యుడు తన స్వభాషతో వారు మాటలాడుటవిని కలవరపడిరి." ఇదిగో మాటలాడు చున్నవీరందరు గలిలయులు కారా? మనలో ప్రతివాడు తాను పుట్టిన దేశపు భాషతో వీరు మాటలాడుట మనము వినుచున్నామే,... వీరు మన భాషలతో దేవుని గొప్ప కార్యములు వివరించుట వినుచున్నామని చెప్పుకొనిరి" (అపో.కా. 2:5-12).

మొదటి శతాబ్ధపు సంఘమునకను గ్రహింపబడిన అన్యభాషల వరమునకు మూడు ప్రయోజనములు కలవు. ఆ ప్రయోజనములు నెరవేరగానే, అద్భుతరీతిగా అన్య భాషలలో మాటలాడే వరము నిలిచిపోయెను.

**అన్యభాషలు ఒక సూచక క్రియ :** విదేశీ (అన్య) భాషలతో మాటలాడుట పరిశాద్ధాత్ముడు అనుగ్రహించిన అద్భుత వరము. నమ్మిన వారి వలన సూచక క్రియలు కనబడునని యేసు తన అపొస్తలులకు వాగ్దానము చేసారు (మార్కు 16:17). ఆదిమశిష్యులు "బయలుదేరి వాక్యమంతటా ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడైయుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను" (మార్కు 16:20). "దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియలచేతను, మహ త్కార్యములచేతను, నానావిధములైన అద్భుతముల చేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహంచుట చేతను వారితో కూడ సాక్ష్యమిచ్చు చుండగా వినినవారిచేత (వాక్యము) మనకు దృఢపరచబడెను" (హెబ్రీ 2:4).

క్రైస్తవ్యము దేవుని వలన కలిగినదని యితరులు నమ్ముటకు అన్యభాషలు మొదలైన యితర అద్భుత వరములు సూచనగా ఇయ్యబడెను. ఒకడు యిది వరలో ఎన్నడు నేర్చుకొనని వేరే భాషలో మాట్లాడునప్పుడది అవిశ్వాసులకు ఒక సూచనగా యుండాలని దేవుడు కోరెను. "కాబట్టి భాషలు విశ్వాసులకు కాదు, అవిశ్వాసులకే సూచకమైయున్నది" (I కొరింథీ 14:4). ఒకడు వేరే భాషతో మాట్లాడు చుండగా దాని భావార్థము (అనువాదము) చెప్పువాడు లేని యెడల, భాషమాటలాడు వాడే క్షేమాభివృద్ధి నొందును. గాని అర్థము చెప్పువాడున్న యెడల సంఘమంతా

క్షేమాభివృద్ధినొందును. భావార్థము చెప్పువాడు లేనిసందర్భాన్ని గూర్చి I కొరింథీ 14:4 లో చెప్పబడెను. అట్టిసందర్భాల్లో భాషతో మాటలాడు వాడు మౌనముగా యుండాలని పౌలు హెచ్చరించాడు. ఏలయనగా ఒకడు అన్యభాషతో మాటలాడితే తనకే క్షమాభివృద్ధి కలుగ జేసికొనునుగాని, కూడి వచ్చిన వారికతడు ఇబ్బంది కలుగ జేయును. అయితే తర్జుమాదారుడున్నట్లయితే సంఘమంతా ఉపదేశము (క్షేమాభివృద్ధి) పొందును.

**సువార్త వ్యాప్తి కొరకు భాషలుపయోగపడెను:** ఆదిమ క్రీస్తు సంఘాల్లో వివిధ భాషల వారుండుటయేగాక, వారు సర్వలోకానికి వెళ్లి సర్వ జనాంగములకు సువార్త ప్రకటించాలని ఆజ్ఞాపింపబడిరి (మత్త 28:19-20). ఏదైనా కొత్త ప్రాంతపు భాషలో బోధించాలన్నా, ఉపదేశించాలన్నా, ఆ ప్రాంత భాష నేర్చుకొనుటకు 6 నెలలనుండి ఒక సంవత్సరకాలము పట్టును. ఏ ప్రాంతము వెళ్లినా పౌలు అక్కడ ఇంతకాలం వుండి ఆ భాషనేర్చుకొనుటకు వీలుపడిందా? అట్టి సమయం అతడు వెచ్చించగలడా? "నేను మీ యందరికంటె ఎక్కవగా భాషతో మాటలాడుచున్నాను; అందుకు దేవుని స్తుతించుచున్నానని" అతడు వ్రాసాడు (I కొరింథీ 14:18).

పరిశుద్ధాత్మవలన అతడు నేర్చుకొనని అనేక భాషలతో మాటలాడే వరాన్ని పౌలు పొందాడు. అట్టి అద్భుత వరము వలన అతడును, మిగతా సువార్తికులను మొదటి శతాబ్ధములోని ప్రపంచమంతా సువార్త చాటుటకు వీలుపడింది. యేసు వారికాజ్ఞాపించిన దానిని నెరవేర్చు నిమిత్తము వారు సర్వలోకానికి వెళ్ళిరి. ఆకాశము క్రిందనున్న సమస్త సృష్టికి అన్యభాషల వరమువలన వారు సువార్త ప్రకటింపగలిగిరి (కొలస్స 1:23).

**అన్య భాషలు నిలిచిపోయెను:** దేవుని వాక్యమును స్థిరపరచుటకుగాను మొదటి శతాబ్ధములో ఇయ్యబడిన అద్భుత వరములన్నీ, అన్య భాషలతో సహా అన్నియును నిలిచిపోయెనని క్రొత్త నిబంధన బోధించుచున్నది. ఆదిమ క్రైస్తవులను విశ్వాసములో బలపరచుటకును, వాక్యమును స్థిరపరచుటకును విదేశీ భాషలు మాటలాడే అద్భుత వరము వారికనుగ్రహించబడెను (మార్కు 16:17-20; హెబ్రీ 2:3-4; ఎఫెసీ 4:11-16). అపొస్తలులు వలన ఆదిమ శిష్యులవలన ప్రకటింపబడిన వాక్యము పరిశుద్ధాత్మ శక్తివలన స్థిరపరచబడెను (అపొ.కా. 20:30, I కొరింథీ 4:19,20, I థెస్స 1:5). పౌలు ప్రకటించినది, సువార్తికులు, ప్రవక్తలు ప్రకచింటిచినది కూడ అద్భుతముల వలన దృఢపరచబడెను (రోమా 15:18-19), అయితే క్రొత్త నిబంధన గ్రంథము లిఖితపూర్వకముగా ముగించబడినప్పుడు అద్భుతవరములన్నీ నిలిచిపోయాయి.

అద్భుతముల ద్వారా విశ్వాసాన్ని స్థిరపరచవలసిన అవుసరం ఈనాడు యేమీలేదు. మొదటి శతాబ్ధపు అనేక అద్భుతములు అందుకొరకు క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడివున్నాయి. (యోహాను 20:30-31). అద్భుతముల ద్వారా స్థిరపరచబడిన వాక్యము యొక్క రికార్డు (క్రొత్త నిబంధన) నేడు మనకున్నది. యేసు యొక్క అనేక అద్భుతములను యోహాను రికార్డు చేసాడు. అన్నియుగాలలో యున్న జనులందరికీ

విశ్వాసము కలుగజేయుటకు ఆ రికార్డు చాలని అతడు వక్కాణించాడు (యోహాను 20:30-31). అందువలన అన్య భాషల వరము లేకుండా నేడు యేసునందు జనులు విశ్వాసముంచగలరు. తన గ్రంథములో ఏమైతే రికార్డు చేయబడిందో అది మనలను ప్రతిసత్కార్యము చేయుటకు పరిపూర్ణమై యున్నదని దేవుడు చెబుతున్నారు (2 తిమో 3:17).

అద్భుతరీతిగా కలుగు వాక్య బయల్పాటు ఆపుచేయబడునని దేవుడు జెకర్యా ప్రవక్త ద్వారా తెలియజేసారు (జెకర్యా 13:2-5). అదెప్పుడు జరుగునో జెకర్యా చెప్పలేదుగాని ఆగిపోవునని మాత్రం తెలియజేసాడు. I కొరింథీ 13:8-10లో ఈ అద్భుత వరములు నిలిచిపోవును, నిరర్థకములగును, ఆగిపోవునని



పౌలు తెలియజేసాడు. ఎఫెసీ 4లో కూడా అతడట్లు బోధించాడు.

విశ్వాసము సంపూర్తిగా బయలుపరచబడు వరకు అద్భుత వరములుంటాయని పౌలు ఎఫెసీ 4లో చెప్పాడు. "అందుచేత ఆయన ఆరోహణ మైనప్పుడు చెరను చెరగా పట్టుకొని పోయి మనుష్యులకు ఈవులనను గ్రహించెను" అని వ్రాయబడియున్నది. (ఎఫీసీ 4:9). యేసు పరలోకమున కారోహణమైనప్పుడు ఆయన మనుష్యులకు అద్భుత వరములనిచ్చెను. "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధిజెందుటకు'' ఈ వరములు ఇయ్యబడెను (ఎఫెసీ 4:12). "మనమందరము విశ్వాస విషయములోను, జ్ఞాన విషయములోను ఏకత్వముపొంది సంపూర్ణ పురుషులమగు వరకు ఆయన ఈలాగ నియమించెను. (11వ). ఇంకొకమాటలో సంఘముకు విశ్వాసము వాక్యము సంపూర్ణముగా బయల్పడు వరకు ఈ అద్భుత వరములు నియమించబడెను. ఈ విశ్వాసము పరిశుద్ధులకు ఒక్కమారే (Once for all) అప్పగింపబడెనని యూదా వ్రాసాడు (యూదా: 3, రోమా 10:8, కొల 3:7). అందువలన అన్యభాషలతో మాటలాడుటతో సహా, అద్భుత వరములన్నీ ఆగిపోయాయి. దేవుని బయల్పాటు అంతా మొదటి శతాబ్ధములోనే సంపూర్తి ఆయెను. సత్యవాక్యము సంపూర్తిగా క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడెను. గనుక అద్భుతములు ఆగిపో యాయి. భాషలు కూడ నిలిచిపో యాయి.


-రోజర్ డిక్సన్.

# పది ఆజ్ఞలు పాటిస్తే రక్షింపబడుదుమా?

# (Will keeping the Ten Commandments Save us?)

**- John Thiesen**

పది ఆజ్ఞలు పాటిస్తేచాలు రక్షింపబడ్తాము, దేవుడు సంతోషిస్తాడు అనే మాటలు తరుచు వింటూ యుంటాము. దేవుడు మోషే ద్వారా ఈ పదియాజ్ఞలను సీనాయికొండపై ఇశ్రాయేలు జనాంగమునకిచ్చారు. వారు ఐగుప్తు బానిసత్వము నుండి విడుదలపొంది అరణ్యములో యుండగా ఆజ్ఞలువారికి జారీచేయ



బడ్డాయి.సీనాయి కొండపైపది ఆజ్ఞలతో పాటు అనేక ఆజ్ఞలుజారీ చేయబడినను, పదిఆజ్ఞలు పాటించుటే మానవ కోటికి విధియని అనేకులు తలుస్తారు.

**ధర్మ శాస్త్రము శిక్షవిధించెను**

పది ఆజ్ఞలు మనలను రక్షింపనేరవని బైబిలు బోధించుచున్నది. అవి రక్షింపగలిగితే యేసుక్రీస్తు ఈ లోకమునకు రావలసిన అవసరం యేమీలేదు. పది ఆజ్ఞలతో కూడిన ధర్మశాస్త్రము క్రీస్తుకు 1500 సంవత్సరముల పూర్వము ఇయ్యబడెను. గాని విశేషమేమంటే ప్రజలను రక్షించుటకు బదులు అది వారిని శిక్షకు గురిచేసెను. ఏలయనగా అది వారి మంచి చెడుగుల జ్ఞానమును అభివృద్ధిజేసి, దానినుల్లంఘించినప్పుడు వారిని దేవునికి మరింత బాధ్యులనుగా చేసెను. "ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏమనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు. ధర్మ శాస్త్రము వలన పాపమనగా ఎట్టిదోతెలియ బడుచున్నది" (రోమా3:20).

నిజానికి ధర్మశాస్త్రము మంచిదే అయినను, అది ప్రజల మేలుకొరకు నిర్దేశించబడిన దైనను, దానిన తిక్ర మించుట వలన కలుగు పాపపు

అపరాధమును నిర్మూలించు శక్తిదానియందు లేకుండెను. అందరును పాపము చేసినవారే (రోమా 3:23). ప్రజల అపరాధమును నిర్మూలించుటకుగాను బలి అవసరమయ్యెను. దేవుడు వారికి తాత్కాలిక పశుబలి పద్ధతిని యేర్పాటు చేసెను. అది సంస్కారరూపముగా వారి పాపమును నిర్మూలించెను గాని నిజానికి వారికి పాప క్షమాపణను సంపాదించలేక పోయెను. "ఏలయనగా ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము" (హెబ్రీ 10:4). అనేక శతాబ్ధముల తరువాత యేసుక్రీస్తు వచ్చి తన్ను తానే బలిగా అర్పించుకొని పాపములను పరిహరింప గలిగెను. "మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక, తనస్వరక్తముతో ఆయన ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను" (హెబ్రీ 9:12).

పదియాజ్ఞలతోను, ఇంకా అనేకమైన ఆజ్ఞలతోను కూడిన మోషేధర్మశాస్త్రము శాంతి భద్రతలను పరిరక్షించుటకను గ్రహించబడి బాలశిక్షకునిగా పనిచేసెను. క్రీస్తు వచ్చి దానిని తొలగించెను. శతాబ్ధముల యనంతరము క్రీస్తునందలి. విశ్వాసము రాగా, ఇక ఆబాల శిక్షకుని ప్రయోజనము లేకపోయెను (గలతీ 3:19,24,25). ఇప్పుడు క్రీస్తు మనకొక నూతన ధర్మశాస్త్రమునను గ్రహించియున్నారు. అది 'విశ్వాసన్యాయము' అని పిలువబడుచున్నది (రోమా 3:27). ఈ నూతన నియమము క్రీస్తు యొక్క సువార్తయే. అది నమ్ము ప్రతివానిని రక్షించుటకు దేవుని శక్తియైయున్నది (రోమా 1:16). అందువలన మోషేద్వారా ఇయ్యబడిన ఆ పాతధర్మ శాస్త్రము క్రింద నేడు ఎవడును లేడు. దాని యొద్దకు మరల వెళ్లుటకు ప్రయత్నిస్తే క్రీస్తు ద్వారా కలిగిన పాప క్షమాపణను నిరాకరించి తిరిగి శిక్షావిధినే ఎంచుకొని నటులగును.


అట్లయితే ఇప్పుడు విగ్రహారాధన చేయవచ్చు, నరహత్య చేయవచ్చు, వ్యభిచరింప వచ్చు, దొంగిలించవచ్చు, ఆశించవచ్చు అని యర్థమా? పది ఆజ్ఞలు నిర్మూలించబడినందున పై వాటినన్నీ చేయవచ్చా? అట్లుకానేకాదు. మోషే ద్వారా ధర్మశాస్త్రమియ్యబడక ముందు నుండే, ఆదినుండే ఈ నైతిక సూత్రముల నుల్లంఘించుట తప్పే. పది ఆజ్ఞలు ఇయ్యబడక పూర్వమే నరహత్య తప్పు, వ్యభిచరించుట తప్పు, దొంగిలించుట మొ॥నవి తప్పు. ధర్మశాస్త్ర మున్నను, లేకపోయినను ఈ నైతిక సూత్రములు మానవ హృదయములలో ఆది నుండి వ్రాయబడి యుండెను (రోమా 2:14-15). కయీను హేబెలును హత్యగావించి పాపము చేసెను. అప్పటికి పదిఆజ్ఞలు ఇయ్యబడలేదు!

అయితే ఇప్పుడు మనం పది ఆజ్ఞలవలన రక్షింపబడము. మనం చేసిన పాపములనుండి రక్షించుటకుగాను మనకొక రక్షకుడు అవసరం. క్రీస్తు లేకుండా ధర్మశాస్త్రము మనలను రక్షించగలిగిన యెడల, దేవుడు తనకుమారుని సిలువపై బలి ఇయ్యవలసి యుండకపోవును. మన నిరీక్షణను నేడు మనస్వనీతిమీదను, పాప రహిత జీవితం మీదను ఆధారపరచి మనలను మనమే మోసపుచ్చుకొనము. పది ఆజ్ఞలు పాటించుచున్నామని డప్పు కొట్టకోము. గాని మన పాపములు మోసిన యేసు నొద్దకు మనం పరుగిడాలి. ఆయనే మన ఆశ్రయం, ఆయన రక్తము ద్వారానే మనం పవిత్రులం కాగలము. "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని" యేసే చెప్పెను (మార్కు 16:16).

– జాన్‌ధీసన్

# లోకమునకు ఉప్పు
# (The Salt of the Earth)

**- Jim Poland**



"మీరు లోకమునకు ఉప్పుయియున్నారు. ఉప్పు నిస్సారమైతే అది దేనివలన సారము పొందును? అది బయట పారవేయబడి మనుష్యులచేత త్రొక్కబడుటకే గాని మరి దేనికిని పనికిరాదు" (మత్త 5:13; మార్కు 9:49-50; లూకా 14:34,35).

ఉప్పువలన అనేక ప్రయోజనములున్నాయి. మనం ఆరోగ్యవంతులుముగా యుండుటకు, అవయవాలు పనిచేయుటకు ఉప్పు అవసరం. మన ప్రాణానికి ఉప్పు అవసరం. శరీరములోని సోడియం ఎక్కువైనా తక్కువైనా ఆరోగ్యానికి, ప్రాణానికి అపాయం.

ఉప్పు భద్రపరచును. కూరగాయలను, మాంసాహారాన్ని అది శుభ్రపరచును. ఉప్పు రుచిని కలిగించును. అది ఆహారంలో ఒక భాగం గా ఎప్పటనుండో వాడబడుచున్నది. మోషే ధర్మశాస్త్ర ప్రకారము కొన్ని అర్పణలలో ఉప్పు చేర్చబడేది (లేవీ 2:13; యెహెజ్కేలు 43:24). అయినను ఉప్పు భూమి (పర్రభూమి) ఫలహీన మైనది. యుద్ధాల్లో పట్టుబడిన పట్టణములలో

ఉప్పుజల్లేవారు, అవినాశనము గావించబడేవి (న్యాయా 9:45). స్వస్థపరచే గుణాలు అందులో యున్నవి. అందుకొరకై అది వినియోగించబడేది (2 రాజులు2).

నిబంధనకు గురుతుగా కూడ ఉప్పు వాడబడేది. అతిథి మర్యాదలలో భోజనముతోపాటు ఉప్పును రుచిచూచినవారు ఏదో ఒక నిబంధనలో ప్రవేశించిన వారని గుర్తించబడేది. యెహోవా దేవునితో నిత్య నిబంధనలో గురుతుగా ఉప్పు వినియో గించబడెను (సంఖ్యా 18:19 2 దినవ్ర 13:5).

ఒక ఆత్మీగురుతుగా ఉప్పు ఉపయో గించబడెను. అది యేసుయొక్క శిష్యులను, అనుచరులను, ఆయన యొద్ద నేర్చుకొనే వారిని వర్ణించును (మత్త 5:1,13). ఆయన రాజ్య పౌరులు, ఆయన మాటలను వినుచున్నవారు, ధన్యతలను కలిగినవారు, క్రైస్తవులు ఈ లోకమునకు ఉప్పయి యున్నారు (లూకా 14:34).

ఉపయుక్తమైన వాటిని ఆత్మీయ ఉప్పు చేయును. ఈ లోకములో రక్షించు సాధనము అది. ఆరోగ్యానికీ, జీవనానికీ ఉప్పు ఎంత అవసరమో, నమ్మకమైన క్రైస్తవులు ఈ లోకానికి అంత అవసరం. భద్రపరచు ఉప్పు యొక్క లక్షణమువలె వారు ఈ లోకానికి నైతిక, ఆత్మీయకుళ్లు పట్టకుండా కాపాడుదురు. రుచి గల జీవనం కలిగి యుండుటకు వారు సహాయపడుదురు. మహిమగల నిత్యజీవం కొరకు ఆత్మీయ ఉప్పు ఆత్మలను సిద్ధపరచును. క్రైస్తవులతో సహవాసము కలిగియున్న వారందరు మేలుపొందుదురు.

ఈ ఆత్మీయ ఉప్పు ఎట్లుపనిచేయును? దేవుని సత్యము యేమి చేయునో అది నిరూపించును. క్రైస్తవులు క్రీస్తు యొక్క వాక్య ప్రకారము జీవించుటలో అది కనబడును (కొలస్స 3:16,17). మనం బోధించునది వినువారిపై ప్రభావము చూపును (ఎఫెసీ 4:15). సువార్త సత్యమును లోకమంతా వ్యాపింపజేయుటకును, ప్రభువు యొక్క నిబంధన మార్గమును చూపుటకును ఆత్మీయ ఉప్పు ప్రయోజన కారియగును(గలతీ 5: 22,25). శరీరకార్యములనుండి అది శుద్ధి చేయును(గలతీ 5:16).

రక్షణమార్గమును చూపించుట సంఘము యొక్క విధియై యున్నది. ఈ పని ప్రభుత్వానిది, కోర్టులది, సాంఘిక సంస్థలది కాదు. సువార్త ప్రకటించాలనే ఆజ్ఞ మనకు ఇయ్యబడినది (రోమా 1:16). ఉప్పు సారములోకమంతా వ్యాపింపజేయబడాలి.

ఆత్మీయ ఉప్పయిన క్రైస్తవులు తమ సారము పోగొట్టుకొంటే, వారికియ్యబడిన బాధ్యత ఇంకోటి యేదీ నెరవేర్చలేదు. అట్టివారు దేవుని రాజ్య విస్తరణకు పనికిరారు గనుక దేవుడు వారిని బయటపడవేయును. ఆత్మీయముగా పెరుగవపోవడం, సంఘుకార్యక్రమాలకు హాజరుకాకపోవడం వలన క్రైస్తవులు తమ ఉప్పు సారము కోల్పోవుదురు. వారు విశ్వాసములో నిలకడగా యుండక ఈ లోకాశల వలన మళ్లించబడి, తమ బంధువులను మిత్రులను క్రీస్తు కొరకు సంపాదించలేరు. అట్టివారు నిష్ప్రయోజకులు.

**– జిమ్ పోలండ్**

# ప్రతి మనుష్యుడు తెలిసికోవలసిన వాస్తవములు

## (Facts Each Must Face)

**జీవితం స్వల్పకాలమే :** "స్త్రీకనిన నరుడు కొద్ది దినములవాడై మిక్కిలి బాధనొందును. పువ్వు వికసించినట్లు వాడు పెరిగి వాడిపోవును. నీడకనబడక పోవునట్లు వాడు నిలువక పారిపోవును" (యోబు 14:1-2).

"మీ జీవమేపాటిది? మీరు కొంత సేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటి వారు" (యాకోబు 4:14).

**మరణం ఖచ్చితం :** "మనుష్యులొక్కసారే మృతి పొందవలనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). మానవుని మేధాసంపత్తి, ఆర్థికబలము అంతా మరణమును తప్పించుకొనడానికి చేయుచున్న ప్రయత్నములే. అయినను అందరు చనిపోవుదురు. చావును తప్పించుకొనలేరు.

**నిత్యత్వము సుదీర్ఘము :** "వీరు (దుర్మార్గులు) నిత్య శిక్షకును, నీతి మంతులు నిత్య జీవమునకును పోవుదురు" (మత్తయి 25:46).

**తీర్పు తథ్యము :** "మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆసింహాసనము ఎదుట నిలబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను; మరియు జీవ గ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథములయందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియలచొప్పున మృతులు తీర్పు పొందిరి" (ప్రకటన 20:12).

"ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును పొందునట్లు మనమందరము క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథి 5:10).

రక్షింపబడే మార్గము ఒకే ఒక్కటి యున్నది: "నేనే మార్గమును సత్యమును జీవమును. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు చెప్పెను (యోహాను 14:6). ఈ రక్షణ అందరికీ ఒకేలాగున లభ్యమవుతుంది. క్రీస్తు సువార్తకు లోబడాలంటే యేసు ప్రభువునందు విశ్వాసముంచాలి (యోహా 8:34). పాపముల విషయమై మారు మనస్సు పొందాలి (అపొ.కా. 2:38; 17:30; లూకా 13:3,5); యేసే దేవుని కుమారుడని మనుష్యుల యెదుట ఒప్పుకొనాలి (మత్తయి 10:31-33; రోమా 10:10); పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున నీటిలో ముంచబడాలి (మార్కు 16:16; అపొ.కా. 2:38; 22:16). మరియు మరణ పర్యంతము నమ్మకముగా జీవించాలి (ప్రక 2:10; మత్త 10:22, యాకో 1:12).

# తీర్పునాడు నీసాకులు చెల్లవు
## (Judgement day Excuses Won't work)

దేవుడు అందరికీ తీర్పు తీర్చు ఆ గొప్ప దినముందు ప్రజలు అనేక సాకులు ఆయనకు చెప్పజూతురు (యూదా: 6). వారు చెప్పే కొన్ని సాకులు దిగువ వివరించబడ్డాయి.

**"ప్రభువా నీ నామమున నేననేక గొప్ప కార్యముల చేసానుగదా. వాటి సంగతి యేమిటి?"** అట్టివారిని గూర్చి మత్తయి 7:22లో ప్రభువు ముందే ఇట్లు చెప్పారు: "ఆ దినమందు అనేకులు నన్ను చూచి, ప్రభువా, ప్రభువా మేము నీ నామమునప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మొలను ఎన్నడును ఎరుగను. అక్రమము చేయు వారలారా నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును". వాళ్లెక్కడ పొరబాటు చేసారు? వారు పరలోకమందున్న తండ్రి చిత్త ప్రకారము చేయ లేదు (మత్తయి 7:21). మనము సత్క్రియల యందాసక్తి గలవారమై యుండాలని ప్రభువు కోరుచున్నారు (తీతు 2:14). అయితే సత్ క్రియలొక్కటే మనలను పరలోకమునకు చేర్చజాలవు.

**"ప్రభువా అందరు చేసిందే నేను చేసాను":** ఇటువంటి పనులు మనలను నాశనమునకు నడుపునని ప్రభువు మనకు బోధించారు. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవుద్వారము వెడల్పును, ఆదారి విశాలము నైయున్నది. దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు" అనేకులు చేయుచున్నందున ఆ పని సరియైనది కాకపోవచ్చు. సమూహమును వెంబడించరాదు (నిర్గమ 23:2).


**"ప్రభువా నా ఉద్యోగంలో నాకు తీరిక దొరికేది కాదు. ఆరాధనకు వచ్చుటకు వీలుపడలేదు".** ఆరాధనకు వచ్చుటకు ముందుగనే నిర్ణయించుకోవాలి. ఆరాధనకు వెళ్లుటకు వాయిదాలు వేసుకోకూడదు. యేసు ఇట్లు చెప్పారు. ముండ్ల పొదలలో విత్తబడిన వారిని పోలినవారు "వాక్యము విందురుగాని, ఐహిక విచారములును ధన మోసమును మరి ఇతరమైన అపేక్షలును లోపలచొచ్చి వాక్యమును అణచివేయుట వలన అది నిష్ఫలమగును" (మార్కు 4:19).

**"ప్రభువా నా జీవిత విధానాన్ని గూర్చి చింతించుచున్నాను. నాకింకొక తరుణం యిస్తే నేను మంచిగా జీవిస్తాను":** రెండో తరుణం అంటూ ఎవనికీ ఇయ్యబడదు. మరణం సంభ వించిన తరువాత తీర్పు జరుగును (హెబ్రీ 9:27). "ఏలయనగా సమస్తమనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశ లను విసర్జించి... ఈ లోకములో స్వస్థబుద్ధితోను నీతితోను భక్తితోను బ్రతుకు చుండవలెను" (తీతు 2:12-13).

ఆ మహాతీర్పు దినముకొరకు మనం ఎల్ల ప్పుడు సిద్ధపడే యుండాలి. ఆరోజు ఏవిధమైన సాకులు చెల్లవు.

# బహుప్రియుడైన దానియేలు

- Kabita Gootam



బైబిలునందలి ప్రముఖ వ్యక్తులలో దానియేలు ఒకడు. ఆతని గురించి ఏమియు చెడుగా వ్రాయబడలేదు. ఇతడు దేవుని సేవకుడు దేవునికి బహుప్రియుడు. యూదులు బబులోను చెరలోనున్న 70 సం॥లు కాలములను గూర్చి వ్రాసాడు. దానియేలు అనగా ''దేవుడే న్యాయాధిపతి" అని అర్థం. క్రీ॥పూ 604లో బబులోనుకు చెరగా కొనిపోబడిన వారితో దానియేలు అతని స్నేహితులయిన షద్రకు, మేషాకు, అబెద్నెగోలున్నారు. వారు రాజ వంశస్థులు దావీదు నుండి ఉద్భవించినవారు.

రాజు నపుంసకుల అధిపతియైన అష్పెనజునకు ఇలా ఆజ్ఞాపించాడు: "ఇశ్రాయేలీయుల రాజవంశములలో ముఖ్యులై లోపములేని సౌందర్యమును సకల విద్యా ప్రవీణతయు, జ్ఞానమును కలిగి తత్వజ్ఞానము తెలిసినవారై రాజనగరు నందు నిలువదగిన కొందరు బాలురను రప్పించి కల్దీయుల విద్యను భాషను వారికి నేర్పుము" (దానియేలు 1:4). కావున వారికి 3 సం॥లు బబులోను విద్య నేర్పబడింది. రాజు భోజనపు బల్లనుండి భోజనము, ద్రాక్షారసము వచ్చేవి అయితే దానియేలు వాటిని నిరాకరించాడు.

**రాజు భోజనం :**

1 రాజులు 4:22-23 వచనాలలో రాజైన సొలోమోను భోజనపు బల్లపై ఉండే భోజనము మొత్తము, అందలి రకాలు సవివరంగా మనం చూడగలం. అదే విధంగా బబులోను రాజు భోజనపు బల్లకూడా తప్పనిసరిగా అనేక రుచి కరమైన విలువైన ద్రాక్షరసాలు, పండ్లరసాలు, ఆహారపదార్థాలతో నిండి ఉంటుంది గాని 16సం॥ల వయసు గల దానియేలు మాత్రం "రాజుభుజించు భోజ నమును, పానము చేయు ద్రాక్షరసమును పుచ్చుకొని తన్ను అపవిత్ర పరచు కొనకూడదని ఉద్దేశించి తాను అపవిత్రుడు కాకుండు నట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల అధిపతిని వేడుకొన్నాడు (దాని 1:8).

రాజు భోజనపు బల్లపై నున్న మాంసము వారి అన్యదేవతలకు బలి ఇచ్చిన బంతువుల నుండి వచ్చునది. రెండవదిగా ఇశ్రాయేలీయుల దేవుడు మోషేద్వారా వారు ఏరకమైన మాంస మును తినవలెనో, ఏది తినకూడదో దానిని ఏ విధంగా తినవలెనో అంతా తెలియచేసారు. వారికి కొన్ని అపవిత్రమైన జంతువులు ఉన్నవి. వాటి మాంసము తినకూడదు. (లేవి 11 అధ్యా; అపొ.కా. 10:9-14). రాజు బల్ల వద్ద నుండి తినవలెనని రాజు ఆజ్ఞ అయినప్పటికి దేవుని ఆజ్ఞకు అవిధేయతచూపి దానియేలు తనను తాను అపవిత్రపరచు కొనకూడదనుకున్నాడు. అందువల్లనే యోసేపు కూడా కామతప్తురాలైన పోతిఫరు భార్యయొక్క చర్యను తిరస్కరించాడు (ఆది 39:7-23). మోషే కూడా ఫరోకుమార్తె యొక్క కుమారుడనని అనిపించుకొని కొద్దికాలం పాపభోగములనుభవించుటకంటే దేవుని ప్రజలతో శ్రమ అనుభవించడానికే ఎన్ను కున్నాడు. (హెబ్రీ 11:24-26).

**అపవిత్రత అవిధేయతయే :**

అపవిత్ర పరచుకోవడం అంటే అవిధేయత చూపడమే. యేసుక్రీస్తు రక్తము మన గత పాపములన్నిటి నుండి బాప్తిస్మము ద్వారా శుద్ధి చేస్తుంది. క్రొత్త నిబంధన గ్రంథములో వ్రాయబడిన ప్రభువు యొక్క ఆజ్ఞలను మీరి మనలను మనము అపవిత్రపరచుకొనకూడదు. "నోటి నుండి బయటకు వచ్చునవి హృదయములో నుండి వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్రపరచును. దురాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు, వేశ్యాగమనములు అబద్ధసాక్షములు, దేవదూషణలు హృదయములో నుండియే వచ్చును. ఇవే మనుష్యుని అపవిత్ర పరచును" (మత్తయి 15:18-20; యాకోబు 1:27). దానియేలు వలె మనలను అపవిత్ర పరచుకొనకూడదని, దేవుని ఆజ్ఞలకు లోబడవలెనని మనము నిశ్చయించుకొనాలి. బబులోను చెరనుండి ఇశ్రాయేలీయుల పిల్లలు తిరిగి యెరూషలేముకు వచ్చినప్పుడు 'ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రమును పరిశోధించి దానిచొప్పున నడుచుకొనుటకును ఇశ్రాయేలీయులకు దానికట్టడలను విధులను నేర్పుటకును ధృఢ నిశ్చయము చేసికొనెను" (ఎజ్రా 7:10).

**హృదయంలో నిశ్చయించుకొనాలి :**

"మీరు మొదట దేవుని రాజ్యమును నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6:33). దేవుని తెలిసికొనుటకును, ఆయనకు విధేయత చూపుటకును, దేవునికి ప్రధమ స్థానం ఇచ్చుటకును మన హృదయంలో నిశ్చయించుకొనాలి. అపొస్తలుల

బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక ఉండాలని మన హృదయంలో నిశ్చయించుకొనాలి (అపో.కా. 2:42). "కొందరు మానుకొనుచున్నట్టుగా సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగుచేయుచు ప్రేమచూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము'' (హెబ్రీ 10:25). ప్రభువుసేవకు ఇచ్చుటలో పౌలు ఈలాగు చెప్పుచున్నాడు. "ప్రతీవాడు తన హృదయంలో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను సణుగుకొనక బలవంతముగా కాక ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును" (2 కొరిం 9:7). మన బిడ్డలు నడువ వలసిన రీతిలో వారికి తీర్పుదునిచ్చుటకు మనం మన హృదయంలో నిశ్చయించుకొనాలి. వాడు పెద్దవాడయినప్పుడు దానినుండి తొలగిపోడు (సామె 22:6). దేవుని వాక్యం అనుదినం చదువుటకు, ప్రార్థన జీవితం కలిగి ఉండుటకు మనం మన హృదయంలో నిశ్చయించుకొనాలి. ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో (ఫిలి 4:8) వాటిని అనుసరించుటకు మనము సమర్పించుకొనిన యెడల దానియేలు అతని స్నేహితులవలె మనము కూడ దేవుని దృష్టిలో, పెద్దల దృష్టిలో ప్రియులంగా ఉంటాము (దాని 1:9). నపుంసకుల అధిపతియైన అష్పెనజు వారిని పది దినములు పరీక్షించిన తరువాత వారిభోజనమునకు శాకధాన్యాదులను, పానమునకు నీళ్లను తీసికొనుటకు అనుమతింపబడిరి. 3 సం॥ల అనంతరము దానియేలు, షద్రకు, మేషాకు, అబెద్నగోల వంటి కళగల వారెవరు నెబుకద్నేజరు ఆస్థానంలో లేరు. "జ్ఞాన వివేకముల ప్రతి విషయములోను వీరు తన రాజ్యమందంతట నుండు శకున గాంఢ్ర కంటెను గారడీ విద్యగలవారందరికంటెను పదియంతలు శ్రేష్టులని తెలియబడెను" (దాని 1:20). "అపవిత్రమైన ముసలమ్మ ముచ్చటలను విసర్జించి, దేవభక్తి విషయములో నీకు నీవే సాధకము చేసికొనుము.... నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము" (1 తిమోతి 4:7,14) అని పౌలు యౌవనుడైన తిమోతికి చెబుతున్నాడు. దేవభక్తిని అనుసరించిన అనేకమంది దేవుని సేవకులలో దానియేలు ఒకడు. "ఇట్టిశాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తనయింటికి వెళ్లి యథాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్లూని, తన యింటి పైగది కిటికీలు యెరుషలేము తట్టునకు తెరువబడియుండగా తన దేవునికి ప్రార్థన చేయుచు ఆయనను స్తుతించుచు వచ్చెను" (దాని 6:10).

దానియేలు వలె, యౌవనుడైన తిమోతి వలె మనము కూడా దేవభక్తిని కలిగియుండవలెను. అది మన జీవిత విధానం కావలసి ఉంది. దేవుని ఆజ్ఞలను పాటించాలి అని మనం స్థిరమైన నిర్ణయం తీసికొనినపుడు మనము కూడా దేవునికి బహుప్రియుడైన దానియేలువలె ఆశీర్వదింపబడుదుము.(దాని 10:11).

– కవిత గూటం

# నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా?

## (Hast Thou Considered My Servant Job?)

- Roger Campbell

ఈ మాటలను దేవుడు సాతానుతో పలికారు (యోబు 1:8). అతడు యథార్థ వర్తనుడును న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించినవాడు. భూమి మీద అతని వంటి వాడెవడునులేడని దేవుడు సాతానుకు చెప్పెను (యోబు 1:8, ఒక వ్యక్తిని గూర్చి సమస్తము ఎరిగిన దేవుని నుండి అంతమంచి సిఫారస్సు పొందుట చాలగొప్ప సంగతి.

యోబుకు, అతని కుటుంబముకు సంభవించిన విషాద విపత్తులను గూర్చి మనం ఎరిగినదే. యోబు యొక్క దృఢవిశ్వాసము, ఓర్పు మొదలైన వాటిని గూర్చి యుగముల తరబడి అందరు ఎరిగినదే. అయితే ఒక తండ్రి వలె యోబులో మూడు సద్గుణములు కనబడు చున్నాయి. తన బిడ్డలను, పశుసంపదను కోల్పోవక ముందు యోబు జీవితంలో ఆ లక్షణాలు మనకు కనబడ్డాయి.

తండ్రిగా, తాను మొదట సర్వశక్తుడైన దేవునికి ప్రతిష్ఠించుకొనినట్లు తన పిల్లలకు తెలియజేసాడు. ఈ లోకసంపదలకుగాక దేవునికే అతడు ప్రధమస్థానము నిచ్చాడు. అతనికి బహుమంది పనివారును, విస్తారమైన పశు సంపదయు ఉన్నందున "తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగా ఉండెను" (యోబు 1:3). అయినను ప్రభువైన దేవుడు యోబును గూర్చి 'నా సేవకుడు' అని చెప్పారు. అతని సంపదగాని మరింకేమైన గాని దేవుని యెడల తన భయ భక్తులకు అభ్యంతరము యోబు కలుగనీయలేదు. తండ్రులారా మీ భయభక్తులెట్లున్నవో ఎవరిపైనున్నవో మీ పిల్లలు గమనించ గలుగుచున్నారా? మీరొక్క మాట చెప్పకపోయినా మీ పిల్లలకు తెలుసు!

తన పిల్లలు తప్పు చేస్తారని తండ్రివలె యోబు గుర్తించాడు. తన పిల్లల విషయమై యోబు దహన బలులర్పించేవాడు. "యోబు తన కుమారులు పాపము చేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో అని వారిని పిలువ నంపించి వారిని పవిత్రపరచి అరుణోదయ మునలేచి వారిలో ఒక్కొక్కని నిమిత్తమై దహన బలి అర్పించుచు వచ్చెను" (యోబు 1:5).

కొంత మంది తండ్రులు తమ పిల్లలను గూర్చి యేమి బాగుగా చెప్పరు. వారెన్నడు తమ పిల్లలకు తగు సలహాలను, హెచ్చరికలను ఇయ్యరు. సరిగదా కొందరు తండ్రులు గ్రుడ్డివారు. నా పిల్లలు ఎప్పుడు తప్పుచెయ్యరు, పప్పులో అడుగెయ్యరని వారు తలస్తారు. లోకంలో అనేకమంది పిల్లలున్నారు. గాని వారిలో ఎవరు పరిపూర్ణులు కారు. ఏ భేదమును లేదు. అందరు పాపము చేసిన వారే అనే సత్యాన్ని తండ్రులు అంగీకరించాలి (రోమా 3:23). యోబు ఈ వాస్తవాన్ని అంగీకరించాడు.

తన పిల్లల ఆత్మీయ క్షేమమును ఒక తండ్రిగా యోబు కోరుకున్నాడు. అతడు అరుణోదయ ముననే వారి పక్షముగా దహన బలుల నర్పించేవాడు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయమై ఆత్మీయ సంగతులను చేయుచు న్నారంటే పిల్లలు సంతోషించరా? తండ్రులారా, మీ పిల్లలకు ఆహారం సంపాదించి పెట్టడమే కాదు వారిని "ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4). యోబు యొక్క ఓర్పును గూర్చి మనం ఎప్పుడు జ్ఞాపకం చేసికొంటాము. గాని అతడొక మంచి తండ్రియని కూడ గుర్తుంచుకొందాము!

- రోజర్ కేంబెల్

# సాతాను ఎట్లుంటాడు?
# (What is Satan Like?)

- Allen Webster

**సాతాను అపవాది :** (కీర్తన 109:6).

అపవాది అనగా నిందలు మోపువాడు, నేరా రోపణచేయువాడు. వాడు యోబుపై నిందలు మోపాడు (యోబు 1:7-8). గాని దేవుడు యోబు పక్షమును వాదించాడు. దేవుని యెదుట సాతాను మనపై నేరారోపణ చేయునప్పుడు యేసుమన పక్షమున ఉత్తరవాదిగా యుండి వాదిస్తారు. "ఎవడైనను పాపముచేసిన యెడల నీతి మంతుడైన యేసుక్రీస్తు అను ఆత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు" (1యోహాను 2:1). ప్రకటన 12:10. చదువుము.

**వాడు మారవేషము ధరిస్తాడు** (మత్త 13:24-30, 36-40,2కొరింథీ 11:13-15).

వాడు మనలను గజిబిజి చేయయత్నిస్తాడు. దేవుని సృష్టిని ప్రతిసృష్టిగా చేసి మనలను సులభముగా మోసము చేస్తాడు. గాని వాని పనులన్నీ నకిలీవే. గోదుమలు, గురుగులు ఉపమానములో శత్రువు వచ్చి గోదుమలు, విత్తిపోయెను. గురుగులు చూడడానికి గోదుమల వలె కన్పడును, గాని అవి విషపూరిత బీజములు. నీవు ఆశ్చర్యపడవచ్చును గాని, సాతానుడు మత వ్యాపారములో యున్నాడు! వారికి నకిలీ దేవుళ్లున్నారు, నకిలీ సంఘ ములున్నాయి, నకిలీబైబిళ్లున్నాయి, నకిలీ బోధకులున్నారు. మానవులందరు నిర్దేవులుగా యుండాలని వాడు కోరును. అయితే వారు విగ్రహారాధకులుగాను, అబద్ధ బోధకులుగాను యుంటే సంతృప్తి జెందుతాడు, అయితే అసలైనదేదో, నకిలీదేదోవ్యత్యాసం తెలిసి కొనాలంటే వాటిపై దేవుని వాక్యపు వెలుగును ప్రసరిస్తే సరిపోతుంది (1థెస్స 5:21; 1 యోహాను 4:1).

**సాతాను అబద్ధికుడు, మోసగాడు, నరహంతకుడు :** (యోహా 8:44).

ఏదెను వనము దగ్గరనుండి వాడు మనుష్యులకు అబద్ధమునే పలుకుచున్నాడు. మరణం వాని వలన ఈలోకానికి వచ్చింది. గనుక ఆదాము హవ్వలనుండి నేటి వరకు మరణించిన వారందరికీవాడు బాధ్యుడు, "సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు ఎడల నున్న సరళత నుండియు పవిత్రతనుండియు ఎట్లయినను తొలగి పోవునేమోయని భయపడుచున్నానని" పౌలు కొరింథీయులకు వ్రాసాడు (2 కొరిం 11:3).

**వాడు ఈ లోకాధిపతి :**

(యోహాను 12:13; 14:30; 16:11;1 యెాహాను 5:19). సాతాను ఈయుగ సంబంధమైన దేవత (2 కొరింథీ 4:4). ప్రస్తుతానికి దేవుని కంటే వానికే ఎక్కువ అనుచరులున్నారు (మత్త 7:13-14). నిజానికి ఈ లోకము సృజింపబడిన నాటినుండి అనీతిమంతులకంటే నీతిమంతుల సంఖ్య, ఏదెనులో ఆదాము హవ్వలుంచ బడినప్పుడును,

జలప్రళయము తరువాత నోవహు తన కుటుంబము ఆరిన నేలపై అడుగు పెట్టినప్పుడు మాత్రమే ఎక్కువ యుండెను. అయినను, దేవుడు తన చిత్తమును అలవరింప మొదలు పెట్టి నప్పుడు సాతాను, వాని అనుచరులందరు ఆయనకు లోబడుదురు (ప్రక 22:2-3; రోమా 14:11; ఫిలప్పీ 2:10).

**సాతాను మన విరోధి :** 1 పేతురు 5:8-9 సాతాను అను పదమునకు విరోధియని అర్థము. వాడు మనకు కనబడడు గాని సమీపముగానే యుండి మన కొరకు ఉచ్చులొగ్గును (2 తిమో 2:24). "మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు శక్తిమంతులగునట్లు దేవుడి చ్చుసర్వాంగ కవచమును ధరించుకొనుడి. ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు గాని ప్రధానులతోను అధికారులతోను ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోను ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడు చున్నాము" అని అందుకే పౌలు వివరించాడు. (ఎఫెసీ 6:11-12).

**సాతాను నాశనము చేయువాడు** (ప్రక 9:11).

సాతాను పాతాళపుదూత. హెబ్రీ భాషలో వానికి అబద్దోనని యు గ్రీకు భాషలో అపొల్లోయోనని యు పేరు, అనగా నాశనము చేయు వాడని అర్థము. ప్రతి వ్యక్తిని, నాశనం చేయడం వాని ఉద్దేశ్యం. ప్రతి మనిషి ఆరోగ్యాన్ని వాడు పాడు చేయును, ప్రతివ్యక్తి యొక్క మనశ్శాంతిని వాడు పాడుచేయును. ప్రతి స్నేహాన్ని ప్రతి కన్యయొక్క పవిత్రతను ప్రతి వివాహ సంబంధాన్ని వాడు పాడుచేయ ప్రయత్నించును. ప్రతి బోధకుని విశ్వాసాన్ని, ప్రతి స్థానిక సంఘ ఐక్యతను, ప్రతి ఆత్మను వాడు కూలదోయ ప్రయత్నించును. వాడు నాశన పాత్రుడు.

**సాతాను చేయు పనులు**

**వాడు మోసగించును :**

ఆదికా. 3:1; మత్త 16:21-23; 2 కొరింథీ 2:11; 11:3; 14; 2 థెస్స 2:9; ప్రక 2:9.

ఏదెనులో ఆదాము హవ్వలను మోసగించాడు. నాటినుండి నేటి వరకు వానిది అదే పని. దేవుడు చెప్పింది సరికాదని మనకు చెప్ప ప్రయత్నిస్తాడు. వానిని గూర్చి జాగ్రత్త:

**వాడు సంశయమును రేకెత్తించును :** ఆది.కా. 3:1

దేవుడు చెప్పినది నిజమా? యని దేవుడు చెప్పినది నిజము కాదని మనకు చెబుతాడు.

వాడు దేవుని వాక్యమును ఎత్తికొనిపోవును: మత్త 13:19, మార్కు 4:15, వాక్యమును మానవుల హృదయములో నుండి ఎత్తికొని పోయి వారిని సత్యము నుండి మళ్లించును (1తిమో 5:15). లేఖనములను వక్రీకరించుట ద్వారా తరుచు వాడు ఈ పనిచేయును (మత్త 4:6).

దేవుని వాక్యము బోధింపబడుచుండగా ప్రజలు వినకుండా వాడు వారి మనసులను పలుచోట్లకు నడిపించును. గనుక ఏకాగ్రతతో వినాలి.

**వాడు ఉరి ఒగ్గును : 1తిమో 3:7.**

సాతాను యొక్క ఉరిలోనుండి తప్పించుకొని మేలు కొనాలని పౌలు హెచ్చరించుచున్నాడు. త్రాగుబోతులు, మాదక పదార్థముల కలవాటు పడిన వారు, ఆయా వ్యసనములకు

బానిసయైనవారు సాతాను ఉరిలో పడినవారే. గనుక మెలకువగా యుండుము.

వాడు మన మనస్సును, హృదయాన్ని కంట్రోలు చేయాలను కొంటాడు. (1 దినవృ 21:1 నుండి; అపో.కా. 5:3). అశ్లీల పుస్తకాలు, మేగజైనులు, సినీమాలు, ఇంటర్నెట్ వగయిరాలు వాడు ఉపయోగించే పరికరాలు గనుక వివేచించు.

**వాడు శరీరములను నాశనం చేయును.**

యోబు శరీరాన్ని పాడు చేసాడు (యోబు 1:13; 2:4-7). దానిని పౌలు తన శరీరములో యున్న ఒక ముల్లు అని చెప్పాడు. తన శరీరములో యున్నముల్లు అతని నలుగ గొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెనని అతడు చెప్పాడు (2 కొరింథీ 12:7; మత్త 17:5-18; లూకా 13:16; అపో.కా. 10:38). మనలను శోధించుటకు భౌతిక విపత్తులను, అనారోగ్యాన్ని వాడుకొంటాడు.

వాడు మన ఆత్మీయ పనిని అడ్డుకొంటాడు.

"పౌలను నేను మీ యొద్దకు పలుమారులు రావలెనని యుంటిని గాని సాతాను మమ్మును అభ్యంతర పరచెను" అని థెస్సలోనికయులకు అపో. పౌలు వ్రాసాడు (1థెస్స 2:18). గలతీ 5:7 చదువుము.

వాడు మనలో గర్వము రేకిత్తించును. ఇతరులను చులకనగా చేయునట్లు మనలను వాడుకొనును (1 తిమో 3:6-7).

**వాడు హింసించును:** (ప్రకట 2:10).

దేవుని ప్రజలు యుద్ధ భూమిలో సైనికులు గాని ఒక్కోసారి వారే యుద్ధ భూమి యగుదురు. దెబ్బలు కొట్టడానికి వాడు యితరులను వాడుకొంటాడు. గాని ప్రతి దుర్మార్గత వెనుక వాడుంటాడు (మత్త 16:23; లూకా 22:3; అపో.కా. 13:10). మంచిగా యున్నప్పుడే మనం దేవుని వాక్యానికి లోబడితే మన విశ్వాసము బలహీనమైనది (మత్త 7:24-27; 13:20,21). పరీక్షింపబడని విశ్వాసము నమ్మదగినది కాదు (యాకోబు 1:18; 1 పేతురు 1:3-9).


పాపము చేసినప్పుడు వాడు మనలను నిందించును, నిరుత్సాహపర్చును: (2 కొరింథీ 2:6-11). సాతానుడు ఎప్పుడు ప్రయత్నం చేయుచునే యుంటాడు.

అపవాదికిని వాని దూతలకును నరకము సిద్ధపరచబడెను, గాని క్రీస్తును నిరాకరించి అపవాది మాటలను నమ్మువారు వానితో కూడ నరకములో బాధింపబడుదురు (మత్త 25:41; ప్రక 20:11-15). అపవాదితో కాలము గడుపకుండా యుండడానికి నీవు జాగ్రత్తపడాలి. సాతాను ఉరినుండి తప్పించుకోవాలంటే నీవు యేసు ప్రభువునందు విశ్వాసముంచాలి, నీ పాపముల విషయమై మారుమనస్సు పొందాలి. యేసేదేవుని కుమారుడని నీనోటితో ఒప్పుకొనాలి, పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలి (అపో.కా. 8:35-40). తదుపరి వాని మార్గములో ప్రవేశించకుండునట్లు మరణపర్యంతము క్రీస్తుకు నమ్మకముగా యుండాలి (2పేతురు 2:21-22; ప్రక 2:10).

**-ఎలెన్ వెబ్‌స్టర్**

# "ఈ బండ మీద"
# (Up on this Rock)

- Perry Cotham



ఫిలిప్పుదైన కైసరయ వాస్తవముగా ఒక బండపై నిర్మించబడిన పట్టణము. ఆ పట్టణ ప్రాంతములో యేసు తన శిష్యులను మనుష్య కుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని అడిగెను (మత్త 16:13). వారు రకరకాల జవాబునిచ్చిరి. కొందరు ఆయన బాప్తిస్మమిచ్చు యోహానినియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచుండిరి. అప్పుడు ప్రభువు తన శిష్యులనే నేరుగా ఒక ప్రశ్న అడిగారు : "మీరైతే నేనెవడనని చెప్పుకొనుచున్నారు?" అని అడిగెను (మత్త 16:15). అప్పుడు పేతురు తన విశ్వాసమును ఘనముగా ఒప్పుకొనెను: "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు". పేతురు ఈ ముగింపుకు వచ్చుటకు అనేక సంగతులు కారణమాయెను. మన ప్రభువు చేసిన అద్భుతముల నతడుతిలకించాడు, సాటిలేని ఆయన బోధనలనాలకించాడు, ఆయన పరిపూర్ణ జీవితమును పఠించాడు, మిగిలిన అపొస్తులులందరి హృదయ భావములను బహుశ పేతురు పలికాడు. వారిలో యెవరు అతని మాటను కాదనలేదు.

ఆయన దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనగా యేసు ఇట్లు చెప్పెను:

"సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనే కాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని ఎదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యము యొక్క తాళపుచెవులు నీకిచ్చెదను, నీవు భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును'' (మత్త 16:16-19). ఇది చాల ప్రాముఖ్యమైన వాక్యభాగము. దానిలో విపులముగా చెప్పబడిన సత్యములను గమనించుము.

**సంఘము క్రీస్తుచే స్థాపించబడెను**

మనము చదివిన మొదటి సత్యమేమంటే క్రొత్త నిబంధన సంఘము క్రీస్తుచే స్థాపించబడెను, నా సంఘమును కట్టుదునని అపొస్తలులకు క్రీస్తు వాగ్దానము చేసెను. క్రీస్తుచే స్థాపించబడిన సంఘము ఒక దైవిక జీవి. అది విశ్వాసములోను, బోధలోను. పాలన పద్ధతిలోను, ఆరాధనలోను, ఐక్యతలోను మరియు సభ్యత్వ షరతులలోను ప్రభువు కోరు రీతిగా యుండును. ఈ విషయములలో సంఘము పరిపూర్ణముగా యున్నది; అది అభివృద్ధి చేయబడలేదు. అట్లు ఆయన తన సంఘమును, ఆదిమ సత్య సంఘమును స్థాపించుటలో మరొకడెవడును దైవాధి కారమును పొందలేదని ఆయన చూపించెను.

సంఘమును స్థాపించుటను గూర్చి క్రీస్తు పలికినప్పుడు, అది తనదైనట్లు ''నా సంఘమును'' కట్టుదును అని పలికెను. అందువలన సంఘము క్రీస్తుది. అది క్రీస్తు సంఘము ఏలయనగా ఆయన దానిని కట్టెను. మరల, సంఘమును ఆయన తన స్వరక్తమిచ్చి కొనెను కనుక సంఘము క్రీస్తుకే చెందును (అపొ.కా. 20:28; ఎఫెసీ 5:25-27). ప్రభువు యొక్క స్థానిక సంఘములను గూర్చి పలుకుచు వాటిని "క్రీస్తు సంఘములు" అని అపొ. పౌలు చెప్పెను (రోమా 16:16).

**సంఘము పేతురుపై నిర్మించబడలేదు.**

రెండవదిగా, సంఘము పేతురు పైగాక పేతురు చేసిన ఒప్పుకోలుపై అనగా నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు అను దానిపై నిర్మించబడెను. ఈ బండమీద - అని యేసు చెప్పినప్పుడు ఆయన నేరుగా లేక వ్యక్తిగతముగా తనను గూర్చి గాని లేక పేతురునుగూర్చి గాని పలుకలేదు. అట్టయితే ఈ బండ యేమిటి? నిశ్చయముగా అది పేతురు ఒప్పుకొనిన సత్యమే. ఆసత్యముపైన సంఘము స్థాపించబడెను. దానిపైననే అది నేటికిని నిలిచియున్నది. ఈ సత్యమే క్రైస్తవ్యము యొక్క ఆధారము. యేసు దేవుని కుమారుడను సత్యమును సంఘ సభ్యుడగుటలో ప్రతివాడును విశ్వసించి ఒప్పుకొనవలెను. (అపొ.కా. 8:37 రోమా 10:9,10).

మత్తయి 16:18లో మూడు గ్రీకు పదములున్నవి, వాటిని మనము జాగ్రత్తగా గమనించవలెను:

**1. పెట్రాస్ - అనగా పేతురు** అని అనువదించబడినది. ఇదొక నామవాచకము, పుంలింగము, రాయి, రాతిముక్క లేక చిన్నరాయి అని దీని అర్థము.

**2. పెట్ర** - అనగా బండయని అనువదించబడినది. నామవాచకము, స్త్రీలింగము. పెద్ద బండయని, గొప్ప బండయని అర్థము. పెట్రాస్ అను పదము గాక వేరొక పదము.

**3. ఎక్లీషియా** - అనగా సంఘము అని అనువదించబడినది. నామవాచకము, స్త్రీలింగము. పిలువబడిన సమాజము లేక సంఘము అని అర్థము. (అపొ.కా. 19:32,39,41). ఈ లోకమునుండి ఆత్మీయముగా పిలువబడిన ప్రజల సమాజము అని ఇక్కడ దాని అర్థము.

పేతురుపై సంఘము స్థాపించదెనని నమ్మువారు ఇక్కడ క్రీస్తు, "పేతురు, నీవు బండవు. ఈ బండమీద నా సంఘమును

కట్టుదును" అని చెప్పెనను కొందురు. దీనినుండి మిగిలిన అపొస్తలుల మీదను, సంఘమం తటిమీదను పేతురు ఘనత గలవాడని వారనుకొందురు. అయితే యేసు చెప్పినది అది కాదు.

యేసు ఉపయోగించిన పదములు పేతురు సంఘము యొక్క పునాది అనే అపోహనుతొలగించుచున్నవి. గమనించుము:

1. క్రీస్తు తన సంఘము యొక్క నిర్మాణికుడు

2. యేసుక్రీస్తు దేవుని కుమారుడను సత్యమే ఆ బండ, అది సంఘముయొక్క పునాది.

3. పేతురు దాని ద్వారముయెద్ద తాళపుచెవులను పట్టుకొని యున్నాడు.

ఉపమానములోని ఒక వ్యక్తి ఒకే సమయమందు రెండు స్థానముల నాక్రమించుకొనుట వ్యాకణ రీతిగా యుక్తము కాదు. గనుక యేసు పేతురును ఎక్కడ ఉంచెనో అక్కడనే అతడున్నాడు అనగా తాళపు చెవులు కలిగియున్న ద్వారపాలకునిగా యున్నాడు.

క్రీస్తు జన్మించక కొన్ని వందల సంవత్సరముల పూర్వము యెషయా యిట్లు ప్రవచించెను: "ప్రభువగు యెహోవా ఈలాగున సెలవిచ్చుచున్నాడు. సీయోనులో పునాదిగా రాతిని వేసినవాడను నేనే. అది పరిశోధింపబడిన రాయి. అమూల్యమైన తలరాయి. బహుస్థిరమైన పునాదియైన మూలరాయియై యున్నది. విశ్వసించు వాడు కలవరపడడు" (యెషయా 28:16). అపొస్తలుడైన పేతురు ఈ ప్రవచనమును క్రీస్తుకు వర్తింపజేసి ఆయనే సీయోనులో వేయబడిన ఏర్పరచబడినదియు అమూల్యమునగు ముఖ్య మూలరాయి యని ప్రకటించెను. క్రైస్తవులు ఆయన మీదనే నిర్మించబడిరి. అట్లే క్రైస్తవులు కూడ సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా అనగా సంఘముగా కట్టబడియున్నారు. "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పిన మాటలను పేతురు ఇట్లు అర్థము చేసికొనెను. (1 పేతురు 2:3-8, అపొ.కా. 4:11-12; ఎఫెసీ 2:18-22).

యేసుక్రీస్తు దేవుని కుమారుడను దానిపైననే గాని సీమోను పేతురుపై సంఘము స్థాపించబడలేదనునది అపొ. పౌలు కొరింథులోని సంఘమునకు వ్రాసిన మాటల వలన మరికొంత నిర్ధారణ యగుచున్నది. "వేయబడినది తప్ప మరి యొక పునాది ఎవడును వేయనేరడు : ఈ పునాది యేసుక్రీస్తే" (1 కొరింథి 3:11;10:4). యేసే క్రీస్తని పౌలు ప్రకటించినప్పుడు ఆ పట్టణములో అతడు పునాది వేసెను (అపొ.కా. 18:1-5).

క్రీస్తు యిట్లు చెప్పెను: "నీవు పేతురువు (Petros) ఈ బండ (Petra) మీద నా సంఘమును కటుటదును". క్రీస్తు తన సంఘమును Petros మీద గాక Petra మీద కట్టుదునని ప్రకటించెను. ఏదోముబండలో నుండి మల్చబడిన పట్టణమును అపొస్తలులు ఎరిగియున్నవారు గనుక ఈ బండమీద నా సంఘమును కట్టుదును అని యేసు చెప్పిన మాటల యొక్క అర్థమును అనగా పేతురు పై గాక అతడు ఒప్పుకొనిన సత్యముపై, ఆయన దైవత్వముపై తన సంఘమును కట్టుదును అని వారు సరిగా గ్రహించుకొనిరి. గనుక గొప్ప బండయైన మెస్సియపై ఆయన కుమారత్వముపై మన ప్రభువు యొక్క సంఘము స్థాపించబడి

యున్నది. దానికి వేరొక పునాది లేదు.

యేసే క్రీస్తుని, దేవుని కుమారుడని పేతురు ఒప్పుకొనిన దానిని నిర్దేవులు కాదని నిరూపించగలిగినయెడల సంఘమంతమయు తక్షణమే శిధిలమై పడిపోవును. అయితే అలంకార రూపకముగా యేసు తన సంఘమును కట్టిన గొప్ప బండ ఈ సత్యమే.

**3. సంఘ నిర్మాణము భావియై యుండెను:**

మనము నేర్చుకొనవలసిన మూడవ పాఠమేమంటే ఈ సంభాషణ జరుగు సరికి సంఘము ఇంకను నిర్మించబడలేదు. కట్టుదును అను మాట భవిష్యత్తును సూచించున్నది. అబ్రాహాముగాని, మోషే గాని లేక బాప్తిస్మమిచ్చు యోహాను గాని ప్రభువు యొక్క సంఘమును స్థాపించలేదు. క్రీస్తు సంఘమును కట్టుదును అని చెప్పుసరికి వారందరు మృతిజెందియుండిరి. బాప్తిస్మమిచ్చు యోహాను ఎన్నడు సంఘసభ్యుడు కాడు (మత్తయి 11:11).

క్రీస్తు యొక్క పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తునాడు యెరూషలేములో సంఘము స్థాపించబడెను. పెంతెకొస్తుకు ముందు సంఘమును గూర్చిగాని లేక రాజ్యమును గూర్చిగాని చెప్పబడినప్పుడెల్ల అది భావిలో యున్నట్టే చెప్పబడెను; గాని ఆనాటి తరువాత సంఘము స్థాపించబడి యున్నట్లు మనము చదువగలము (మత్తయి 3:1,2 6:9,10; మార్కు 9:1, అపొ.కా. 1:6,8; 2:14; కొలస్స 1:13,14; ప్రకట 1:9). యెరూషలేము పట్టణములో సంఘము ఆరంభమగునని ప్రభువు ప్రవచించెను (యెషయా 2:2,3;జెకర్యా 1:16, లూకా 24:47; అపొ.కా. 2;11:15). గనుక సంఘము ఎప్పుడు, ఎక్కడ, ఎవరిచే స్థాపించబడెనో మానవుడు తెలిసి కొనగలడు. సంఘము పెంతకొస్తునాడు యెరూషలేములో అపొస్తలుల ద్వారా క్రీస్తుచే స్థాపించబడెను.

**4. ఒకే ఒక్క సంఘమును స్థాపించుటకు క్రీస్తు వాగ్దానము చేసెను :**

అంతేగాక, సంఘమును గూర్చి క్రీస్తు ఏకవచనములో మాటలాడెను. మతశాఖలు పేరులోను, సిద్ధాంతములోను ఆచరణలోను ఒకదానితో నొకటి భిన్నముగా యుండగా క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించెను. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును" - సంఘము అని ఏకవచనమును ఆయన ఉపయోగించెను. అనేక స్థానిక సంఘములను గూర్చి బైబిలులో మనము చదువగలముగాని క్రీస్తు ఒకే సంఘము స్థాపించెను. సంఘము యొక్క ఏకత్వమును గూర్చి బైబిలు తరచువక్కాణించు చున్నది (1 కొరింథీ 12:12, 20-27, 8:5,6; ఎఫెసీ 1:22.23; 4:4-6). శరీరము ఒక్కటే. ఆ శరీరమే సంఘము. ప్రభువు ఒక్కడే ఏలాగు ఉన్నాడో అలాగే శరీరము కూడ ఒక్కటే యున్నది. గనుక క్రీస్తు సంఘములు అను పదము క్రీస్తుకు చెందిన స్థానిక సంఘములను సూచించుచున్నది. అవన్నియు ఒకే విశ్వాసమును ఆచరణను కలిగియున్నవి. క్రీస్తుకు చెందిన స్థానిక సంఘములను సూచించు చున్నవి. అవన్నియు ఒకే విశ్వాసమును, ఆచరణను కలిగియున్నవి. క్రీస్తు సంఘము లోని పాలనాంకము స్థానిక సంఘము. అది దాని పాలనపద్ధతిలో స్వతంత్రము కలిగి క్రీస్తు యొక్క పర్యవేక్షణలో పెద్దలచే నడిపింపబడును (అపొ.కా. 14:23).

**5. రక్షింపబడినవారే సంఘము**

నా సంఘమును కట్టుదును అని క్రీస్తు పలికినప్పుడు దేనిని స్థాపించుటకు ఆయన ఉద్దేశించెను? ఈ ప్రశ్నకు జవాబుగా ప్రభువు సంఘమని పిలువబడే సంస్థకు వివిధ నామకరణములు ఉపయోగింపబడినవి. **ఉదాహరణకు:**

1) ఈ సంస్థకు లోకమునకు గల సంబంధమును గూర్చి చెప్పుటలో అది సంఘము అని పిలువబడినది. సంఘము అనగా పిలువబడినవారని అర్థము. ఈ లోకమునుండి వేరై సువార్త వలన పిలువబడిన వారని అర్థము (యోహాను 15:19; 2 థెస్స 2:13,14).

2) దాని యొక్క ప్రభుత్వ కోణమునుండి పరికించిన అది రాజ్యము అని పిలువబడినది. ప్రభుత్వ శాఖలన్నిటిపైనున్న అధికారము కలిగి క్రీస్తు దానికి రాజుగా యున్నాడు. (మత్తయి 28:18; 1 కొరింథీ 15:24,25). మత్తయి 16:16-18లో సంఘము, రాజ్యము అను పదములు ఒకే సంస్థను సూచించుటకుగాను క్రీస్తు వినియోగించెను. క్రీస్తు సంఘములో యుండుటయనగా క్రీస్తు రాజ్యములో యుండుటయే.

3) సంఘము యొక్క పాలన పద్ధతిని బట్టి పరికించిన అది శరీరము అని పిలువబడినది. క్రీస్తు దానికి శిరస్సుగాను క్రైస్తవులందరు దానిలో సభ్యులుగాను ఉన్నారు (రోమా 12:4,5).

4) అదొక కుటుంబముగా పరికించబడినప్పుడు దేవుని యిల్లు అని చెప్పబడినది. దేవుని బిడ్డలందరు దానిలో అనగా సంఘములో సభ్యులుగా యున్నారు (1తిమో 3:15; రోమా 8:14-17).

5) సంఘము యొక్క ఆరాధనను బట్టి పరికించిన అది దేవుని ఆలయము అని పిలువబడినది (1 కొరింథీ 3:16,17; 6:10; 1 కొరింథీ 6:16). సంఘము ఒక భౌతిక ఆలయము లేక గుడి కాదు (అపో.కా. 7:48; 17:24). దేవుడు దానిలో నివసించి ఆరాధింపబడువాడు గనుక అదొక ఆత్మీయ మందిరము. క్రొత్తనిబంధనలో సంఘము అను పదము ఒక గుడిని ఎన్నడును సూచించుట లేదు.

6) దానితో క్రీస్తుకు ఉన్న సంబంధమును బట్టి అది క్రీస్తు యొక్క వధువు, వ్యక్తిగత సభ్యులు ఆయన నామమును ధరింతురు (ఎఫెసీ 5:23-32; అపో.కా. 11:26; 26:28; 1 పేతురు 4:16).

ఒకే సంస్థ ఇన్ని విధములుగా ఎందుకు వర్ణించబడెనో మనము తెలిసకొనగలము. ఏలయనగా ఒక పురుషుడు సహోదరుడుగాను, భర్తగాను, తండ్రిగాను, వైద్యునిగాను, భారతీయునిగాను, క్రైస్తవునిగాను ఉండగలడు. అతడు ఒకడే అయినను ఆరుకోణములనుండి అతని మనము పరికింపవచ్చును.


దేవుని సంఘములోనికి ప్రవేశింపజేయు శాసనము లేఖనములలో విపులముగా వివరించబడినది. వాక్యమును వినుట ద్వారా క్రీస్తు దేవుని కుమారుడని కలిగే విశ్వాసము యొక్క ఒప్పుకోలు, పాపక్షమాపణ నిమిత్తమైన నీటి బాప్తిస్మము దానిలో యున్నవి (మార్కు 16:15,16; రోమా 10:17; అపో.కా. 2:38; 22:16). ఎవడైనను అట్లు దేవుని చిత్తమునకు లోబడిన యెడల ప్రభువతనిని రక్షించి తన

సంఘమందు చేర్చుకొనును (అపో.కా. 2:47). ఒకడు ఏసమయమందు ఏ విధముగా క్రైస్తవుడు లేక దేవుని బిడ్డయగునో అదే సమయమందు అదే రీతిగా అతడు సంఘ సభ్యుడగును.

రక్షింపబడుట, సంఘ సభ్యుడగుట వేర్వేరుగా యుండునని అనేకులు తలంతురు. సంఘములు (మత శాఖలు) అన్నియు మంచివేయనియు, దానిలో ఎవడైనను సభ్యుడు కాగోరుచున్నయెడల అతడు దానిలో తనకుగా తాను చేరవలెననియు అనేకులు భావింతురు. ఈ భావములన్నియు బైబిలు జ్ఞానము లేకుండా మతశాఖల తత్వమును బట్టి ఆలోచించుట వలన కలుగును.

క్రీస్తు నిర్మించిన సంఘము ఒక డినామినేషన్‌గా బైబిలులో ఎన్నడు చెప్పబడలేదు. దానిలో ఎవడు తనకుగా తాను ఎన్నడు చేరినట్లు రికార్డు ఏమియు లేదు.

సంఘము అను పదము బైబిలులో రెండు ప్రాధమిక భావములలో ఉపయోగింపబడినది. 1) రక్షింపబడిన వారందరితో యున్న సార్వజనిక భావము. (ఉదా: మత్తయి 16:18; ఎఫెసీ 5:23). 2) ఒక చోట కూడుకొనుచు కలసి పనిచేయుచున్న క్రైస్తవుల సమాజమగు స్థానిక సంఘభావము (ఉదా : 1 కొరింథీ 1:1,2; రోమా 16:16). ఒకే ఒక్క సంఘమున్నది, అది






రక్షింపబడినవారి సమూహము. క్రీస్తుచే నిర్మింపబడి అది ఆయనకే చెందినట్టిది. క్రొత్తనిబంధనలో సంఘము వాడబడిన భావమునకు ఏ డినామినేషన్ కూడ సరిపోదు. "బైబిలులో బయలు పరచబడిన సంస్థకు లేక సంఘమునకు వేరుగా యుండి బైబిలులో లేని గుణములను కలిగిన ఒక మత సంస్థ డినామినేషన్" అని ఒకరు పలికిరి. దేవుని వాక్యములో లేని దానిని నమ్మకుండ, చేయకుండ, చెప్పకుండ, కలిగియుండ కుండ ఏ డినామినేషన్ అయిన నిలబడి యుండుట అసాధ్యము. డినామినేషన్లన్నియు బైబిలులో యున్నదానిని కొద్దో గొప్పో బోధించుట వలన వారు డినామినేషన్లుగా తయారు కాలేదు.

సంగ్రహముగా, సువార్తకు లోబడి రక్షింపబడినవారి సమూహమే సంఘమని బైబిలు బోధించుచున్నది. శిరస్సుగా క్రీస్తు పాలన చేయును, మరియు ఆయన సంఘ ములో ఆయన ఆత్మ నివసించును. రక్షింపబడిన వారు, సంఘము ఒక్కటే, రక్షింపబడినవారే సంఘము, క్రైస్తవులందరు (రక్షింపబడిన వారందరు) సంఘములో యుందురు. గనుక రక్షణ పొందుటకు ఒకడు క్రీస్తు సంఘస్థుడు కావలెను. ఒకడొక కుటుంబములో లేకుండ ఆ కుటుంబ సభ్యుడెట్లు కాలేడో అట్లే ఈ సంఘ సభ్యుడు కాకుండ యెవడును క్రైస్తవుడు కానేరడు. సరిగదా క్రీస్తు రాజ్యములో అనగా ఆయన గృహమైన సంఘములోనే రక్షణ యున్నది (కొలస్స 1:13,14 1 తిమోతి 3:16).

–పెర్రి కోతమ్.

# రక్షణ, ఎవరికి అవుసరము?
## (Salvation, who needs it?)





"సహూదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి" (2 పేతురు 1:10). "జీవముకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నదని" యేసు చెప్పెను (మత్త 7:13-14). పరలోకములో ప్రవేశించుట ఎంత కష్టమో యేసుచెబితే, దానిని గూర్చి శిష్యులు ఆశ్చర్యపడిరి. ప్రభువా రక్షణ పొందువారు కొద్దిమందేనా? అని వారాయననడిగిరి (మత్త 19:23-26; లూకా 13:23-24). అలాగైతే ఎవడు రక్షణ పొందగలడని వారడిగిరి. గనుక ఎవరు రక్షణ పొందగలరో, రక్షణ ఎవరికి అవుసరమో తెలిసికొందము.

**భక్తి పరులకు రక్షణ అవుసరము (అపొ.కా. 2:1-47):**

క్రీ॥శ॥ 33లో యేసు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తునాడు యెరూషలేములో ఆకాశము క్రింద నుండు ప్రతి జనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు కాపురముండిరి (అపొ.కా. 2:5). వారు పలు ప్రాంతముల నుండి, బహుదూరము నుండి, వ్యయ ప్రయాసల కోర్చి అక్కడ కూడి యుండిరి. అంత భక్తి శ్రద్ధలు గలవారికి రక్షణ అవసరమా? వారు నశించిన స్థితిలో యున్నారని, రక్షింపబడుటకు చర్య తీసికోవాలని పేతురు వారికి బోధించాడు (అపొ.కా. 2:22, 37-38). యేసునందు విశ్వసించి, మారుమనస్సు పొంది,

పాపక్షమాపణ నిమిత్తము వారు బాప్తిస్మము పొందాలని పేతురు మూడు వేల మందిని ఆనాడు ఒప్పించాడు (అపొ.కా. 2:37-41). బాప్తిస్మము పొందిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చెనని గ్రంథకర్తయైన లూకా వ్రాసాడు (అపొ.కా. 2:47).

నేడు కూడ భక్తి పరులైన వారనేకులకు రక్షణ అవసరము. వారు మార్పు చెందాలి. భక్తి కంటె ఎక్కువను దేవుడు చూచుచున్నారు. అట్టి వారి భక్తి పూర్వక చర్యలు ఆయన వాక్యము ననుసరించి యున్నవో లేదో యని ఆయన గమనించుచున్నారు (కీర్తన 19:8). అబద్ధ సిద్ధాంతములకు, మతశాఖలకు కట్టుబడి భక్తిగా యుంటే రక్షింపబడలేము (గలతీ 1:6-9; రోమా 9:2-3; 10:1-3).

**'అద్భుతముల' వలన మోసగించబడిన వారికి రక్షణ అవుసరము:**

గారడీ వాడైన సీమోను బహుకాలము గారడీ చేయుచు సమరయ ప్రజలను విభ్రాంతి పరచుచుండెను. దేవుని మహాశక్తియనబడిన వాడు ఇతడేయని వారు చెప్పుకొనుచుండిరి (అపొ.కా. 8:10-11). గాని వారు దేవుని యొక్క నిజ శక్తిని చూచి, ఆయన సత్యవాక్యమును ఫిలిప్పు ద్వారా విని వారు యేసువైపు మార్పుజెంది. బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 8:12). వారివలెనేడు కూడ అనేకులున్నారు.

సీమోనులాంటి గారడీవాళ్లు నేడు అనేకులున్నారు. వారు గొప్ప 'అద్భుతములు చేయు', "స్వస్థత వరము" గల భక్తులమని క్రపటించుకొంటారు. దేవుని మర్మములు తమకు తెలియునని, భవిష్యత్తును చెప్పగలమని వారు ప్రకటించుకొంటారు. అనేకులు ఈ గారడీ వారిని సమరయులవలె వెంబడిస్తారు. అయితే ప్రజలనేలాగు ప్రలోభపెట్టాలో, వారి 'అద్భుత క్రియలు' తెరవెనుక ముందే ఏలాగు ప్రాక్టీసు చేసుకొంటారో ప్రజలకు తెలియదు. వారు సైకాలజీ చదువుదురు, వారి దగ్గరకు వచ్చే 'రోగులను' ముందే వాళ్లు ఇంటర్వ్యూ చేస్తారు. వారి గారడీలో ఏకీభవించిన వారు, గారడీ చేస్తున్నవారు కూడ సత్యము లోనికి మరలాలి.

ఇప్పుడు అద్భుతములన్నీ ఆగిపోయినవి (1 కొరింథీ 13:8-10). గాని యేసు పనిచేయుట విరమించుకోలేదు. ఆయన యొద్దకు వచ్చువారిని ఆయన ఇప్పుడును రక్షించుచున్నారు (మత్త 11:28-30). బైబిలును బట్టియే మనకు తీర్పు తీర్చబడును. గనుక, మన భక్తి విశ్వాసములు మన అభిప్రాయములు, మనోభావములపై గాక బైబిలుపైనే ఆధారపడి యుండవలెను.

**నిష్కపటులేగాని సత్యమునకు విధేయులు కాని వారికి రక్షణ అవసరము: (అపొ.కా. 10:1-48):**

కొర్నేలి చాల మంచి వాడు, భక్తిపరుడు, దానధర్మములు చేయువాడు (అపొ.కా. 10:2). రక్షణ పొందనక్కర్లేని వాడుగా కొర్నేలి మనకగుపడతాడు. అయితే రక్షణ పొందుటకేమి చేయవలెనో తెలిసికొనుటకు పేతురుకు కబురు పంపమని అతనికి తెలియజేయబడినది (అపొ.కా. 10:48). నేడు అనేకులు సత్ప్రవర్తన గలవారు, దానధర్మములు చేస్తారు. చట్టప్రకారము జీవిస్తారు. బహుశా ఆదివారం చర్చికి వెళ్తారు. అయితే "మంచివాని

గాయుంటేనే సరిపోదు. బాప్తిస్మము పొంది వారు క్రీస్తుసంఘ సభ్యులవ్వాలని" కొర్నేలి వారికి సలహా నిచ్చున్నాడు (గలతీ 3: 26-27).

**దేవుని వాక్యమును బొత్తిగా ఎరుగని వారికి రక్షణ అవసరము (అపో.కా. 10:30-34):**

ఫిలిప్పయిలో పౌలు సీలాలను బంధించి ఉంచిన చెరసాల అధిపతి యూదుడు కాదు. అందువలన రాబోవు రక్షకుని గూర్చి పాతనిబంధన చెప్పునది అతడెరిగిన వాడు కాదు (అపో.కా. 16:31). అతడు ప్రభువైన యేసునందు విశ్వాసముంచవలెనని పౌలు, సీలాలు చెప్పగా అతడును, అతనియింటి వారును బాప్తిస్మము పొందిరి (అపో.కా. 16:34). గనుక క్రీస్తును గూర్చి ఎరుగనివారు ఆయనను గూర్చి విని, విశ్వసించి బాప్తిస్మము పొంది రక్షణ పొందుట అవసరం.

**పాపములో జీవించుచున్న వారికి రక్షణ అవసరము (అపో.కా. 18:8):**

మొదటి శతాబ్దములో కొరింథులో యున్నవారు అక్రమము, అవినీతితో జీవించు చున్నవారు. వారికి సువార్త బోధించుటకు అపో. పౌలు భయపడ్డాడు (అపో.కా. 18:9-10; 1 కొరింథీ 2:3). గాని ప్రభువు పౌలును కొరింథునకు పంపించారు. దేవుని వాక్యమును విని అనేకులు విశ్వసించి బాప్తిస్మము పొందారు. ఎంత ఘోరపాపిపైనను రక్షించే దేవుని శక్తి సువార్తయై యున్నది (రోమా 1:16).

త్రాగుబోతులు, వ్యభిచారులు, దొంగలు, మాదక పదార్థముల బానిసలు మొదలైన వారి నందరినీ మార్చగలిగే శక్తి సువార్తలో యున్నది. యేసు ప్రభువు పాపులతోను సుంకరులతోను సహవాసము చేసారు. వారిని బాగు చేసారు (లూకా 7:34). నేడు కూడ ఆయన అట్టి వారిని బాగుచేస్తారు. ప్రజలు మారుదురు. అది సులభం కాదుగాని, అది సాధ్యమే. నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలనని పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 4:13). నీవు పాపములో జీవించు వాడవైతే రక్షణ నీకవసరము.

**గతంలో సరిగా బాప్తిస్మము పొందని వారిని రక్షణ అవసరం: (అపో.కా. 19: 1-6):**

ఎఫెను పట్టణంలో పౌలు గతంలో బాప్తిస్మము పొందిన కొందరి శిష్యులను కనుగొన్నాడు. అయితే వారు సరిగి బాప్తిస్మము పొందలేదు గనుక వారు ప్రభువైన యేసునామమున బాప్తిస్మము పొందాలని వారికి బోధించాడు. నేడు కూడ గతంలో పలువిధాలుగా, పలుకారణాల కొరకు బాప్తిస్మము పొందిన వారున్నారు. కొందరు పసి పిల్లలుగా యున్నప్పుడో, పెద్ద లైనప్పుడో చిలకరింపుపొంది యుండవచ్చును. మరికొందరు బాప్తిస్మమునకు ముందే రక్షింపబడ్డారని బోధింపబడి యుండవచ్చును, ఇంకా కొందరు వేర్వేరు విధానాల్లో బాప్తిస్మము పొంది యుండవచ్చును. వారు క్రీస్తు బోధించిన బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16; అపో.కా. 22:16; 1 పేతురు 3:21; అపో.కా. 2:38).

రక్షణ ఎవరికి అవసరము? మనందరి కీయని మనమెరుగుదుము. దేవుడు నిన్ను రక్షించాలని కోరుచున్నారు. సాతాను నిన్ను తన పక్షమున చేర్చుకోవాలనుకొను చున్నాడు. నీవెవరి పక్షముననుంటావు?

**- అలెన్ వెబ్‌స్టర్**

# మనము ఒప్పుకొన వలెనా?
# (Must we make a Confession?)

- Bob Pichard

“మనుష్యుల యెదుట నన్ను ఒప్పుకొను వాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును” అని యేసు చెప్పారు. (మత్త 10:32). బైబిలు ప్రకారము క్రీస్తును ఒప్పుకొనుట అంటే ఆయన యందలి విశ్వాసమును ప్రకటించుట మరియు ఆయన అధికారమును స్వీకరించుటయని అర్థము.

తానెవరినని జనులు చెప్పుకొనుచున్నారని యేసు తన శిష్యులనొకమారు అడిగెను. కొందరాయనను బాప్తిస్మమిచ్చు యోహానినియు, కొందరు యిర్మియా యనియు, మరికొందరు ప్రవక్తలలో ఒకడనియు తలంచుచున్నారనివారు జవాబిచ్చిరి. అందుకాయన మీరైతే నేను ఎవడినని చెప్పుకొనుచున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు” అని చెప్పెను (మత్త 16:15-16). ఇవ్విధముగా పేతురు క్రీస్తును ఒప్పుకొనెను.

“యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతికలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును రక్షణకలుగునట్లు నోటితో ఒప్పుకొనును” అని పౌలు చెప్పెను (రోమా 10:9-10). రక్షణకలుగునట్లు నోటితో ఒప్పుకొనవలెను గనుక దానిని సంకుచితము చేయరాదు. హృదయపూర్వక విశ్వాసాన్ని బహిరంగ ఒప్పుకోలుతో పౌలు జతగూర్చాడు.

అయితే క్రీస్తును ఒప్పుకొనుట ఒక మంత్రము వంటిది కాదు. హృదయములో యున్న విశ్వాసాన్ని బహిరంగపర్చే విధానమది. ఒప్పు కొనుట ద్వారా మన జీవితంలో అన్ని విషయాలలోను ఆయన అధికారమును స్వీకరించుదుము మరియు ఆయనకు, ఆయన పనికి మన వ్యక్తిగత పూచీకత్తును యిస్తాము.

రాణియైన కందాకే యొక్క ఆర్థికమంత్రి యెషయా వ్రాసిన ప్రవచన భాగమును గ్రహింపక యుండగా, సువార్తికుడైన ఫిలిప్పు ఆ లేఖనము ననుసరించి అతనికి యేసును గూర్చిన సువార్త ప్రకటించెను (అపొ.కా. 8:35). వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు - ఇదిగో నీళ్లు; నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. అందుకు ఫిలిప్పు నీవు పూర్ణ హృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని చెప్పెను. అతడు - యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని యుత్తరమిచ్చెను. ఆ ఒప్పుకోలుపై ఆధారపడి ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను (అపొ.కా. 8:36-37).

ఆయన మన కొరకు చేసిన త్యాగము వలన, ప్రతి మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతీ నాలుకయు యేసు ప్రభువని ఒప్పుకొనునట్లును అన్ని నామముల కంటే పై నామమును తండ్రియైన దేవుడు ఆయనకు అనుగ్రహించెను (ఫిలిప్పీ 2:10-11). ఆత్మీయ విషయాల్లో నిస్వార్థతత్వమునకు ఒప్పుకోలు జన్మస్థలమని చెప్పబడింది. నీవు నిస్సందేహంగా, నిస్వార్థంగా క్రీస్తును ఒప్పుకొన్నావా?

– బాబ్‌పిఛర్డ్

# స్త్రీ బోధింప వచ్చునా?
# (Can a Woman Teach?)

- Betty Choate

స్త్రీ బహిరంగ ప్రదేశములలో బోధింప వచ్చునా? అనే ప్రశ్న వచ్చినపుడు దాని జవాబు కాదు, లేదు, కూడదు అని వచ్చును. దేవుని వాక్యము ఈ విధముగ చెప్పుచున్నది "స్త్రీలు సంఘములో మౌనముగ యుండవలెను; వారు లోబడి యుండవలసిన వారేగాని, మాట లాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు యేమైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ తమ భర్తలనడుగవలెను; సంఘములో స్త్రీ మాట లాడుట అవమానము'' (1 కొరింథీ 14:34-35). స్త్రీ మౌనముగా యుండవలసినదే గాని, ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తరువాత హవ్వయును నిర్మింపబడిరి కారా? మరియు ఆదాము మోసపరచబడి ఆపరాధములో పడెను" (1 తిమోతి 2:12-14).

మన అనుదిన జీవితములో మన మందరము ప్రతి దినము మనము బోధి ంచుచునే యుందుము. బోధించుటయనేది బహిరంగ సమాజములలో చెప్పుదానికంటె కొంత ఎక్కువ ప్రాధన్యతను సంతరించు కొనుచున్నది. 1. ఇతరుల యెడల మన ప్రవర్తన ద్వారా మనము బోధించుదుము. యౌవ్వనస్థుడైన తీతుకు అపొస్తలుడైన పౌలు ఈ విధముగ వ్రాయుచున్నాడు. "దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడి యుండి తమ భర్తలను, శిశువులను ప్రేమించువారును, స్వస్థ బుద్ధి గలవారును, పవిత్రులును, ఇంట ఉండి పనిచేసుకొనువారును మంచి వారునై యుండవలెననియు బోధించుము" (తీతు 2:5). యౌవ్వనస్థులైన విధవరాండ్రను గూర్చి తిమోతికి ఈ విధంగ వ్రాయుచున్నాడు. "కాబట్టి యౌవ్వన స్త్రీలు వివాహము చేసికొని, పిల్లలనుకని, గృహ పరిపాలన జరిగించుచు, నిందించుటకు విరోధికి అవాకాశమీయ కుండవలెనని కోరుచున్నాను". (I తిమోతి 5:14). దీనిని బట్టి మనమందరము మంచి విషయములనుగాని, లేక దేవునికి, ఆయన ప్రజలైన వారికి అవమానకరమైన, లేక నిందతోకూడిన మాటలను గాని బోధించుచునే యుందుము. ఈ విధముగ మనము యితరుల మధ్య జీవించుచుందుము.

స్త్రీలు నిరంతరము ఇంటిలో బోధించుచునే యుంటారు. కొంత మంది క్రైస్తవ స్త్రీలు అన్యులకు వివాహము చేయబడుదురు, పేతురు కొన్ని సలహాలు వ్రాయుచున్నాడు. "అటువలె స్త్రీలారా, మీరు మీ స్వంత పురుషులకు లోబడియుండుడి. అందువలన వారిలో యెవరైనను వాక్యమునకు అవిధేయులైతే, వారు భయముతో కూడిన మీ పవిత్ర ప్రవర్తనను చూచి, వాక్యము లేకుండనే తమ భార్యల నడవడి వలన రాబట్ట బడవచ్చును (1పేతురు 3:1,2).

భార్య క్రైస్తవురాలైయుండి, భర్త అన్యుడ

యినచో తన భార్య యొక్క విశ్వాస జీవితమును బట్టియే వాని రక్షణ ఆధారపడి యుండును. అయితే ఆమె తన విశ్వాస జీవితమునందు వెనుకబడి యుండి ఆరాధనలకు క్రమముగ వెళ్ళక, తన అనుదిన ఆత్మీయాభివృద్ధిని గూర్చి నిర్లక్ష్యము వహించునట్లు ఇతరులకు బోధింపకయుండినచో ఆమె తన భర్తకు ఒక అడ్డుబండగా యుండును, ఆమె తన ప్రవర్తన ద్వారా, సువార్త విషయములో తన భర్తకు గ్రుడ్డి తనము కలుగజేయును.

అయితే ఆమె ప్రేమ, గౌరవములతో ముందుగా దేవునిని తన జీవితములోనికి ఆహ్వానించిన యెడల ఆమె పవిత్ర ప్రవర్తననుబట్టి ఆమె భర్త, బిడ్డలు కూడ నేర్చుకొనెదరు.

విశ్వాస జీవితమును నేర్చుకొనుటయందు బిడ్డలకు యింటి యందే తల్లి బోధించును. "నీ యందున్న మిక్కటమైన విశ్వాసమును జ్ఞాపకము చేసికొని, నా పితురాచరాప్రకారము నిర్మలమైన మనస్సాక్షితో నేను సేవించుచున్న దేవునియెడల కృతజ్ఞుడనై యున్నాను. ఆవాక్యము మొదట నీ అవ్వ అయిన లోయిలోను, నీతల్లియైన యూనీకేలోను నివసించెను; అది నీయందు సహావసించుచున్నదని నేను రూఢిగా నమ్ముచున్నాను" (2 తిమోతి 1:5). తిమోతి యొక్క తండ్రి అన్యుడు. క్రొత్త నిబంధన విశ్వాసమున కాధారమైన పాత నిబంధనలోని విషయములు వాని కేమియు తెలియవు. తిమోతి తన అవ్వనుండియు, తల్లినుండియు ఆ విషయములన్నింటిని బాల్యమందే నేర్చుకొనెను. తన అవ్వయు, తల్లియు బహుజాగ్రత్తతో తిమోతికి వారు చిన్న బిడ్డగ యున్నపుడే నేర్పిరి. తరుణము దొరకినప్పుడెల్లను వారి ప్రవర్తన ద్వారా యింటిలోనే వారు దేవుని వాక్యమును బోధించుటకు స్వేచ్ఛా పరులైయున్నారని పై ఉదహరింపబడిన దానిని బట్టి తెలియుచున్నది. అయితే తన కుటుంబ సభ్యులు కాని వారికి స్త్రీ బోధింప వచ్చునా?

పౌలు ఏథెన్సు నుండి బయలుదేరి కొరింథునకు వచ్చిపొంతు వంశీయుడైన అకుల అను ఒక యూదుని, అతని భార్య అయిన ప్రిస్కిల్లను కనుగొని వారి యొద్దకు వెళ్లెను. వారు వృత్తికి డేరాలు కుట్టవారు, పౌలును అదే వృత్తిగల వాడు గనుక వారితో కాపురముండెను. వారు కలసి పని చేయుచుండిరి. ప్రిస్కిల్ల, అకుల ముందుగానే అనగా అప్పటికే క్రైస్తవులయి యుండిరో లేక పౌలు ద్వారా వారు క్రైస్తవులగ మార్చబడిరో ఆ విషయములు గ్రంథములో వ్రాయబడి యుండలేదు. పౌలు కొరింథును విడిచి వెళ్లుచున్నపుడు వీరు ఎఫెసువరకు పౌలుతో కూడ వెళ్లిరి. అచ్చట వారు విద్వాంసుడును, లేఖనముల యందు ప్రవీణుడునైన అపొల్లో అను యూదుని కనుగొనిరి. ఈ విషయములను అపొ.కా. 18:2,24,25,26లో మనము చూడగలము. వారు అపొల్లో మాటలు వినినప్పుడు అతని చేర్చుకొని దేవుని వాక్యము మరి పూర్తిగా అతనికి విషదపరచిరి (26వ). ఈ వాక్యములను బట్టి చూచినట్లయిన అపొల్లోకు ప్రిస్కిల్ల అకుల యిరువురును కలసి అతనికి బోధించినట్లు తెలియుచున్నది. ఈ బోధన ఆరాధనకు ఉపయోగించు సునగోగులో గాని, సమాజ మందిరములో గాని జరిగా యుండక పోవచ్చును. కనుక యిది బహిరంగ బోధనలోనికి రాదు. అతనికి వారి యింటి దగ్గరనే బోధించినట్లు వాక్యము ద్వారా గ్రహించగలము.

స్త్రీలు కూడ బోధనలో పాలుపొందుటకు వీలుగా చాల మందియిండ్లలో బైబిలు తరగతులు జరుగుచున్నవి. అట్టి సమయములలో బోధించు స్త్రీ క్రైస్తవ స్త్రీవలె ప్రేమతో, మృదువుగా బోధించవలెను.

అనేక ముద్రణా యంత్రాంగములుండి అనేకములైన పుస్తకములు ముద్రింపబడుచున్న ఈ దినములలో స్త్రీచే వ్రాయబడిన పుస్తకముగాని, ఒక ప్రత్యేక విషయము గాని పురుషుడు చదువుట పొరాబాటా? అను ప్రశ్న కొన్ని సార్లు లేవనెత్తబడును. ఇది ఒక గృహములో జరిగే బైబిలు కూడికలో స్త్రీ బోధించుటతో సమానము. దీనికిని, బహిరంగ బోధనకును సంబంధము లేదు. పురుషుడు స్వేచ్ఛా పరుడై తన కిష్టమైతే వ్రాయవచ్చు, లేదా మానవచ్చు. తన నాయకత్వమునకు యెట్టివిధమైన ఒత్తిడిలేదు.

స్త్రీ బహిరంగముగ బోధించిన దాఖలా లేమైన గలవా? వృద్ధస్త్రీలను గూర్చి పౌలు తిమోతి కిచ్చుచున్నటు వంటి సలహాలు: "వృద్ధ స్త్రీలు కొండెకత్తెలునను, మిగుల మధ్యపానాసక్తులునై యుండక ప్రవర్తనయందు భయభక్తులు గల వారై యండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు, యౌవ్వన స్త్రీలు తమ భర్తలకు లోబడి యుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును, పవిత్రులును, ఇంట ఉండి పనిచేసుకొను వారును, మంచి వారునైయుండవలెననియు బోధించుము" (తీతు 2:3-5). దీనిని బట్టి స్త్రీలు యితర స్త్రీలకు బోధింపవలెనని చెప్పబడుటయేగాక ఆజ్ఞాపింపబడుచున్నారు. ఆ స్త్రీలు తమ బిడ్డలకు బోధించవలెను. పురుషులు హాజరుకాని స్థలములలో అనగా సెమినార్సులోను, వర్క్‌షాపులలోను, చిన్న కూడికలలోగాని, పెద్ద కూడికలలోగాని వారు బోధింపవచ్చును.

స్త్రీలచే ఏర్పాటు చేయబడిన కొన్ని చిన్న సంఘములు కూడ గలవు. అట్టి పరిస్థితులలో వారు చేయవలసిన పనియేమిటి? వారి సంఘములో పురుషుడు లేనందున వారు ఆరాధనను మానుకొనవలెనా? లేదు సంఘములోని వారందరు స్త్రీలే అయి యుంటే వారు క్రైస్తవుడైన పురుషుడు అచ్చట లేనంత వరకు వారు ఆరాధనలను వారే నడుపుకొన బాధ్యులైయున్నారు.

స్త్రీ బోధింపవచ్చునా అను దానికి సమాధానము దొరికినది. మరియొక ప్రశ్న నాయకత్వమును గూర్చినది. పురుషులు కూడి యుండు బహిరంగ సమావేశములో స్త్రీ బోధింపకూడదు. పురుషులు హాజరగు బహిరంగ కూడికలలో క్రైస్తవులైన పురుషులే ఆరాధన విషయమైన పనులన్నిటి యందును పురుషులే నాయకత్వము వహించి బోధించవలెను. ఇది దేవుని ద్వారా వారికీయబడిన బాధ్యత. అట్లు కాక విద్యావంతురాలైన స్త్రీ ఉన్నదని ఆమెను పిలిచి ఆబాధ్యత స్త్రీకి అప్పగించినయెడల ఆ పురుషుడు దేవునికి అవిధేయుడగును.

బిడ్డలకు, ఇతర స్త్రీలకు, అవిశ్వాసులకు బోధించుటయనేది చాల గొప్ప విషయము. సమయము కూడ గడచిపోవును. స్త్రీలు ఆ పనిని బాగుగా నిర్వర్తించగలిగిన యెడల అనేక మంది దేవునితో నిత్య జీవములో కలసి జీవించగలరు. స్త్రీలు యేమి చేయలేరు అను అంశముపై చర్చలు, చమత్కారములు మాని వారు యేమి చేయగలరు అనుదాని గూర్చి ఆలోచన కలిగియుందము.

**–బెట్టీ ఫోట్**

# భిన్నమైన వారితో జీవించుట
## (Living with difficult People)

- Ancil Jenkins

"వారు తనతోకూడ యుండునట్లును దయ్యములను వెళ్లగొట్టు అధికారము గలవారై సువార్త ప్రకటించుటకును వారిని పంపవలెనని ఆయన పండ్రెండుమందిని నియమించెను" (మార్కు 3:14-15).

యేసు యొక్క పండ్రెండు మంది అపొస్తలులు ఒక్కొక్కరి నుండి వేరుగా యున్న వ్యక్తులు. వారి యొక్క వ్యక్తిత్వములోను మనస్తత్వములోను యున్న తారతమ్యాన్ని గమనించు.

**పేతురు యోహానులు** భిన్నమైనవారు. పేతురు తొందరపాటు గలవాడు. వెంటనే మాట్లాడేస్తాడు. యోహాను నెమ్మదిపరుడు, బహుశ ప్రార్థనాపరుడు. అతడు "యేసు ప్రేమించిన శిష్యుడు". గాని నిజానికి అతడు కోపిష్టుడు. పగతీర్చుకొనే స్వభావము గలవాడు (లూకా 9:54). క్రీస్తు రాజ్యములో ప్రథమస్థానమున అభ్యర్థించి అతడు, యాకోబు కూడ మిగతా వారికి కోపము పుట్టించారు.

నతనియేలు, తోమాలలో కూడా కొన్ని వ్యత్యాసములున్నాయి. నమ్మడానికి నతనియేలుకు యేమి కష్టము కలుగలేదు (యోహాను 1:45-49). సందేహించుతోమా నిజానికి సందేహించలేదు గాని ఇంకా ఎక్కువ రుజువు కొరకు కాంక్షించాడు (యోహాను 20:25-28).

**మత్తయి సీమోనుల** కంటె భిన్నమైన వారుండరు. మత్తయి పన్నులు వసూలు చేసేవాడు. రోమీయుల ఉద్యోగి. సీమోను జెలోతేలకు చెందినవాడు. రోమా ప్రభుత్వాన్ని వారి సేవకులను పడద్రోయడానికి పని చేసేవారు జెలోతేలు. నిజానికి ఈ జెలోతే ఉగ్రవాదులు పన్ను వసూలు చేసే ప్రతివానిని చంపబూనుకొన్నవారు. యేసు సమక్షములో కాకుండా ఇంకో సందర్భములో సీమోను మత్తయిని కలసి కొన్నట్లయితే, బహుశ అతనిని కత్తితో పొడిచి చంపేసేవాడే.

ఈ మనుష్యులలో యున్న వ్యత్యాసమెంతయున్నదో! వీరు అంతకన్నా వ్యత్యాసం గల ఇంకో ఆరుగురితో జతకూర్చబడ్డారు. వారిలో ఎవ్వడు పరిపూర్ణుడు కాడు. గాని ప్రతివాడు తన సమస్యలను కష్టాలను తనతో కూడ తెచ్చుకొన్నాడు. ఈ 12 మందిని గుమిగూడ్చితే వారు ఒండొరుల యెడల అనుమానం, అసూయ కలిగినవారు.

ఇట్టివారిని యేసుప్రభువు మలిచిఆయన ఆజ్ఞకు లోబడి ఆయన వాగ్దానమును నెరవేర్చు

గుంపుగా తయారు చేసారు. వారు సర్వలోకానికి వెళ్లి సువార్త ప్రకటించాలని ఆయన ఆజ్ఞ యిచ్చారు. ఆయన చేసిన వాగ్గానము "ఇదిగో యుగసమాప్తి వరకు సదాకాలము నేను మీతో కూడ యుందును" (మత్తయి 28:18-20). ఈ ఆజ్ఞానుసార ముగా, ఆయన వాగ్దానమును బట్టి వారాయన పనిని విజయవంతముగా కొనసాగించారు (కొలస్స 1:23).

యేసు యొక్క ఆజ్ఞను విన్న తరువాత ఆ పండ్రెండు మంది యెరూషలేములో కూడుకొని ప్రపంచములో ఒక్కొక్కడు ఒక భాగమునకు సువార్త చాటాలని నిశ్చయించుకొన్నారని యూసిబియస్ అను చరిత్రకారుడు వ్రాసాడు. నిజానికి వారిలో ప్రతివాడు తనది కాని దేశములో హతసాక్షులై మరణించారు.

అట్టి భిన్నమైన ప్రజలలో ఐక్యత, ఏకాగ్రత యేసు కలుగజేయగలిగితే, మనకు నిరీక్షణ లేదా? యూదులను అన్యజనులను ఒకటిగా ఆయన చేయగలిగితే, మనకు అట్లు ఆయన చేయలేరా? (ఎఫెసీ 2:13-15). సహోదరుల మధ్య భిన్నభిప్రాయములు, అపోహలు మనలను విడదీయనీయకూడదు. మనం మానవ మాత్రులం, వ్యత్యాసాలు గల వారం అని మనం గ్రహించుకోవాలి. భిన్నాభిప్రాయముల వలన సంఘము కలతచెందకూడదు. వాటిని ఎట్లు పరిష్కరించుకోవాలో యేసు మనకు తెలియజేసారు (మత్త 5:22-24, 18:15-17). మన వ్యత్యాసములను బట్టి ఆయన రాజ్యములో ఉపయుక్తములైన పనిముట్లుగా మనలను తయారు చేయగల ఆయన శక్తియందు నమ్మిక యుంచుదాము. భిన్న స్వభావము గల వ్యక్తులను ఆయన ఏకం చేసారు. ఇప్పుడు చేయగలరు!

– ఏన్సిల్ జెంకిన్స్



# సత్యము
## (Truth)

- Charles R. Rose



సత్యము అన్నిటికంటే ప్రవస్తమైనది. "సత్యమును అమ్మివేయక దాని కొనియుంచుకొనుమని" జ్ఞానియైన సొలోమోను హెచ్చరించాడు. (సామె 23:23). సర్వ సత్యము దేవుని నుండియే కలుగును. దేవుడు అబద్ధమాడ జాలడు (హెబ్రీ 6:18). అబద్ధము, అసత్యమంతా అపవాది నుండియే కలుగును. వాడు అబద్ధికుడు, వానియందు సత్యమేమీ లేదు (యోహాను 8:44).

"మీరు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయుననని" యేసుప్రభువు తననాటి ప్రజలకు చెప్పారు (యోహను 8:32). సువర్ణము కంటె సత్యము ప్రశస్తమైనది. యథార్థహృదయులు దానిని అన్వేషించారు, దాని కొరకు పోరాడారు. ప్రాణములర్పించారు. సత్యముకు భయపడవలసిన పనియేదీ లేదు, దాచుకోవలసినది యేమీలేదు. .ఏ యథార్థ పరీక్షనైనా సత్యము ఎదుర్కొగలదు. సత్యాన్ని మనం విశ్వసించాలి. దానికిలోబడాలి. సత్యము వలన మనం జీవించాలి. ప్రభువైన యేసుక్రీస్తు పలికిన సత్యము వలననే మానవజాతి అంతయు జీవించాలి. "నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చునని" ప్రభువైన యేసుక్రీస్తు పలికిన సత్యము వలననే మానవజాతి అంతయు జీవించాలి. "నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పుతీర్చునని" యేసుప్రభువు చెప్పారు (యోహాను 12:48).

పిలాతు వలె కొందరు "సత్యమనగా యేమిటి?" అని అడుగుతారు (యోహాను 18:38). "సత్యమునందు వారిని

ప్రతిష్టచేయుము, నీ వాక్యమే సత్యమని" యేసు ప్రభువు జవాబిచ్చుచున్నారు (యోహాను 17:17). మనుష్యులందరు సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము కలిగి రక్షింపపడాలని దేవుడు కోరుచున్నట్లు మన మెరుగుదుము. (I తిమో 2:4). కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెనని కూడ మన మెరుగుదుము (యోహాను 1:17). ఆయనే మార్గము, సత్యము జీవమునైయున్నారు (యోహాను 14:6).

మన ఆత్మలను రక్షించు శక్తిగల సత్యమును అన్వేషించునప్పుడు, మనం బైబిలు నొద్దకు వెళ్ళాలి. బైబిలు నందలి సత్యమును కనుగొని నప్పుడు మనం సత్యమునకులోబడాలి. సత్యమునకు లోబడకపోతే మనకు కలిగే ప్రయోజనం శూన్యం. సత్యాన్ని మనం పరిరక్షించాలి.

యేసుక్రీస్తు పునరుత్థాన అనంతరం మొదటి పెంతెకొస్తు నాడు పేతురు మొట్ట మొదటి సువార్త ప్రసంగమును చేయగా దానిని వినిన వారు విశ్వసించి మేమేమి చేతుమని అడిగారు (అపొ.కా. 2:37). పరిశుద్ధాత్మ శక్తివలన పేతురు, "మీరు మారు మనస్సుపొంది పాపక్షమాపణ నిమిత్తము మీలో ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మయను వరమును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:38). ఆ ప్రసంగమును వినిన యధార్థ హృదయులు మూడు వేలమంది ఆనాడు బాప్తిస్మము పొందిరి. (అపొ.కా. 2:41). ఆ గొప్ప జనసమూహములో యధార్థ హృదయులు మూడు వేలమంది ఆనాడు బాప్తిస్మము పొందిరి. (అపొ.కా. 2:41). ఆ గొప్పజనసమూహములో మిగతావారు యధార్థహృదయంతో సత్యము నంగీకరించలేదు. వారు వాక్యమునంగీకరించక తమ విషయమైన దేవుని నిత్యసంకల్పాన్ని నిరాకరించిరి (యోహాను 12:48).

పరిశుద్ధ బైబిలు గ్రంథము యొక్క బోధల విషయంలో నిన్ను నీవు యధార్థ హృదయుడవుగా ఎంచుకొందువా? లేదా దేవుని సంకల్పాన్ని నిరాకరించువారిలో చేరుదువా? "మరణము వరకు నమ్మకముగా యుండుము. నేను నీకు జీవకిరీటము నిచ్చెదనని" ప్రభువు చెప్పుచున్నారు (ప్రక 2:10).

– చార్ల్స్ రోజ్

# పెంతెకొస్తు దినము
## (The Day of Pentecost)

**- Charles Hodge**

"కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి. ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి" (అపొ.కా. 2:41)

అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో పెంతెకొస్తు దినమున జరిగినదానిని మనమెట్లు వివరించగలము? ఆ రోజు మూడు వేలమంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. వారు నాడున్న లోకమంతటినుండి వచ్చిన వారు. ఎంత ఆశ్చర్యము! నాటి ప్రసంగీకుడైన పేతురు ప్రఖ్యాతిగాంచిన వాడు కాదు, యూదుల రబ్బీ కూడ కాదు! ఆ జన సమూహమునకతడు ఏమి చెప్పబోవుచుండెనో ముందుగా ఎరిగిన వాడు కాదు. పరిశుద్ధాత్మ డతనినోట తన వాక్యముంచెను. యేసు ఎవరో, ఆయన యేమీ చేసెనో వారికతడు వివరించాడు. చరిత్రయం తటిలోను గొప్ప స్పందనను కలిగించిన గొప్ప ప్రసంగమది. అన్నిటికంటే ఆశ్చర్యమైన సంగతి, సంఘము ఆశ్చర్య రీతిగా స్థాపించబడెను! అది సిలువనుగూర్చిన వార్త ప్రకటించుట ద్వారా సంభవించెను.

అసంఘిటితముగా జరగునట్లు దేవుడు దేనినీ విడిచిపెట్టలేదు. సమస్తము సమకూడి జరుగునట్లు ఆయన సంకల్పించారు. యూదులకు యెరూషలేము యాత్ర తమ మత సంబంధమైన గొప్ప యాత్ర. జీవితంలో ఒకానొకసారి సంభవించే అనుభూతి అది. వారిలో కొంతమంది పస్కాపండుగ అయిపో యిన తరువాత యాభై దినములమట్టుకు యెరూషలేములో నిలిచియుండిరి. వారంతా సంపుగా గుమిగూడియుండిరి. వారు పస్కా పండుగను గూర్చి క్రీస్తు సిలువను గూర్చి, ఖాళీ సమాధిని గూర్చి సంభాషించుకోకుండా యుండలేకపోయారు.

ఇటువంటి పస్కాపండుగ మున్నెన్నడు జరుగలేదు! సంభవించిన దానిని గూర్చి ఇశ్రాయేలీయులు ఆలోచించుకొనుటకు దేవుడు యాభై దినములు గడువునిచ్చారు. భూకంపము వలన వారి హృదయములు కంపించాయి (మత్త 27:45; మార్కు 15:33; లూకా 23:44). మద్యాహ్నము మొదలుకొని రమారమి మూడు గంటలు ఆదేశమంతా చీకటికమైను! ప్రజలు యేసును సిలువ వేయునట్లు దేవుడు సంకల్పిం చెను గాని ఆయన మరణమును గూర్చి వారు సంతోషించుటకాయన నిరాకరించెను. గనుక ఆరోజు మద్యాహ్నం నుండి మూడు గంటల వరకు వాతావరణం అంతా భయం, భయం, అంధకారం, అయోమయం! ప్రజలందరిలో ఆందోళన ఆవేదన, ఎటూకదలలేని పరిస్థితి!

"మనమేమిచేసాము?" అనేది ప్రతి వాని మనసులో యున్న ప్రశ్న! కొండలు బ్రద్దల య్యాయి, సమాధులు తెరువబడ్డాయి, సమాధు లలో నున్నవారు బయటికి వచ్చి అనేకులకు అగుపడ్డారు (మత్త 27:51). మూడు గంటలవేళ దేవాలయములో యాజకులు పరిచర్య చేయుచుండగా దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగిపోయింది (మత్త 27:51; మార్కు 15:58; లూకా 23:45). "సిలువ

వేయుము, సిలువవేయుము" అని బిగ్గరగా అరచిన అరుపులు ఇప్పుడు ఆవేదనమయ మయ్యాయి. జరిగిన కార్యములన్నీ చూచి వారుభయకంపితులై తమ రొమ్ముకొట్టుకొనిరి. ఆయనను సిలువవేసిన రోమా శతాధిపతి కూడ యేసు నిజముగా దేవుని కుమారుడని గుర్తించాడు (మత్త 27:54; మార్కు 15:39).

యెరూషలేములో యున్న వారంతా యాభైదినముల మట్టుకు చూడగలిగినది అంతా ఖాళీసమాధియే. పిలాతును, యూదుల నాయకులను యేసు తిరిగి లేచారని ఎరుగుదురు. ఆయనను, లేక ఆయన శరీరాన్ని వెదకాలని వారు బంట్రోతులనేమీ పంపలేదు. అపొస్తలులను కూడ వారు ప్రశించలేదు. యేసు తిరిగి లేచినట్లు శిష్యులకంటె ముందుగా ఆయన శత్రువులే తెలిసికొన్నారు.

యేసు క్రీస్తు తిరిగి లేచారు! ఆయన మరలా చనిపోలేదు. సరిగదా నలువది దినముల మట్టుకు ఆయన తన శిష్యులకు అగుపడిన తరువాత పరలోకమందున్న తన తండ్రిదగ్గరకు ఆరోహణ మయ్యారు (అపొ.కా. 1:3). ఆయన మేఘములగుండా కొనిపోబడెను. ఇప్పుడు దేవుని కుడి పార్శ్వమున ఆయన ఆశీనుడైయున్నారు (ఎఫెసీ 1:20; కొలస్స 3:1). ఆయన ఆరోహణము కాకమునుపు తన శిష్యులతో, "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునపుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకు నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అపొ.కా. 1:8). ఆవాగ్దానము కొన్ని దినముల తరువాత, అనగా పెంతెకొస్తునాడు నెరవేరెను.

ఆ సందర్భములో వేగముగా వీచు గొప్పగాలి వంటి యొక ధ్వనివలె దేవుడు దిగి వచ్చెను. పరిశుద్ధాత్మ దేవుడు అపొస్తలులపై కుమ్మరింపబడెను. అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి ఒక్కొక్కని మీద వ్రాలెను. అపొస్తలులందరు దేవుని గొప్ప కార్యములను వారు యిదివరలో నేర్చుకొనని భాషలలో వివరించుటకు మొదలు పెట్టిరి.

అప్పుడు పేతురు లేచి యాభైదినముల క్రితము యేమి జరిగినదో గొప్ప ప్రసంగములో వారికి వివరింపబూనుకొన్నాడు. అతని మాటలు వినుచున్నవారు ఆ సంఘటనకు సాక్షులు మాత్రమేగాక దానికి కారకులు కూడాయని చెప్పాడు. వారు దేవుని కుమారుని హత్య గావించారని నిందించాడు. ఈ మాటలువిని వారు తమ హృదయములో పొడువబడిరి. సహోదరులారా మేమేమి చేయాలి?అని వారు ప్రశ్నించారు. మారు మనస్సు పొందారు. మూడు వేల మంది తమ తమ పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందారు. వారు ఈ రీతిగా మార్పు జెందుట ద్వారా క్రీస్తు సంఘము పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఆరంభమయెను.

ఈలోకంలో యున్న సైన్యములన్నీ, సమావేశమవుచున్న శాసన సభలన్నీ, పాలించిన రాజులందరు యేసుక్రీస్తువలె మనజీవితాలను తాకినట్లు ఎవరు తాకలేదని చరిత్ర బయలుపరచుచున్నది. మూడు వేలమంది ఆరోజు బాప్తిస్మము పొందుట ఒక అకస్మి సంఘటన కాదు. సాతానుడు తాననుకొన్నంత తెలివైనవాడు కాదు. దేవునినే చంపుదునని వాడు తలంచాడా? దేవుణ్ణి చంపినా, ఆయనను మృతులలో యుంచుచలేనని వాడు తప్పకుండా ఎరుగును, తాను జయించు చున్నానని తలంచుచు సాతాను తనకు తానే ఓడిపోయాడు. సిలువకు మించిన మార్గం ఇంకోటి యేదేలేదు.

**– చార్ల్స్ హాడ్జ్**

# మానవుని నైతిక స్వేచ్ఛ
# (The Free Moral Agency of Man)

తీర్పు సమయంలో దేవుడు యథార్థ వంతుడుగా యుండాలంటే మానవుడు నైతిక స్వేచ్ఛకలిగినవాడై యుండాలి. అంటే మానవుడు తన యిష్ట ప్రకారము ఎంచుకొనే స్వాతంత్ర్యము కలిగిన వాడై యుండాలి.

మానవున నైతిక స్వేచ్ఛ కొరకు కావలసినవి

**1. ఎంపిక శక్తి :** అతనికి తెలయజేయబడిన శాసనమును గూర్చి ఎంపిక చేసుకోవలసివస్తే అట్టి ఎంపికచేసుకొనే మానసిక శక్తి (స్థితి) అతడు కలిగియుండాలి. దేవుడు ఆదామును ఏదేను వనంలో యుంచారు. దానిలో ఆయన మంచి చెడ్డలను తెలియజేయు వృక్షమును కూడా యుంచారు. ఆ చెట్టును గూర్చియైతే "దానిని తినవద్దు" అనేశాసనం అతనికీయబడింది (ఆది 2:17). అయితే ఆ ఆజ్ఞను గూర్చి ఎంపిక చేసుకొనే శక్తి మానవునికి లేకపోతే, అట్టి ఆజ్ఞ అర్థరహితం. ఎంపిక శక్తిలేని మానవుని శిక్షించడం అన్యాయం.

**2. ఎంపికకు తగిన వాతావరణం :** ఎంపిక శక్తిగల మానవుడు ఎంచుకోగల్గిన వాతావరణంలో లేని యెడల అతడు స్వతంత్రుడు కానేరడు. ఆదాము హవ్వలు నైతిక స్వేచ్ఛ కలిగియుండునట్లు దేవుడు వారి యెదుట కొన్ని ఎంపిక చేసుకొనే నిర్ణయాలను ఉంచియున్నారు. అందువలననే సాతానుడు మోసిగించగలుగు లోకములో మానవుడు ఉంచబడెను. సత్యము ననుసరించి మానవుడు నిర్ణయించుకొనునట్లు, వంచన యొక్క వాస్తవికత అతనికి తెలియ జేయబడెను. నైతిక స్వేచ్ఛ కలిగిన వారు గనుక మానవులు తాము నివసించు వాతావరణంలో నిర్ణయాలుగైకొను శక్తి గలవారు.

**3. ఎంపికకు స్వేచ్ఛ :** మానవుడు ఫలాన విధంగానే ప్రవర్తించునట్లు సృజించబడిన యెడల అతడొక మరమనిషి (Robot) అవుతాడు. అయితే మరమనిషిని మనం ప్రేమించలేము. కాబట్టి దేవుడు తన ప్రేమను కుమ్మరించు సంబంధము కలిగియుండాలంటే మానవుడు నైతిక స్వేచ్ఛ కలిగినవాడుగా సృజింపబడుట అత్యవసరం. మానవుడు పవిత్రుడుగానే సృజింపబడెను. పసిపిల్లలు పవిత్రులుగానే పుట్టుదురు. మానవుడు మంచినే చేసి పర లోకముకు వెళ్లగల్గునట్లుగాని, చెడు చేసి నరకానికి వెళ్లునట్లుగాని ముందుగా నిర్ణయించి చేయబడలేదు. ఎక్కడికి వెళ్లవలెనో నిర్ణయించు కొనే స్వేచ్ఛను అతడు కలిగియున్నాడు.

**బి. మానవుని నైతిక స్వేచ్ఛను బైబిలు అంగీకరించుచున్నది.** "మీరు ఎవరిని సేవింతురో నేడు కోరుకొనుడి"యని ఇశ్రాయేలీయులను యెహోషువ హెచ్చరించాడు (యెహోషు 24:15). "మేలును కోరుకొనుడి" యని యెషయా హెచ్చరించాడు (యోషయా 7:15). రండి మన వివాదము తీర్చుకొందమని దేవుడు ఇశ్రాయేలీయులను ప్రొత్సహించారు (యెష 1:18). ఆయన ఆజ్ఞలననుసంరిచాలని

వారిని బలవంతము చేయలేదు. వారు తమ గమ్యాన్ని ఎంచుకొనే తరుణాన్ని ఆయన వారి కనుగ్రహించారు. వారు ఎంచుకొనే దానిని బట్టి తమ నిత్య గమ్యం ఆధారపడియుంటాది. క్రొత్త నిబంధనలో పౌలు పేతురులాంటి ఆత్మావేశముగలవారి యొక్క నైతిక స్వేచ్ఛ వక్కాణించబడింది. వీరు పరిశుద్ధాత్మావేశము గల వారే అయినను, వారి నైతిక ప్రవర్తనను పరిశుద్ధాత్మ కంట్రోలు చేయలేదు.

పరిశుద్ధాత్మ ప్రేరణచే మాట్లాడునప్పుడుగాని, వ్రాయునప్పుడుగాని ప్రజలు సత్యమునే పలికారు. వారి ప్రవర్తన అయితే వారి స్వయం నిర్ణయము చొప్పుననే యుండేది. సత్యము బయల్పాటు విషయంలో వారు నేరుగా పరిశుద్ధాత్మ నడిపింపులో యున్నను వారినైతిక ప్రవర్తన అయితే పరోక్షముగా బయల్పరచబడిన సత్యమును బట్టియుండేది. అందువలన తామును, ఇతరులునుకూడా తమ రక్షణ విషయంలో తమనైతిక స్వేచ్ఛను వినియోగించుకోవాలని హెచ్చరించారు. క్రైస్తవ సద్గుణములను అలవరచుకొనుటకు ప్రతి క్రైస్తవుడు శ్రద్ధకలిగి యుండాలని పేతురు హెచ్చరించాడు (2పేతురు 1:5). "సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి"యని అతడు హెచ్చరించాడు (2 పేతురు 1:10). క్రైస్తవ సద్గుణములను గూర్చి చెబుతు "అవిమీకు విస్తరించినయెడల అవి మిమ్మును సోమరులైనను, నిష్ఫలులైనను కాకుండ చేయునని" తెలియజేసాడు. "మీరిట్టి క్రియలు చేయు వారైతే ఎప్పుడును తొట్రిల్లరు" అని అతడు చెప్పాడు''. ఈ సంగతులు చేయుటలో ఒక వ్యక్తి యొక్క బాధ్యతను వక్కాణించాడు. మానవుడు నైతిక స్వేచ్ఛ కలిగిన వాడయితేనే అతని హెచ్చరికలకు విలువయుంటాది.

**మానవుడు నైతిక స్వేచ్ఛను వినియోగించుకోవాలని దేవుడ కోరును:**

తన ప్రవర్తన విషయమై దేవుడు మానవుని బాధ్యుడుగా ఎంచును. అందువలన ఆదిమ సువార్తికులు మారు మనస్సు పొందుడియని హెచ్చరించేవారు (అపొ.కా. 2:38, 17:31 2 పేతురు 3:9). తమ ప్రవర్తనను దేవుని చట్టమునకు సరిపడునట్లుగా తీర్చిదిద్దుకోమని, ఇందు విషయమై తమ నైతిక స్వేచ్ఛను వినియోగించుకోవాలని హెచ్చరించేవారు. "గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషమునుండి మనలను పవిత్రులనుగా చేసికొందము" (2 కొరి 7:1). "అపవిత్రమైనదానిని ముట్టకుడి..." (2 కొరి 6:18). దేవుని చట్ట విషయంలో మానవునికి నైతిక స్వేచ్ఛలేనప్పుడు అట్టి హెచ్చరికలు వ్యర్థం. అయితే పరిశుద్ధాత్ముని గూర్చి ఒక వ్యక్తి అనుసరించే సిద్ధాంత మెట్లున్నను దేవుడు ప్రతివానిని వాని ప్రవర్తన విషయంలో బాధ్యునిగా ఎంచును. ఏలయనగా మనమందరము క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును (2 కొరి 5:10).

**– జాషువా గూటం**

# కాలేబు కొండపైనే ఎందుకు జీవించాడు?

## (Why Caleb Lived on a Mountain?)

- Allen Webster

కొండపైనున్న నివేశన స్థలము బహు ఖరీదైనది. కొండపై నుండి దిగువనున్న పట్టణాన్ని చూస్తు యుండడం ఆహ్లాదకరం. కాలేబు చాల కాలము క్రిందట ఒక కొండను ఎంచుకొని అక్కడ నివాసము చేసాడు. అతనికి దాన్ననుగ్రహించిన భూస్వామి దేవుడే. వేలకొలది కొండలు ఆయనవే (కీర్త 50:10). కాలేబు యొక్క మిత్రులు పచ్చటి మైదానములను, కట్టబడియున్న యిండ్లను ఎంచుకొన్నారు. గాని కాలేబు తన భవిష్యత్తు కొరకు పైకి చూచాడు.

ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణం చేస్తూ కానును దేశ సరిహద్దుకు చేరుకొన్నారు. ఆ దేశమును వేగుచూచుటకు కొందరిని పంపుమని దేవుడు తన దాసుని ఆజ్ఞాపించారు. కానాను వేగు చూచుటకు మోషే పంపిన 12 మంది కూడ ఆ దేశము పాలు తేనెలు ప్రవహించు దేశమనే సమాచారాన్ని తెచ్చారు. ఇద్దరేసిమోయగలిగినంత పెద్ద ద్రాక్ష పండ్ల గెలలను వారు చూచారు, కొన్ని పండ్లను మచ్చుకు అక్కడ నుండి తెచ్చారు.

వేగు చూచిన వారిలో ఎక్కువ మంది ఆ దేశస్థులు ఉన్నత దేహులు, వారి యెదుట మేము మిడతలవలె యున్నామన్నారు. అయితే వేగులవారిలో ఇద్దరు యెహోషువ, కాలేబులు "మనము నిశ్చయముగా దాని స్వాధీన పరచుకొందుము. దాని జయించుటకు మనకు శక్తిచాలునని" చెప్పారు (సంఖ్యా 13:30).

ఆ 12మంది వేగులవారిని దేవుడెందుకు పంపారో గమనించుము. వారు కనాను దేశమును సంచరించి చూచుటకు పంప బడ్డారు. దానిని దేవుడు ఇశ్రాయేలీయులకు ఇచ్చుచున్నాడు. వారు నిజానికి ఆ దేశమును స్వాధీన పరచుకొందురో లేదో నిర్ధారించుటకు పంపబడలేదు. అది అప్పటికే నిర్ధారించబడింది. అబ్రహాము దినములనుండి దానిని వారికిత్తునని దేవుడు వాగ్దానము చేసిన ఆ దేశాన్ని సంచరించి చూచుటకు మాత్రమే వారు పంపబడ్డారు.

వేగులవారిచ్చిన రెండు రకములైన సమాచారములలో దేనిని అంగీకరించాలో ఇశ్రాయేలీయులే నిశ్చయించుకోవాలి. అయితే కాలేబు, యెహోషువాల యొక్క విశ్వాసాన్ని ఇశ్రాయేలీయులు ఎట్లు బహూకరించ దలచారు? "ఆ సర్వ సమాజము వాళ్లను రాళ్లతో కొట్టి చంపవలెననుకొన్నారు" గాని దేవుని మహిమ యొక్క ప్రత్యక్షత వలన వారు నివారించ బడిరి (సంఖ్య 14:10). విశ్వాసరహితులైన ఆ ప్రజలు అరణ్యములో నలుబది సంవత్సరముల మట్టుకు తిరుగులాడుటకు శపించబడిరి. మరియు మోషే, యోహోషువ, కాలేబులు మినహా, ఇరువది సంవత్సరములపైబడిన వారందరు అరణ్యములో కూలిరి.

చివరిగా, యెహోషువ క్రొత్తతరము వారిని యోర్దాను అవతలికి నడిపించి అనేక యుద్ధ ములు జయించాడు. వాగ్దాన దేశములో ప్రవేశించి ప్రజలు తమ తమ స్వాస్థ్యమును పొందే సమయము ఆసన్నమాయెను. అప్పటికే

45 సంవత్సరములు గతించిపోయెను. అయితే కాలేబు తాను చూచిన ఒక కొండను గూర్చి ఆలోచించుచునేయున్నాడు. అతడు హెబ్రోనను ప్రదేశము తనకు కావాలనుకొన్నాడు (యెహోషు 14:12-14). వాగ్దాన దేశమును తాను స్వతంత్రించుకొనే సమయం వచ్చేసింది. ఇప్పుడతడు 85 సంవత్సరములవాడు! వాగ్దాన దేశములో కాలేబు ఆ ప్రదేశాన్ని ఎందుకు ఎంచుకొన్నాడు!

**కాలేబు సులభమార్గాన్ని ఎంచుకొనుటకు నిరాకరించాడు.**

కాలేబు సులభమార్గాన్ని నిరాకరించి కొండపై నివాసము చేయుటకు ఎంచుకొన్నాడు. తేలికయైన పద్ధతిని అతడు ఎంచుకొనలేదు. మరింకెవరో జయించి దానిని తనకియ్యాలని అతడు కోరలేదు. ఆ కొండప్రదేశము ప్రాకారము గల గొప్ప పట్టణములును, బలాఢ్యులైన మనుష్యులతో నిండియుండెను. అయినను యివి యేమి కాలేబుకు అడ్డురాలేదు. ఆ కొండ ప్రదేశము తన కుటుంబ స్వాస్థ్యముగా యుండాలని అతడు కోరుకొన్నాడు.

ఇరుకు మార్గమున పయనిస్తు నిలకడగా యుండాలంటే మనం కొంత కష్టపడాలి (లూకా 13:24). గాని అది పరలోకమునకు నడిపిస్తాది (మత్త 7:13-14). బాప్తిస్మమిచ్చు యోహాను సన్నటి నారబట్టలు ధరించలేదు, రాజ భవనములో నివసింప లేదుగాని యేసు ప్రభువతనిని గొప్పగా కొనియాడారు (మత్త 11:11). యేసు ప్రభువు శోక మార్గమును (Via Dolorosa) సిలువ మార్గమును ఎంచుకొన్నారు. గాని ఆయన పాపమును, సాతానును, సమాధిని జయించారు.

అపొ. పౌలు "ప్రయాసముతోను, కష్టములతోను తరుచుగా జాగరణములతోను, ఆకలిదప్పులతోను, తరుచుగా ఉపవాసములతోను, చలితోను, దిగంబరత్వముతోను" యున్నాడు (2 కొరి 11:27). అయినను అతడు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సువార్తికుడు. సులభ మార్గమున పయనించుట వలన నదులు వంకరలు తిరుగును. ప్రజలు వక్రమార్గస్థు లగుదురు (ఫిలిప్పీ 2:15, అపొ.కా. 2:40). కండలు పెరగాలంటే బండలు ఎత్తాలి. "ఏ కష్టము చేసినను లాభమే కలుగును. వట్టి మాటలు లేమిడికి కారణములు" (సామె 14:23).

**కాలేబు వట్టి మాటలాడువారిని నమ్మలేదు.**

అంతా మంచికే జరుగును, లేదా అంతా చెడుకే జరగుననుకొనే ప్రజలున్నారు. అంతా చెడుగేయని చెప్పేవారి మాటలను కాలేబు వినదలచుకోలేదు. ఓడిపోతామన్నవారి తరములో అతడు నెగ్గేవాడు. కాదు కాదు అనే వారిమధ్య అవును అవుననే వాడతడు. మిగతా వేగుల వారివలె అతడును పయనించాడు. వారు చూచిన పట్టణాలను, ప్రాకారములను, బలాఢ్యులను అతడును చూచాడు. గాని అతడు ఇంకా ఎక్కువ చూచాడు. కాలేబు దేవుని చూచాడు। మిగతావారు బలాఢ్యులను బట్టి దేవుని చూడలేకపోయారు. కాలేబు దేవుని బట్టి బలాఢ్యులను చూడలేకపోయాడు.

వేగు చూడడానికి వెళ్లుటకు ముందు పదిమంది వేగులవారు ఆరోగ్యకరమైన విశ్వాసాన్నే కలిగియుండిరి. గాని కానాను వారి మధ్య మిడతల తత్వము ఏలాగో ఉద్భవింపచేసింది (సంఖ్యా 13:33). అది అంటురోగము, ఏలయనగా వారి మాట విన్నావారి గుండెలు కరిగిపోయాయి. "మన వల్లకాదు, కనానీయులు బలాఢ్యులు" అంటూనే

వారుండిపోయారు. అయితే "ఇది దేవుని వల్ల అవును, కానానీయులు నిలబడలేరు" అని కాలేబు తలంచాడు.

దేవుడు ఐగుప్తీయులను ఓడించారనీ, ఎఱ్ఱసముద్రమును రెండుపాయలుగా చీల్చారనీ, మన్నా నిచ్చారనీ, బండ నుండి నీళ్లను వారికి రప్పించారనీ, మొదలగు సంగతులన్నీ వారుమరచి పోయారు. గాని కాలేబు జ్ఞాపకముంచుకొన్నాడు. అంతా మన మంచికే అనుకొన్నాడు. తన రిపోర్టులో దేవుడిని నాలుగుసార్లు జ్ఞాపకం చేసాడు (సంఖ్యా 14:6-12).

ఆశావాహులు (Optimists), అవకాశాల కొరకు తరుణాల కొరకు చూస్తారు. నిరాశావాహులు (Pessimists) సమస్యలు, అభ్యంతరములు, ప్రమాదములను తలెత్తుతారు. ఆశావాహులు విశ్వాసము చొప్పున నడుచుకొనుటకు ప్రయత్నిస్తారు. నిరాశావాహులు వెలిచూపువలన పయనిస్తారు (2కొరింథీ 5:7).

నిరాశవాహుడు ప్రతి తరుణంలోను కష్టాలను కనుగొంటాడు, ఆశావాహుడైతే ప్రతి కష్టములోను తరుణాన్ని కనుగొంటాడు. మనం ఆశావాహక దృక్పథం కలిగి, విశ్వాసము ద్వారా దేవునిపై ఆధారపడాలని దేవుని వాక్యం మనలను ప్రోత్సహించుచున్నది. దేవుడు మన పక్షమున యుంటే అసాధ్యమైనది యేదీలేదని యేసు బోధించారు (మార్కు 9:23; 10:27). క్రీస్తు ద్వారా నేను సమస్తమును చేయగలనని పౌలు తలంచాడు (ఫిలిప్పీ 4:13).

**కాలేబు పూర్తిగా దేవునిపైన ఆధారపడ్డాడు:**

మిగతావారివలె గాక కాలేబు తన విశ్వాసాన్నంతా దేవుని పైనే యుంచాడు. అతడు పూర్తిగా దేవుని వెంబడించాడు (ద్వితీ 1:36; యెహోషు 14:8-10). తనలో యున్న ప్రతి అణువు, ప్రతినరము, ప్రతి కండరము దేవునికే చెందినది (కీర్త 119:145).

మనం అనిశ్చయంగా యుండడానికి యేసు కల్వరిలో తన రక్తాన్ని చిందించలేదు (యోహాను 6:27; ఫిలిప్పీ 2:12-13; హెబ్రీ 2:3; 4:11; 2 పేతురు 1:10). మనం నులివెచ్చగా యుండరాదు (ప్రక 3:16). స్తెఫను యింటి వారు "పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మునుతాము అప్పగించుకొని యున్నారు" (I తిమో 4:15-16). దేవుని బిడ్డలుసత్ క్రియల యందాసక్తి గల ప్రత్యేక ప్రజలు (తీతు 2:14).

**కాలేబు గతాన్ని గూర్చి వ్యసన పడలేదు.**

వేగుచూడడానికి వెళ్లిన వారిలో పదిమంది పిరికిపందలు గనుక విజయం కొరకు ధైర్యశాలులు నలుబది సంవత్సరములు వేచియుండవలసి వచ్చినది. వాగ్దాన దేశములో ఇశ్రాయేలీయులు చివరికి ప్రవేశించుసరికి కాలేబు వృద్ధుడైపోయాడు. వ్యర్థపరచబడిన సమయాన్ని గూర్చి అతడు వ్యసనపడవచ్చు. ఎక్కువ మంది తప్పుడు రిపోర్టు యిచ్చినందున అతడు బాధపడవచ్చు. గాని అతడు తన నిరీక్షణను కోల్పోలేదు. అతడు వెనుకకుగాక ముందుకే చూచాడు. తన కొండను స్వాధీనపరచుకొన్నాడు.


ఒక్కోసారి వెనుకకు చూస్తే కొంత విలువ యున్నది నిజమే. ఇదే ప్రజలకు కొన్నాళ్ల తరువాత మోషే యిట్లు చెప్పాడు : "మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి, నీ హృదయములోనున్నది తెలుసు కొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈ నలుబది సంవత్సరములు నీ

దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకముంచుకొనుము" (ద్వితీ 8:2).

ప్రభు రాత్రి భోజనము నాచరించునపుడు వెనుకకు తిరిగి క్రీస్తు మరణాన్ని జ్ఞాపకముంచు కొంటాము గాని భవిష్యత్తులో ఆయన రాక కొరకు ఎదురుచూస్తాము (I కొరింథీ 11:24). మనం వెనుకకే చూస్తూ ముందుకు చూడలేక పోతే దేవునికి అవిధేయుల మవుతాము. (ఫిలిప్పీ 3:13-14). వెనుకకు చూస్తే వచ్చే ప్రమాదమును గూర్చి యేసు ఇట్లు చెప్పారు: "నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు" (లూకా 9:62). 2 తిమోతి 4:10; హెబ్రీ 10:38; 2 పేతురు 2:20-22 కూడ చూడుము. అపో.పౌలు ఇట్లు చెప్పాడు : "మనము కూడ ప్రతి భారమును సులువుగా చిక్కుల బెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుటఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి దేవుని సింహాసనము యొక్క కుడిపార్శ్వమున ఆశీనుడైయున్నాడు" (హెబ్రీ 12:1-2).

కాలేబు చివరకు వాగ్దాన దేశములో ప్రవేశించి కొండపై జీవించాడు. ఏలయనగా అంతకన్నా తక్కువకు అతడు రాజీపడలేదు. అంతకన్నా శ్రేష్టమైన వాగ్దాన దేశములో యేసు ప్రభువు పాలించుచున్నారు. అది పరలోకం. మనం కూడా ఆ వాగ్దాన దేశమును స్వాతంత్రించుకొనుటకు ప్రయత్నించుదాం!


– ఎలెన్ వెబ్‌స్టర్



# మనకు మాదిరి యున్నంత వరకు

## (As long as we have the pattern)

\- John Waddey



హెబ్రీయులను ఒక ఆరాధన స్థలము నిర్మించుమని దేవుడు కోరినప్పుడు, దానినెట్లు నిర్మించాలో ఆయన వారికి ఖచ్చితమైన నిర్దేశాలిచ్చారు. ఏయే సామాగ్రి వినియోగించాలో కూడ ఆయన వారికి తెలిపారు. ప్రత్యక్షపు గుడారపు కొలతలను, దానిలోని తెరలు పగయిరాలయొక్క కొలతలను ఆయన ఇచ్చారు. వాటిని తయారు చేయువారి సృజానాత్మకతకు ఆయన యేమి విడిచిపెట్టలేదు. వారు తుమ్మకర్రను వినియోగించాలి. గుడారమునకు నూలు వినియోగించాలి. వారు బంగారు, వెండి, ఇత్తడిని ఆయన సూచించిన పరికరములకు వాడాలి. ఆవివరములన్నియు పనివారి నిమిత్తం నిర్గమకాండములో భద్రపరచబడి యుండెను. అవినేటికిని యున్నవి. నిర్గమ 35-38 అధ్యాయములలో ఆ వివరములన్నీ మనకు దొరుకుతాయి. ప్రత్యక్షపు గుడారమును తయారు చేయునప్పుడు మోషేయు, పనివారును కూడ "కొండమీద నీకు కనుపరచిన వాటి రూపముచొప్పున వాటిని చేయుటకు జాగ్రత్తపడవలెనని" దేవుడు మోషేకు ఖండితముగా ఆజ్ఞాపించారు (నిర్గమ 25:40). వారు ఆయన యిచ్చిన మాదిరి చొప్పున దాని నిర్మించగా దేవుడు వారి పనిని అంగీకరించి వారి నాశీర్వదించారు. "అప్పుడు మేఘము ప్రత్యక్షగుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నింపెను" (నిర్గ 40:34).

ఒక వేళ ఆ ప్రత్యక్ష గుడారము అగ్ని వలన

గాని, తుఫాను వలన గాని, యుద్ధము వలన గాని నాశనముగావించబడితే...? హెబ్రీయులు ఏమి చేసి యుందురు? దాని జవాబు సూక్ష్మమైనది. నిర్గమకాండ గ్రంథమువారి చేతిలో యున్నంత కాలము, దాని మాదిరి దానిలో యున్నందున, ఆదిలో వలెనే ఆ మందిరమును తిరిగి నిర్మించగల్గుదురుగదా.

క్రీస్తు తన సంఘమును నిర్మించి దాని మాదిరిని క్రొత్త నిబంధనలో మనకు లిఖించి యిచ్చారు (మత్తయి 28:20). తన శిష్యులు, సంఘము దానిని మాదిరిగాగైకొనవలెనని ఆయన ఖండితముగా చెప్పారు (2తిమో 1:13). దేవుడు మోషేకు చెప్పిన మాటలనే పరిశుద్ధాత్ముడు హెబ్రీ పత్రిక లేఖకుని ద్వారా మరల మనలను ఇట్లు హెచ్చరించారు: "కొండమీద నీకు చూపబడినమాదిరి చొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము" (హెబ్రీ 8:5).

మూడవ శతాబ్ధము వచ్చుసరికి సంఘమును గూర్చి దేవుడిచ్చిన మాదిరిని ప్రజలు బాహాటముగా ఉల్లంఘించుటకు ఆరంభించారు. కొంత కాలానికి నెమ్మ నెమ్మదిగా ప్రభువు యిచ్చిన బోధ, ఆచారములు ప్రతీది మార్చివేయబడెను. చివరకు సామాన్య మానవుని చేతిలో నుండి బైబిలును కూడ తీసి వేయడం జరిగింది. గురువులు తప్ప సామాన్య మానవులు చదువ లేని లేటిన్ భాషలో అది తాళం వేయబడింది. భ్రష్టత్వములో మునిగిపోయిన రోమన్ కేథలిక్కుల ఏకైక ఆస్థిగా దానిని పరిగణించుట జరిగినది. ఎవరి దగ్గరైనా బైబిలు కనబడితేవారికి శిక్ష, జరిమానా విధించేవారు. ప్రజలు గ్రహించుకొనే భాషలోకి దానిని తర్జుమా చేయడం నిషేధించబడింది.

ప్రొటెస్టాంటుల సవరణోద్యమము యొక్క బహుమతి యేమంటే, ప్రజల చేతిలోనుండి బైబిలును నిషేధించిన పోపు యొక్క అధికారమును వారు కూలద్రోసిరి. ఐరోపా అంతటిలోను ప్రతి దేశములోను ధైర్యశాలులు బైబిలును తమ భాషలోనికి తర్జుమాచేయ బూనుకొనిరి. గూటెన్ బర్గు కనుగొనిన అచ్చు యంత్రమువలన ప్రజలు పరిశుద్ధ గ్రంథమును కొనుక్కొనుటకు వీలుగా అనేక ప్రతులు ముద్రించబడేవి. క్రీస్తు స్థాపించిన సంఘము కలుషితము చేయబడి, మరుగైపోయినను సంఘమును గూర్చిన దైవిక మాదిరి ఇప్పుడు ప్రజల చేతిలో యున్నది. ఆ గ్రంథమును జాగ్రత్తగా చదువుట ద్వారా పాడైపోయిన దానిని వారు మరల తిరిగి నిర్మించారు. దానిని పునరుద్ధరించుటలో దేవుని లేఖనములే కొల కర్రవలెయుండెను (ప్రక. 11:1). దేవునిచే అంగీకరింపబడాలంటే, సంఘము లేఖనము లలో ఇయ్యబడిన ప్రమాణ ప్రకారముండాలి.

దేవుని మహాకృపను బట్టి ప్రపంచమంతటా క్రీస్తు సంఘము పునరుద్ధరించబడుచున్నది. ఆదిలోవలెనే దాని ఆరాధన, దాని విశ్వాసము, ఆచరణ అంతా వాక్యానుసారముగా పునరుద్ధరింపబడుచున్నది. నేడు మనకు దేవుని మాదిరియున్నది. దేవుని దీవెనలు కాంక్షించు వారు అన్ని సంగతులు ఆయన యిచ్చిన మాదిరిని బట్టి యుండేలాగున చూస్తారు. ప్రత్యక్ష గుడారమునకు విచిత్రమైన పనులను కల్పించుటకు ఏర్పరచబడిన బెసలేలును, అహోలీయాబును తమ స్వేచ్ఛ ప్రకారము పనిచేసినట్లయితే దేవుడు వారికేమి చేసియుండునో గదా! ఆలోచించు.

**–జాన్‌వాడీ.**

# "యెహోవా కొండలకు దేవుడే గాని లోయలకుకాదా?"

## (Jehovah is God of the Hills, but is He not of the Valleys?)

- John Stacy

"యెహోవా సెలవిచ్చునదే మనగా - సిరియనులు యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకు దేవుడు కాదని అనుకొందురు; అయితే నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీ చేతికి అప్పగించెదను" (I రాజులు 20:28).

యెహోవా మరియొక విగ్రహమైన దేవుడే యని సిరియా దేశస్థులు తలంచారు. సిరియను లకు ఒక్కో సంగతికి ఒక్కో దేవుడిని ఏర్పరుచు కొన్నారు. ఉదాహరణకు వారికి ఎండకో దేవుడు, వానకో దేవుడున్నాడు. యెహోవా కొండలకే దేవుడు గాని లోయలకు దేవుడు కాదని వారనుకొన్నారు. "సిరియా రాజు సేవకులు అతనితో ఈలాగు మనవి చేసిరి. వారి దేవతలు కొండదేవతలు గనుక వారు మనకంటె బలవంతులైరి. అయితే మనము మైదానమందు యుద్ధము చేసిన యెడల నిశ్చయముగా వారిని గెలుచుదుము" (I రాజులు 20:23). గనుక ఇశ్రాయేలీయులు మైదానములో తమతో యుద్ధము చేయునట్లు సిరియనులు వారిని రెచ్చగొట్టిరి. మైదానములలో యుద్ధము చేస్తే తాము జయిస్తామని సిరియనులు నమ్మారు. ఏలయనగా వారి అంచనా ప్రకారము ఇశ్రాయేలీయుల దేవుడు కొండలకే దేవుడు గాని మైదానములకు కాదు!

దేవుని గూర్చి మనము కూడ తప్పుగా అంచనా వేస్తాము. దేవుని విషయానికొచ్చేసరికి సిరియనులవలె మనం అనేక విషయాల్లో తప్పుగా భావిస్తాము. మన జీవిత సందర్భాలకు సంఘటనలకు కొన్నింటికే మనం దేవుని పరిమితి చేస్తాము. ఉదాహరణకు మనం దేవుడు అనారోగ్యానికే దేవుడుగాని ఆరోగ్యానికి కాదనుకొంటాము. మనకేదైనా అనారోగ్యం సంభవిస్తేనే దేవుని తలంచుకొంటాము. గాని ఆరోగ్యంగా యున్నప్పుడేమి చేస్తున్నాము? మన ఆరోగ్యానికి దేవుడే కారకుడని ఎందుకు తలంచము? ఆయనను ఎందుకు స్తుతి చెల్లించము? రోగము రాగానే దేవుని ప్రార్థిస్తాము, గాని ఆరోగ్యముగా యున్నప్పుడు ఆయనకు స్తుతి చెల్లించము. అనారోగ్యంగా యున్నపుడు మనకు దేవుడెంత కావాలో, ఆరోగ్యంగా యున్నపుడు కూడ మనకు ఆయన అంతకావాలి! ఏలయనగా "నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరని" యేసు చెప్పారు (యోహాను 15:5).

రెండవదిగా, దేవుడు కష్ట సమయాల్లో దేవుడే గాని సుఖ సమయాల్లో కాదనుకొంటాము. మనము కష్టాలను, లేమిని ఎదుర్కొనుచున్నపుడు సహాయం కొరకు దేవుని అభ్యర్థిస్తాము. గాని అంతా సుఖంగా యున్నపుడు ఆయనను గూర్చి ఎందుకు ఆలోచించము? ఆర్థిక విషయాల్లో అంతా సుఖంగా కొనసాగుచున్నపుడు దేవుని అవసరం మనకు ఇంకా ఎక్కువ యుండాలి. అంతా మంచిగా యున్నపుడు మానవుడు దేవుని మరచిపోయే లక్షణం గలవాడు. దేవుడు

ఇశ్రాయేలీయులకు ఇట్లు హెచ్చరిక చేసారు: "మీరు మా సామర్థ్యము మా బాహుబలము ఇంత భాగ్యము మాకు కలుగ జేసెనని అనుకొందురేమో. కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొనవలెను. ఏలయనగా.... మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే" (ద్వితీ 8:17-18). దీనిని మనం జ్ఞాపకం చేసికోవాలి.

మూడవదిగా, దేవుడు కొందరికి ఆదివారం ఉదయముననే దేవుడు గాని సాయంకాలమున కాదు. దేవునికి మనం స్తుతులు కృతజ్ఞతలు చెల్లించాలని ఆదివారం ఉదయం మనం జ్ఞాపకము చేసికొంటాము. ఉదయకాలపు ఆరాధనకు వెళ్తాము. గాని సాయంకాలపు వేళ ఆరాధనకు గైర్హాజరవుతాము. ఆయన ఆదివార సాయంకాలం దేవుడు కాదనుకొంటాము. ఆదివార సాయంకాలం ఆయనకు మనం స్తోత్రం చెల్లింపతగదా? ఆదివారం దినమంతయు, ప్రభువు దినమే. మన యిష్టానుసారంగా సమయాన్ని గడుపుటకు అది మనదినము కాదు, ప్రభువు దినము! అపొ.కా. 20:7 ఇట్లు చెప్పుచున్నది: "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు, అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను." క్రైస్తవులు ఆదివారం రాత్రి కూడుకొనిన మంచి ఉదాహరణయిది.

నాల్గవదిగా, అనేకులు దేవుడు ఆదివారాన్నే దేవుడుగాని మిగతా రోజుల్లో కాదనుకొంటారు! ఆదివారమునగాక, మిగతా రోజులలో మన వేష, భాషలను గూర్చి జాగ్రత్తగా యుంటున్నామా? వారం రోజులలో మన ప్రవర్తన ఎట్లుంటాది? ఆదివారం మాత్రమే సత్ప్రవర్తన కలిగియుండాలని మన దేవుడు కోరుచున్నారా? 2 కొరింథీ 3:2లో పౌలు యేమి చెప్పాడో తెలుసా? "మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరే కారా?"యని అతడు చెప్పాడు. మనం అన్ని రోజులలో అందరికీ సజీవమైన మాదిరిగి యున్నాము, యుండాలి.

చివరిగా, దేవుడు మరణమునకే దేవుడు గాని, జీవముకు కాదని మనం తలస్తాము. మనందరికీ మరణం తప్పక సంభవిస్తాది. గనుక అందరికీ దేవుడు అవసరం. మనకు దేవుని సహాయం ఆదరణ అవుసరం. అయితే జీవించి యుండగానే దేవుని కలిగియుండాలనే కోరిక మనకు ఎంతో ఎక్కువగా యుండాలి. ఆయన శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటన్నింటిని మనకు దయ చేయుచున్నందున దేవుని గూర్చినట్టియు, మన ప్రభువైన యేసును గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము మనం జీవించి యుండగానే సమృద్ధిగా కలిగియుండాలి (2పేతురు 1:3). మానవుడు పరిపూర్ణుడుగా సంతుష్టిగా యుండడానికి దేవుడు సమస్తము దయచేసియున్నారు. అట్లయినపుడు సిరియనుల వలే దేవుని గూర్చి మనం అపోహలు ఎందుకు కలిగియుండాలి? "నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడనుకానా? నాకు కనబడ కుండా రహస్య స్థలములలో దాగగల వాడెవడైన కలడా? నేను భూమ్యాకాశముల యందంతట నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు" (యిర్మీ 23:23-24).

**-జాన్ స్టేసీ.**

# సమాధాన పరచువారు ధన్యులు, వారు దేవుని కుమారులనబడుదురు.

(Blessed are the peace makers, for they shall be called sons of God)

- D. Chiranjeevi

ప్రభువైన యేసుక్రీస్తు వారుకొండమీద చేసిన ప్రసంగాన్ని మత్తయి 5,6,7. అధ్యాయాలలో చూడగలము. ఒక రాజ్యానికి రాజ్యాంగం ఏవిధంగా ఉంటుందో అదే విధంగా క్రీస్తు సంఘమనే రాజ్యానికి ఈ ప్రసంగం క్రైస్తవ రాజ్యాంగమని చెప్పవచ్చును. మోషేసీనాయి కొండ మీద దేవుని నుండి ధర్మశాస్త్రాన్ని తీసుకొని రావడం ద్వారా యూదుల యుగానికి నాంది పలికినాడు. అదేవిధంగా యేసుక్రీస్తు వారు తన కొండ మీద ప్రసంగం ద్వారా క్రొత్తనిబంధన యుగానికి పునాది వేసారు. క్రైస్తవ్యమునకు అవసరమైన అన్ని ముఖ్య సూత్రములు ఇందులో యున్నవి. ఈ ప్రసంగంలో తొమ్మిది ధన్యతలు కలవు. దీనిలో పరలోకరాజ్యమును గూర్చి ముఖ్యముగా చెప్పబడెను (మత్తయి 5:3,10,20; 6:9,10,33;7:21).

ధన్యత Blessed అనుమాట (Makarios) మకారియోన్ అను గ్రీకు పదమునుండి వచ్చినది. దీని అర్థం సంతోషం, భాగ్యం (Happy, Fortunate). నిజమైన సంతోషము భూసంబంధమైన వాటినుండి గాక పరసంబంధమైన వాటినుండి వచ్చును.

సమాధానము అనగా ఇద్దరి మధ్య కుదిరిన ఒప్పందం లేదా అవగాహన అని చెప్పవచ్చును (Peace means, understanding between two). సమాధానమును గూర్చి మూడు విషయాలను పరిశీలిద్దాం.

**1. దేవునికి మానవునికి మధ్య సమాధానం కావాలి:**

మానవుడు చేసిన పాపాలను బట్టి దేవునితో సమాధానం లేకుండా ఉన్నాడు. పాపములు దేవునికి మనకు అడ్డముగా వచ్చినవి. అవి మరణాన్ని కలుగజేసినవి (యోషయా 59:1; ఎఫెస్సి 2:1,2). దేవుని మహిమను పొందకుండా చేయుచున్నవి. (రోమా 3:23-26).

అయితే యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనలను సమాధానపరచుచున్నాడు. యేసుక్రీస్తు సమాధానమునకు అధిపతి (యెష 9:6). ఆయన ద్వారా సమాధానం కలుగును (రోమా 5:1). సమాధానంలోకి నడిపిస్తాడు (లూకా 1:7,9;2థెస్స 3:16). ఏవిధంగా అనగా ఆయన చిందించిన రక్తంద్వారా మనపాపములను కడిగి దేవునితో సమాధానపరచును (రోమా 5:10). ఆయన రక్తంద్వారా మన విశ్వాసమును బట్టి మనం సమాధాన పరచబడుచున్నాము (రోమ 3:26).

ఏవిధంగా మనకు సమాధానం దొరుకుతుంది? బాప్తిస్మం ద్వారా మాత్రమే (మార్కు 16:16, అపొ.కా. 22:16). తద్వారా మనదేవుని తండ్రీ, నాథా, అబ్బా అని పిలిచే యోగ్యతను కలిగియుంటాము.

**2. నీలోనీకు సమాధానం కావాలి.**

అనేక సమస్యలు మనలను అశాంతికి గురిచేస్తు ఉన్నాయి. అవిలోక విషయాలలో, హెచ్చింపబడడం, ధనవంతులం కావలెననెడి కాంక్ష, అన్ని సాధించాలనుకోవడం, ఇతరులపై అసూయ, ద్వేషం మొదలగునవి. మీలో యుద్ధములు, పోరాటములు దేని నుండి కలుగుచున్నవి? మీ అవయవములలో పోరాడు మీ భోగేచ్ఛల నుండియే గదా! (యాకోబు 4:1,2). బాహ్య పురుషుడు, అంతరంగ పురుషుడు మధ్య పోరాటం (2 కోరింధి 4:16). మనం పాపం చేసినట్లయితే సమాధానం ఉండదు. ఉదా: ఇస్కరియోతు యూదా మరియు పేతురు. మనలో సమాధానం కొరకు 1 లోకాశలను విసర్జించాలి (1యోహా 2:15). 2. యవ్వనేచ్ఛలనుండి పారిపోవాలి (2తమోతి 2:22). దైవభక్తి సంపాదించుకోవాలి (1 తిమో 6:16). శరీరమును నలుగగొట్టి లోపరచుకోవాలి (1 కొరి 9:27).

**3. పొరుగువానితో సమాధానం కావాలి:**

కుటుంబ సభ్యుల మధ్య సమాధానం కావాలి. లేదంటే చాలా తీవ్రమైన అశాంతికి గురై అనారోగ్యం పాలవుతాం. సంఘ సభ్యుల మధ్య సమాధానం కావాలి. మనం నివశిస్తున్న సమాజం మధ్య సమాధానం కావాలి. ధనం కొరకు, ఆస్తుల కొరకు తల్లిదండ్రులను చంపుచున్నారు. అన్నదమ్ముల మధ్య సఖ్యత లేదు అక్కచెల్లెళ్ళ మధ్య అసూయ, సమాధానం ఎక్కడాలేదు. ఒకనినొకడు కరచుకొని భక్షించిన యెడల మీరు నశించి పోవుదురు అని వాక్యం చెబుతున్నది. (గలతీ 5:15). కనుక సమాధాన కర్తయైన యేసు వైపుచూడాలి. ఆయన వాక్యాన్ని చదివి గ్రహించి ప్రవవర్తించాలి 1. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమించు అను ఒక్కమాటలో ధర్మశాస్త్రం సంపూర్ణమై యున్నది (గలతి 5:14). జగడములు పుట్టించు వానిని దేవుడు అసహ్యించుకొనును. (సామెత 6:19). మంచితో చెడును జయించాలి (రోమా 12:20,21). ఒకనినొకడు సహించుకోవాలి (ఎఫెస్సీ 4:3).

యేసు క్రీస్తు ఒక్కడే దేవునితో మనలను సమాధానపరచును. ఆయన ఒక్కడే మనలో మనకు సమాధానపరచగలడు మరియు ఆయనే సహూదరుల మధ్య సమాధానం ఇవ్వగలడు.

అయితే నేడు మనలను కూడా దేవుడు సమాధాన పరచవలెనని, అట్టివారు ధన్యులని ఆయన చెప్పుచున్నాడు.

"సమాధానపరచుట ఆసక్తితో చేయుడి" (రోమా 14:19). పాపులు దేవునితో సమాధాన పడునట్లు మనము కృషిచేయాలి. (2 కొరిం 5:20). క్రీస్తు సువార్తను ప్రకటించి బాప్తిస్మం ఇవ్వాలి (2 తిమోతి 4:2). అగ్నిలోనుండి లాగినట్లు కొందరిని రక్షించాలి (యూదా 23). నీతిని అనుసరించి నడచుకొనునట్లు అనేకులను ప్రభువైపు తిప్పాలి (దాని 12:13). పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్ళించాలి (యాకోబు 5:20).

ఈ విధంగా మనము చేయుటద్వారా సమాధానపరచు వారమగుదుము తద్వారా దేవుని కుమారుల మనబడుదుము. ఇది ఎంత గొప్ప దీవెన!

**దేవరపల్లి చిరంజీవి.**


# ఒక ఆత్మ యొక్క విలువ
## (The Value of a Soul)

ఆత్మ కంటే శరీరమునకు విలువనిచ్చే కాలములో మనము నివసించుచున్నాము. శస్త్రచికిత్సలు, గుండె మార్పిడులు, అవయవ మార్పిడులు చేసే యుగం యిది. ప్రతి సంగతి శరీర సుఖము కొరకు మల్చబడిన యుగం యిది. శరీరాన్ని గూర్చి యిచ్చుచున్న ప్రాముఖ్యతను బట్టి మానవుడు తన ఆత్మను నిర్లక్ష్యము చేయుచున్నాడు. తన ఆత్మ యొక్క విలువను గ్రహించుకోకుండా అపవాది మానవుని గ్రుడ్డి వానిగా చేసింది. "దేవుని స్వరూపి యైన క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" అని 2 కొరింధీ 4:4 చెప్పుచున్నది. సువార్తద్వారా ఒక ఆత్మ యొక్క విలువను మానవుడు కనుగొనకుండ అపవాది చేయగలిగినదంతా చేయుచున్నాడు.

ఆత్మను దేవుడు దయచేసారు గనుక అది విలువైనది. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. స్త్రీనిగాను పురుషుని గాను వారిని సృజించెను'' అని ఆదికాండము 1:27 చెప్పుచున్నది. మానవుడు దేవుని స్వరూపమందు చేయబడినందున అతడు మిగతా సృష్టి అంతటి నుండి వేరైనవాడు. ఏదైనా మంచి శిల్పి చెక్కిన విగ్రహమును తెచ్చుకొనుటకు ప్రజలు విపరీతమైన ధనాన్ని వెచ్చిస్తారు. గాని తమ ఆత్మను సృష్టికర్త యైన దేవుడే సృజించి యిచ్చాడని వారు గ్రహింపరు. ఆయన ఈ విశ్వాన్నంతటినీ చెక్కిన నిత్య శిల్పి.

రెండవదిగా బైబిలు శరీరము కంటే ఆత్మకే ఎక్కువ విలువనిచ్చుచున్నది. మత్తయి 10:28 లో యేసు ఇట్లు చెప్పారు : " మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడిగాని ఆత్మను దేహమును కూడా నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి".

" శరీర సంబంధమైన సాధకము కొంచెము



మట్టుకే ప్రయోజన కరమవునుగాని దైవ భక్తి ఇప్పటి జీవ విషయము లోను రాబోవు జీవము విషయములోను ప్రయోజనకరమవును". అని అపో.పౌలు 1 తిమోతి 4:8 లో చెప్పాడు.

మూడవదిగా, ఈలోకమంతటి కంటే మానవుని ఆత్మ విలువైనదని ప్రభువు చెప్పుచున్నారు. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ఆత్మను (ప్రాణమును) పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?" అని ఆయన అడిగారు (మత్త 16:26). ఈ లోకమంతటినీ నీవు సంపాదించుకొనినను నీకు సంతృప్తి కలుగదు. తనకు కావలసిన ఈ లోక సంగతులన్నిటినీ సొలొమోను అనుభవించాడు. గాని చివరకు "దేవుని యందు భయ భక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండ వలెను". మానవ కోటికి ఇదియేవిధి" యని అతడు చెప్పుచున్నాడు. (ప్రసంగి 12:13).

నాల్గవదిగా, యేసు ప్రభువు నీ ఆత్మకొరకు చనిపోయారు గనుక నీ ఆత్మయొక్క విలువ ఎంతగొప్పదో గ్రహించుకోవచ్చును. మానవుడు ఒక రక్షకుని గూర్చి మొర్రపెట్టేవరకు దేవుడు కనిపెట్టలేదు. దేవుడు మొదటి అడుగువేసి నశించుచున్న మానవుని వెదకవచ్చారు. పాపపు కూపము నుండి మానవుని రక్షించ దానికి యేసు వచ్చారు.

పరమందున్న నిత్య తండ్రిని విడిచి యేసు ఈ లోకమునకు వచ్చినప్పుడు ఆయన కెట్లుండెనో ఎన్నడైనా ఆలోచించావా? "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెను" అని యేసు చెప్పారు. (లూకా 19:10), ప్రతి ఒక్కని ఆత్మ ప్రాముఖ్యమని యేసు చూపించారు.

చివరగా మన ఆత్మలను మనం దేవునికి అప్పగించుకొనాలని హెచ్చారింపబడి యున్నాము. ఉపదేశము ద్వారాను, మాదిరిని బట్టియు మనము హెచ్చరింపబడుచున్నాము. యేసు ప్రభువు "న్యాయముగా తీర్పుతీర్చు దేవునికి తన్నుతాను అప్పగించుకొనెను" అని 1పేతురు 2:23లో వ్రాయబడియున్నది. సిలువపై వ్రేలాడుచు యేసు, "తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను". (లూకా 23:46). "కాబట్టిదేవుని చిత్త ప్రకారము బాధపడువారు సత్ప్రవర్తన గలవారై నమ్మకమైన సృష్టి కర్తకు తమ ఆత్మలను అప్పగించు కొనవలెను" అని పేతురు హెచ్చరించుచున్నాడు. (1 పేతురు 4:19).

సొలొమోను చెనప్పిన మాటలను మనం మరచిపోరాదు. "మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును. ఆత్మదాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును" (ప్రసంగి 12:7). నీయాత్మ చివరకు దేవుని యొద్దకే పోవును గనుక నీ ఆత్మయొక్క విలువ ఎట్టిదో గ్రహించుకోవలెను. విమోచింపబడిన ఆత్మలకు దేవుడొక నివాసము సిద్ధము చేయుచున్నారు గనుకను, నశించిన వారి ఆత్మలను అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచిన నిత్యాగ్నిలో పడవేయును గనుకను నీ ఆత్మయొక్క విలువ ఎట్టిదో గ్రహించుకొనవలెను. రక్షింపబడి దేవునితో నిత్యము గడుపునట్లు ఇప్పుడే నీ యాత్మను సిద్ధపరచుకోవలెను.

– జాన్ స్టేసీ.

# *A Traveler's Guide to* Heaven

***Accommodations :*** Arrangements for accommodations must be made in advance (John 14:2).

***Passports :*** Persons seeking entry will not be permitted past the gate without having proper credentials and having their names registered with the ruling authority (Revelation 21:27).

***Departure Time :*** The exact date of departure has not been announced. Travelers are advised to be prapared to leave on short notice (1 Corinthians 15:52).

***Tickets :*** Your ticket was purchased by a Friend named Jesus, It should be claimed by learning the gospel, believing in Christ, repenting of sins, confessing Jesus, and having sins washed away in baptism (Romans 10:17; Acts 2:38; Matthew 10:32; Acts 22:16). Keep its promises firmly in hand (John 5:24; Hebrews 5:8-9).

Luggage : No luggage whatsoever is needed or allowed (1 Timothy 6:7).

***Immigration :*** All passengers are classified as immigrants, since they are taking up permanent residence in a new country. There is no maximum quota, so all are invited to come (Hebrews 11:16; Revelation 22:17).

***Air Passage :*** Travelers going directly by air (1 Thessalonians 4:17).

***Vaccinations :*** Not needed, there are no diseases there (Revelation 21:4)

***Currency :*** Deposits may be forwarded to await passenger's arrival. Make deposits as large as possible (Matthew 6:20-21).

***Clothing :*** A complete and appropriate new wardrobe is provided for each traveler (Isaiah 61:10).

***Reservations :*** Booking is now open. Since departure time is unknown you should apply at once. If you wait, it may be too late (2 Corinthians 6:2).

To learn more, please consult the Holy Bible.

*- Arthur Pigman*

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday & Thursday
3:00 p.m. - 3:15 p.m.

T.V. : Every Sunday 6:00 p.m. on Subhavartha
Every Wednesday 6:30 p.m. on Rakshna
Every Saturday 8:00 a.m. on Aradhana Channel

Speakers : **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, Kakinada - 533001.

HINDI : Sunday 6:45 p.m. 7:00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker : **Sunny David**
P.O. Box 3815, New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5.45 p.m.

Speaker : **P.R. Swamy**
P.O. Box. 8450, Banglore - 560084.

MALAYALAM : Friday, 3:45 p.m. - 4:00 p.m.

Speaker : **P.K. Varghaese,** P.O.Box. 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please Write to these addresses for Bible correspondenced courses, Magzines, and other Christian literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**